5 9 ౬

సంపుటము – V

నెం. 2

10 ఏప్రిల్, 1995,
సోమవారము,
(శక సం. 1917,
చైత్రము – 20).

శాసన సభ ... 1995

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానముల గురించి. | ..181 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | ..183 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. | ...209 |
| 4. | ప్రకటన: శాసనసభ కార్యవిధానము మరియు నియమావళిపై శాసనసభ్యులకు సెమినార్ గురించి. | ..211 |
| 5. | సభా కార్యక్రమము. | ..211 |
| 6. | అర్జీల సమర్పణ. | ..222 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | . | శ్రీ ఎన్. స్మైలాస్ |
| | | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్. |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

# అధికార శాసనసభ చర్చలు
# అధికార నివేదిక
## (పదవ శాసనసభ)

(రెండవ సమావేశము   పదునాల్గవ రోజు)

---

సోమవారము, 10 ఏప్రిల్, 1995

---

(సభ ఉదయం 8 30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

**సభా కార్యక్రమము·**

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అడ్జర్న్‌మెంట్ మోషన్ ఒకటి ఇచ్చాము

శ్రీ బి వెంకటేశ్వరరావు(మధిర) – అధ్యక్షా, మాది అడ్జర్న్‌మెంట్ మోషన్ ఉంది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్) – రూ 2/- కిలో బియ్యం విషయంలో ఇచ్చాము పేదప్రజలకి ఇచ్చే బియ్యం స్మగ్లింగ్ చేస్తున్నారు అక్కడి ఎం ఎల్ ఎ కి సంబంధం ఉన్న లారీ శ్రీకాకుళం జిల్లా నుండి

Mr Speaker:- I have received two adjournment motions and I have rejected them.

(Interruptions)

Now, question-hour. I am not allowing any one. Only after question-hour. Q. No. 244.

(Interruptions)

I am not allowing. Hear me first. I have received two adjournment motions with regard to (1) Seizure of Lorry with two rupees a Kg. Rice which was being smuggled to Orissa at Nivagam and it has been rejected. (2) Privatisation of Public Sector undertakings which, also, has been rejected. The first was given by P. Janardhan Reddy and others and second was given by B. Venkateswara Rao and others. With regard to the second adjournment motion. I have received a notice under Rule 304 which is being allowed.

(Interruptions)

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Please. The first adjournment motion has been rejected and if you want to discuss you come in another form and I will consider.

Sri P. Janardhan Reddy:- Sir, రెండు రూపాయల కిలో బియ్యం

Mr. Speaker.- You come in another form. It does not come under adjournment motion. I do not allow anything during the question-hour.

(Interruptions)

I have rejected. If you want to discuss in detail you come in another way. Now, I am not allowing. I have disallowed the adjournment motion. You come in another form.

Sri P. Janardhan Reddy:- Sir, ఒరిస్సా పోలీసులు పట్టుకున్నారు

Mr. Speaker:- I have disallowed your adjournment motion. If you want to discuss further you come in another form. I will consider. Please take your seat. I do not allow during question-hour. If you want to submit anything you submit after the question-hour.

* Sri Ch. Rajeswara Rao:- Mr. Speaker, Sir, point of submission.

Mr. Speaker:- No point of submission during question-hour. క్వశ్చన్ అవర్‌కి సంబంధించిందేనా?

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు(సిరిసిల్ల) - అధ్యక్షా ప్రశ్నల సమయంలో అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు, ప్రతిపక్ష పార్టీల సభ్యులకు మనవి ప్రశ్నల సమయం చాలా విలువైనది ప్రధాన ప్రతిపక్షానికి మనవిచేస్తున్నాను వారి అభ్యంతరాల గురించి అడగడం లేదు పాత సంప్రదాయాలు, అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటే ప్రశ్నోత్తరాల సమయంలో వేరే విషయాలు కాకుండా ఈ కాలం ఏ మాత్రం వృధా కాకుండా ఉండేలా బి ఎ సి లో ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యాలని కోరుతున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - నేను మనవిచేసేది అనుకోకుండా చాలా అత్యవసరమైన విషయం వస్తే రెయిజ్ చేస్తాము, మీరు చెప్పిన తరువాత కూర్చున్నాము రెండు రూపాయలు.

మిస్టర్ స్పీకర్ - నేను ఎలవ్ చెయ్యడం లేదు రాజేశ్వరరావుగారు చెప్పారు క్వశ్చన్ అవర్ వృధాకాకుండా చూడాలి.

శ్రీ బి వెంకటేశ్వరరావు - మీరు చెప్పింది కాదనను. కానీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా మెన్షన్ చేయ్యరాదనడం సరికాదు రిజెక్ట్ చేసిన తరువాత అగుతాము రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్య అయితేనే ప్రతిపక్షాలవారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తారు తమరు చెప్పిన తరువాత అగుతాము పరిస్థిత అది

మిస్టర్ స్పీకర్ - ఎక్స్‌ట్రా ఆర్డినరీ ఇష్యూస్ ఉంటే బాగుంటుంది

శ్రీ డి నాగేందర్ - ***

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It will not go on record. You can say afterwards. Please.

(Interruptions)

It is left to the Members. In my view ఎక్స్‌ట్రా ఆర్డినరీ ఇష్యూస్ అయితే రెయిజ్ చేస్తే బాగుంటుంది

Sri P. Ashoka Gajapathi Raju(Vizianagaram):- Mr. Speaker, Sir, you have been kind enough to readout the adjournment motions in the House. The earlier Speakers never readout the adjournment motions. An adjournment motion has seriousness in it. That seriousness has not been there now.

(Interruptions)

Mr. Speaker:- I am allowing only Minister for B.C. Welfare. There are a number of forms under which you can approach the House.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు.

### రాష్ట్ర సహకార కేంద్రబ్యాంక్ అధ్యక్షుని విదేశీ పర్యటన

115-

*244-సర్వశ్రీ సి విఠల్‌రెడ్డి (నర్సాపూర్), మహ్మద్ రజబ్ అలీ(సుజాతానగర్), కె సుబ్బరాజు (విజయవాడ), జి ఎమ్ ఎన్ వి ప్రసాద్(తాడికొండ), కె రామకృష్ణ (అనంతపూర్), డి చినమల్లయ్య (ఇందుర్తి), పి నాగేశ్వరరావు (ఖమ్మం) - వెనుక బడిన తరగతుల సంక్షేమం, సహకార మరియు సంపూర్ణ మద్యనిషేధ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్షులను మరియు రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుని విదేశాలలో పర్యటించుటకు రాష్ట్రప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా,

*** Expunged as ordered by the Chair.

(ఆ) అయినచో, వారి విదేశీ పర్యటనక్కై అయిన ఖర్చు వివరములేవి,

(ఇ) వారి విదేశ పర్యటనను ఆధారం చేసికొని సహకార వ్యవస్థలో మార్పులు చేయడానికి ఏవ్సైనా సలహాలను వారు ఇచ్చారా, అయినచో, వాటి వివరము లేవి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకార, సంపూర్ణ మద్యనిషేధం శాఖమంత్రి (శ్రీ టి దేవేందర్‌గౌడ్) - (అ) అవునండీ

(ఆ) రూ 50 33 లక్షలు

(ఇ) సహకార సంఘాల రిజిష్ట్రారు, సహకార సంఘాల అదనపు రిజిష్ట్రారు తయారు చేసిన విదేశ పర్యటనక్కై నివేదిక ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు లిమిటెడ్ పరిశీలనలో వున్నట్లుగా నివేదించడమయింది

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి (నర్సాపూర్) - అధ్యక్షా, ఇన్ని డబ్బులు వృధాగా వ్యయం కావడం జరిగింది విదేశాలకు వెళ్లిన సహకార బ్యాంకుల అధ్యక్షులు, సెంట్రల్ బ్యాంకుల ఛైర్మన్లు, ఐ ఎ ఎస్ అధికారులు, ఇంకా స్టాఫ్‌ను విదేశాలకు పంపి ఏం సాధించారు? బృహత్తరమైన కార్యక్రమాలను ఏమి నిర్వహించారు? మీద్వారా ప్రశ్నిస్తున్నాను ఈ డబ్బు వృధాగా ఖర్చు చేశారు కాబట్టి రికవరీకి ఈ ప్రభుత్వం చర్య తీసుకుని నిజాయితీని నిరూపించుకుంటారా? నివేదికను ఏమయినా తయారుచేశారా? సహకార సంఘ రిజిస్ట్రార్ అదనపు రిజిస్ట్రార్ ఇచ్చిన విదేశీ పర్యటన నివేదిక "ఆప్కాబ్" పరిశీలనలో ఉన్నట్లు మనవి చెయ్యడమైంది వారు విదేశాలకు పయనించి, తిరిగి వచ్చిన దానికి నివేదిక ఇచ్చారా? అది పరిశీలనలో ఉందా? ఏమిటి? ఈ డబ్బు దుర్వినియోగం అయింది కనుక రికవరీకి చర్య తీసుకుని నిజాయితీని చూపిస్తారా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, ఆనాడు గల "ఆప్కాబ్" బోర్డు సభ్యులంతా కలసి వెళ్ళారు గత ప్రభుత్వం అనుమతినిచ్చింది ప్రభుత్వ అనుమతితోనే విదేశీ పర్యటనకు వెళ్లడం జరిగింది గౌరవసభ్యులు చెప్పినట్లుగా వారు విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తరువాత రిజిస్ట్రార్, అడిషినల్ రిజిస్ట్రార్ ఒక నివేదికను తయారుచేశారు అది "ఆప్కాబ్‌కి" ఇవ్వడం జరిగింది అది వారి పరిశీలనలో ఉంది

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - అధ్యక్షా, ప్రశ్న వేసిన ఉద్దేశం ఏమిటి? నివేదిక తయారుచేశారట ఏం నివేదిక? దానిని రహస్యంగా ఉంచవలసిన పనేమిటి?

మిస్టర్ స్పీకర్ - చిన్నమల్లయ్యగారు మాట్లాడతారు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - నాకు తరువాత ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ డి చినమల్లయ్య - అధ్యక్షా, ఒకవైపు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధోగతిలో ఉంది "నాబార్డ్" అప్పు దొరకడం లేదు ఈ పరిస్థితిలో వీరు విదేశాలకు వెళ్ళారు

మిస్టర్ స్పీకర్ - ఎట్లాగూ వెళ్లివచ్చేశారుగా?

శ్రీ పి నాగేశ్వరరావు(ఖమ్మం) - ఒకసారి తప్పు జరిగితే భవిష్యత్తులో తప్పు జరగరాదని ఉద్దేశం ఆ ఉద్దేశంతోనే ప్రశ్న వచ్చింది దుర్వినియోగం జరిగింది

మిస్టర్ స్పీకర్ - ఉపోద్ఘాతం లేకుండా చెప్పండి టైం సేవ్ చేసేందుకు

శ్రీ డి చినమల్లయ్య(ఇందుర్తి) - విదేశీ అనుభవం గల వారితో ఇక్కడ ట్రయినింగ్ ఇప్పించి బ్యాంకులు చక్కగా నడిపించవచ్చు కదా? అట్లా ఎందుకు చెయ్యలేదు' వారి పీరియడ్ అయ్యేముందు విదేశాలకు వెళ్ళారు అప్పుడు వెళ్ళి, సంపాదించిన అనుభవం, విజ్ఞానం దేనికి ఉపయోగిస్తుంది? ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము, దుర్వినియోగం కానీ అని, ఎంజాయ్ చెయ్యాలనే భావంతో రు 50 లక్షల డబ్బును ఖర్చు చేశారు కనుక రికవరీ చెయ్యాలి గత ప్రభుత్వం ఇందుకు పర్మిషన్ ఇచ్చింది గత ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపవచ్చు కదా ఈ ప్రభుత్వం? ఇంకా తప్పులు జరగకుండా చూడవచ్చు రికవరీకి ఆదేశమిస్తారా? 8.40 ఉ

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - గౌరవసభ్యులు చెప్పినట్లుగా వారి పీరియడ్ అయిపోతున్న సందర్భంలో ఈ పర్యటన పెట్టుకోవడం న్యాయంగా చూస్తే మాకు కూడా భావ్యంగా కనపడ లేదు గత ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది వారు వెళ్ళారు మేము మాత్రం అటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాము

(ఇంటరప్షన్స్)

విదేశీ పర్యటనలకు వెళ్ళారు హోటల్స్‌లో ఉన్నారు డి ఎ లు అవీ తీసుకున్నారు తిరిగి వచ్చారు వాళ్ళు కూడా ప్రజాప్రతినిధులే బాధ్యత గలవారే మేము ఏ విధంగా రికవరీ చెయ్యాలి? చెప్పండి

(ఇంటరప్షన్స్)

శ్రీ కె సుబ్బరాజు - ఫైర్మన్లు విదేశాలకు వెళ్ళి వచ్చి ఎంతకాలం అయింది?

మిస్టర్ స్పీకర్ - అవన్నీ ఎందుకు? వెళ్ళారు, వచ్చారు

శ్రీ కె సుబ్బరాజు - ప్రభుత్వం దీన్ని వినోద యాత్రగా భావించారా? విజ్ఞాన యాత్రగా భావించారా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - 10 8 94 ఉంచి 6 9 94 వరకూ విదేశాలలో తిరిగి వచ్చారు చాలా స్టడీ చెయ్యడానికి వెళ్ళామని చెప్పారు స్టడీ చేస్తారని గత ప్రభుత్వం నమ్మింది పర్మిషన్ ఇచ్చింది నాన్ అఫీషియల్స్ మాత్రం రిపోర్టు ఇవ్వలేదు రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ ఆప్కాబ్‌కి రిపోర్టు ఇచ్చారు

శ్రీ డి చినమల్లయ్య - సమగ్ర రిపోర్టు టేబుల్‌మీద పెట్టించండి

(ఇంటరప్షన్స్)

శ్రీ కె రామకృష్ణ - అధ్యక్షా, ఈ సహకార బ్యాంకుల ఛైర్మన్లు పర్యటనకు పోతున్నప్పుడు లక్షలాది రూపాయలు అడ్వర్టయిజ్‌మెంట్స్ పేరుతో జిల్లాస్థాయిలో ఖర్చు చేశారు రు 55 లక్షలలో అది కూడా కలిపి చెబుతున్నారా? అది కాకుండా ఎంత? నివేదిక ఇవ్వడానికి ఇంకా ఎంతకాలం పడుతుంది?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - రు 50 33 లక్షలు పర్యటన ఖర్చు అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు వెళ్ళేటప్పుడు అన్నారు ఆ వివరాలు కావాలంటే తెప్పించి ఇస్తాము రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ నివేదికనే ఆప్కాబ్‌కి ఇచ్చారు నాన్ అఫీషియల్ నివేదిక ఇవ్వలేదు కంపల్సరీగా ప్రభుత్వపరంగా ఇవ్వాలని మేము వత్తిడి చేసేట్లుగా లేదు

శ్రీ పి నాగేశ్వరరావు - ఆనాడు కూడా అభ్యంతరం పెట్టాము వారికి లాస్ట్ మినిట్‌లో ఫారిన్ టూర్‌కి పర్మిషన్ ఇచ్చారు ఫ్యాగ్ ఎండ్‌లో ఇచ్చారు టర్మ్ అయిపోయే ముందు, అది కూడా మొత్తం అంతా కట్టుకట్టుకుని వెళ్ళారు స్టడీ టూర్ అంటే 3 మెంబర్స్‌తోనో, 5గురు మెంబర్స్‌తోనో ఉంటుంది కానీ అన్ని కోఆపరేటివ్ బ్యాంకుల అధ్యక్షులు స్టడీ టూర్ పేరుతో వెళ్ళారు ఏ కారణంవల్లనైతేనేమి గవర్నమెంట్ కూడా పర్మిషన్ ఇచ్చింది రిపోర్టు ఇచ్చారని అన్నారు అధ్యక్షులు ఇవ్వలేదు రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ ఇచ్చారన్నారు ఎప్పుడు ఇచ్చారు? ఎంతకాలం పడుతుంది? స్టడీచేసి, ఆపోర్కు వెలుగును ప్రసరింప చేస్తారా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - రిపోర్టును రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ ఇచ్చారు 30 జనవరి నాడు రిపోర్టు ఇచ్చారు

శ్రీ పి నాగేశ్వరరావు - 30 జనవరి నాడు ఇచ్చారన్నారు "ఆప్కాబ్" స్టడీ చేసింది ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడాలి కదా? రు 50 లక్షలకు, మరొక రు 50 లక్షలు కలిపి మొత్తం రు 1 కోటి అన్నారు

గౌరవసభ్యుడు - రు 3 కోట్లు

శ్రీ పి నాగేశ్వరరావు - సభ్యులు రు 3 కోట్లు అంటున్నారు పబ్లిక్ మనీ అది రైతులకు సంబంధించిన డబ్బు దుర్వినియోగం చేశారని అభిప్రాయం ఆప్కాబ్‌కి ఇచ్చారు ఆ రిపోర్టు ఎంతకాలంలో స్టడీచేసి అందరికీ ఉపయోగపడేట్లు చేస్తారు?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - గౌరవసభ్యులు చెప్పినట్లు వారి రిపోర్టు "ఆప్కాబ్"కి ఇచ్చారు ఆ నాన్ అఫీషియల్స్ ఇప్పుడు లేరు ఆ బోర్డు లేదు పర్సన్-ఇన్-ఛార్జిని వేశాము బోర్డు వచ్చిన తరువాత అది పరిశీలించడం జరుగుతుంది

శ్రీ పి నాగేశ్వరరావు - సభలో రిపోర్టు పెడితే మేము చర్చిస్తాం సజెషన్స్ ఇస్తాము వారేం చేశారు ఏం తప్పు చేశారు చెబుతాము

శ్రీ టి దెవేందర్‌గౌడ్ - అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - గత ప్రభుత్వంలో ఈ ప్రశ్న వచ్చింది. నాన్-అఫీషియల్స్ స్టడీ టూర్‌గా ఫారిన్‌కు వెళ్ళారు అధికారులు కూడా వెళ్ళారు ఆ అధికారులు అదే డిపార్ట్‌మెంట్‌లో ఉన్నారా? బదిలీ అయ్యారా? ఒక డెలిగేషన్ వెళ్ళిన తరువాత రిపోర్టును నాన్ అఫీషియల్స్‌ను కన్‌సల్ట్ చేసి అధికారులిస్తారా? నాన్ అఫీషియల్స్ ఇస్తారా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - గౌరవసభ్యులు ఇంతకు ముందు చెప్పినట్లుగా టర్కీ ఎండ్‌లో వెళ్ళి వచ్చారు రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ మాత్రమే వారి నివేదికను ఇచ్చారు తప్ప దాంట్లో నాన్ అఫీషియల్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు వారిద్దరూ కలిసి వెళ్ళారు కనుక కలిసి ఇచ్చారు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - రిపోర్టు ఇచ్చిన దానిమీద డిస్కషన్ ఎందుకు?

శ్రీ టి వెంకటేశ్వరరావు(మధిర) - అధ్యక్షా, దీనిమీద సభ్యులందరూ ఫైర్కిన్ను దుర్వినియోగం చేసినట్లు అభిప్రాయాలు చెప్పారు ఇంతేకాకుండా ఈ రాష్ట్రంలోగల సహకార సంఘాల అధ్యక్షులు అన్ని జిల్లాలవారు, ఉన్నతస్థాయిలో అధికారులు వెళ్ళారు. ఏదో ఒక రిపోర్టు ఇస్తారని ఆశించడం సహజం కనీసం ఈ జిల్లా స్థాయిలో కూడా డబ్బు వసూలువేశారని తెలిసింది 'జిల్లా స్థాయిలో ఖర్చులేమయినా భరించారా? ఇంత ఉన్నత స్థాయిలో పర్యటనక్కి కోర్టుకు కూడా వెళ్ళింది మీకు తెలుసు వెళ్ళరాదని అడిగారు కోర్టు డైరెక్షన్ తరువాత వెళ్ళడానికి అవకాశముందన్నారు హడావుడిగా వేసిన పర్యటన తరువాత కనీసం రిపోర్టు ఏద్కైనా ఇవ్వకపోతే క్రిమినల్ కేస్ట్ కాదా? ప్రభుత్వం ఏ రకంగా ఇటువంటివి కాకుండా చర్యలు తీసుకుంటారు? సమాచారం సభలో పెడతారా?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు(మెట్‌పల్లి) - విదేశాలకు పోయారంటే వారి అనుభవాలను ఆధారంగా చేసుకుని మన రాష్ట్రంలో మొత్తం కోఆపరేటివ్ సిస్టమ్‌ను మెరుగు పరచడానికి సూచనలు ఇచ్చేందుకు అనేది ప్రధాన ఉద్దేశం అయి ఉండాలి వారు వెళ్ళి వచ్చిన తరువాత కోఆపరేటివ్ వ్యవస్థను మెరుగుపెయ్యడానికి మరింత ఉన్నత స్థాయికి తీసుకురావడానికి వారి సూచనలు రిపోర్టులో ఉండాలి కానీ టి ఎ డి ఎ ఇంకా వేసుకోడానికి పరిశీలన తప్ప సూచనలు లేవు

మిస్టర్ స్పీకర్ - మీరు చూశారా?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - అవును ఇటీజ్ ఓపెన్ ఆ రిపోర్టు గురించి అడగడం లేదు ఒక సబ్మిషన్ రు 50 లక్షలే కాకుండా వేలాది రూపాయలు ఖర్చు చేశారు సహకార బ్యాంకులలో సహకారం లేదు ఏ బ్యాంకులో కానీ నష్టమే ఉంది టూర్‌కి వెళ్ళడానికి ఎవరు శాంక్షన్ చేశారు? ఎందుకు? మంత్రిగారు విచారణ చెయ్యాలి నేరం చేశారు పర్యటనకు వెళ్ళారు వచ్చారు ఇప్పుడు చేసేదేం లేదు అంటే బాగుండదు ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలి అప్పటి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే వెళ్ళారు ఇన్ని లక్షలు ఖర్చు కావడం క్షమించరాని విషయం మంత్రిగారు పూర్తి విచారణ చేయించాలి ఆ రిపోర్టు సభముందు ఉంచాలి

8 50 ఉ. శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, మొదట్లో రు 30 లక్షల వ్యయం అవుతుందని అడిగారు ఆ తరువాత విదేశీయాత్రకు వెళ్ళివచ్చిన తరువాత రు 20 లక్షలు అదనంగా ఖర్చు పెట్టామని చెప్పారు దీనికి కూడా గత ప్రభుత్వం ఒప్పుకుని ఇచ్చింది నేను ఇంతకు మునుపు తెలియజేసినట్లుగా రిజిస్ట్రార్‌గారు, అదనపు రిజిస్ట్రార్‌గారు ఇచ్చిన నివేదికను సభ్యులకు యివ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు తప్పనిసరిగా ఆ నివేదికను యివ్వడం జరుగుతుంది

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - దీనిమీద విచారణ చేయించాలి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా మాత్రం చర్యలు తీసుకుంటాము

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - మేము రిపోర్టు చదివినా మరల ఈ కో ఆపరేటివ్ సిస్టం ఏ విధంగా ఉండాలని సజెషన్స్ చేస్తే మరల ఒక టూర్ పెట్టాలని అధికారులు కానీ, శాసనసభ్యులు కానీ ఆలోచన చేసినా చేస్తారు దీనిమీద లక్షలాది రూపాయలు, ఒక కోటి రూపాయలకన్నా ఎక్కువ అయి ఉంటుంది ఈ ఎక్స్‌పెండిచర్ చూసినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఇష్యూలో ప్రతి జిల్లాలో పెద్ద హెడ్‌లైన్స్‌తో వాళ్ళ ఫోటోలు, అడ్వర్‌టైజ్ మెంట్స్ వచ్చాయి దీనిమీద విచారణ చేయాలి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, నేను గౌరవసభ్యులను అడిగేది ఒక్కటే గత ప్రభుత్వానికి వీళ్ళు అప్లయ్ చేసుకున్నారు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది విదేశీ యాత్రకు రు 50 లక్షల 33 వేలు ఖర్చు పెట్టామని అన్నారు టికెట్లతో సహా ఏ టికెట్ పైన ఎంత ఖర్చు పెట్టారు ఏ హోటల్‌లో ఎంత ఖర్చు పెట్టారనేది మా దగ్గర సమాచారం ఉన్నది ఇంతకంటే ఇంకా ఏమన్నా విచారణ చేయమంటే చేస్తాము ఏమి విచారణ చేయ మంటారో స్పష్టంగా చెబితే బాగుంటుంది స్టడీ టూర్ కోసం వెడుతున్నామని చెప్పారు

శ్రీ జి వెంకటేశ్వరరావు - ఏదో ఒకటి చెప్పాలి గదా ఏదయినా రిపోర్టు ఇవ్వాలి

మిస్టర్ స్పీకర్ - సభలో రిపోర్టు పెడతామన్నారు గదా!

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - విచారణ చేయండి

మిస్టర్ స్పీకర్ - రిపోర్టు పెడతామన్నారు గదా ఇంతకన్నా ఇంక ఏమి రిపోర్టు ఇస్తారు?

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి) - అధ్యక్షా, మామూలుగా మనకంటే మెరుగైన వ్యవస్థ ఉన్న ప్రాంతాలలో స్టడీ టూర్ చేయాలి వీళ్ళు వెళ్ళిన ఆ దేశాలలో సహకార వ్యవస్థనే లేదు సహకార వ్యవస్థలేని ప్రాంతాల్లో సైతం వాళ్ళు స్టడీచేసి వచ్చారు మరి ఇది ఎంతవరకు సమంజసం వీళ్ళు తిరిగిన దేశాలు ఏమిటి? ఆ దేశాలలో సహకార వ్యవస్థ ఉన్నదా? అక్కడ మెరుగైన విధానాన్ని తీసుకువచ్చి మన దగ్గర ఇంప్లిమెంట్ చేయాలి కానీ ఓ, న, మా, లు తెలియని ప్రాంతాలను కూడా మనవాళ్ళు చూసి వచ్చారు కనీసం ఇప్పటికయినా ఇంకా కొన్ని బిల్స్‌కోసం వాళ్ళు దరఖాస్తులు చేసుకున్నారు

అవన్నీ ఇమీడియట్‌గా ఆపివేయాలి ఏదో జరిగిపోయిందని వదలిపెట్టడం కాదు మనకు అధికారం వచ్చిన తరువాత స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందించాలి గనుక ఎట్టి పరిస్థితులలో కూడా పేమెంట్ జరగడానికి వీలులేదు దీనిమీద పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరుతున్నాను

శ్రీ ఆర్ శోభనాద్రిచౌదరి (గుడివాడ) - అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు సహకారరంగానికి సంబంధించి వినోద యాత్ర క్రింద వెళ్లారు కానీ నేర్చుకోడానికి కాదు అర్బన్ బ్యాంక్స్ కూడా విదేశీయాత్ర క్రింద వెళ్లాయి వినోదానికి, చూడడానికి ఎవరు కావలయునో వాళ్లను ఎంచుకుని గత ప్రభుత్వం పంపించింది దీనికి ఎంత ఖర్చు అయింది? వచ్చిన తరువాత ఎంత ఖర్చు పెట్టారు? అదివరకు జపాన్‌కు కూడా కొందరిని పంపించారు కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది గత ప్రభుత్వంలో ఏమి జరిగిందో వివరాలు క్షుణ్ణంగా సభముందు వుంచాలి నిజంగా మనదేశంలో సహకార రంగం ఎంతో అభివృద్ధి అయింది ఇక్కడ నేర్చుకోడానికి విదేశాల నుంచి వస్తూ వుంటే మనం అక్కడ లేనటువంటిది చూడడానికి వెళ్లడం అనేది ఎంతవరకు సమంజసం?

శ్రీ వై శ్రీనివాసుల రెడ్డి (రాపూరు) - అధ్యక్షా, ప్రజా ప్రతినిధులు అయి ప్రజల డబ్బుతో విహారయాత్రకు వెళ్లినా, విజ్ఞాన యాత్రకు వెళ్లినా ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఉండాలి ప్రజల డబ్బుతో విహారయాత్ర చేయడానికి ఎవ్వరికీ అధికారం లేదు ఇప్పుడు గౌరవనీయ మంత్రివర్యులు రు 50 లక్షల 33 వేలు ఖర్చు అని చెప్పారు వెళ్లిన అధికారులు, సభ్యులు ఎంతమంది? ఆనాడు ప్రభుత్వపరంగా రు 3 కోట్లు వారి విజ్ఞాన, విహార యాత్రకు అనుమతించినట్లు తెలిపారు అందుచేత రు 50 లక్షలు ఖర్చు అనేది వాళ్లు ఖర్చు పెట్టిన దానిలో కేవలం 20 శాతం, 30 శాతం కంటే ఎక్కువగా కనబడడం లేదు కాబట్టి ఆ వివరాలు తెలపాలని కోరుతున్నాను

శ్రీ ఎం కోదండరెడ్డి (ముషీరాబాదు) - ఇది ఎలా వున్నదంటే 'చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు' ఉన్నది

శ్రీ పి. నాగేశ్వరరావు - మొత్తంమీద చేతులు కాలినట్లు ఒప్పుకుంటున్నారు

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి - ఈ ఆలోచన ఎందుకు పుట్టింది? విదేశీ పర్యటన చేయాలనుకున్నప్పుడు అది నిజంగా అధికారుల బాధ్యత అధికారులు ప్రభుత్వానికి ప్రభుత్వంలో వున్న వాళ్లకు సరైన సూచనలు చేయాలి ఇది డబ్బుతో కూడుకున్న పని ఆ రోజు ఆ ఆలోచన వచ్చినప్పుడు తొలిస్థాయిలోనే దీనిని చర్చించి ఆపివేయాలి కానీ ఈ రోజు ప్రజా ప్రతినిధులు, అధికారులు తిరిగి వచ్చిన తరవాత ఏదో అవమానం చేయాలనే పద్ధతి మంచిది కాదు ఆనాడు కోర్టు పర్మిషన్ కూడా ఇచ్చింది ఆ సందర్భంలో ఆపవలసింది పోయి అన్నీ అయిపోయిన తరవాత ఈ రోజు అంతా తిరిగి వచ్చిన తరవాత ఈ ఆలోచన ఎందుకు పుట్టింది? ఆ రోజు అధికారులు నిద్రపోతున్నారనే మాట కూడా స్పష్టంగా తెలియాలి

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఈ బృందం ఎన్ని దేశాలు తిరిగింది? ప్రభుత్వం రు 50 లక్షల 33 వేలు ఇచ్చింది మరల వాళ్ళ కొందరు బ్యాంకు నుంచి అడ్వాన్స్ తీసుకున్నారు విపరీతంగా ఖర్చు పెట్టారు? అడ్వర్‌టైజ్‌మెంట్స్‌కు, స్వాగతాలకు బ్రహ్మాండంగా ఖర్చు చేశారు వాళ్ళ విమానం నుండి దిగగానే మంత్రులు కూడా స్వాగతం చెప్పారు విదేశీ పర్యటనకు, మరల భోజనాలకు అడ్వాన్స్ తీసుకున్నది ఎంత? ఆ వివరాలు వచ్చేవరకు దయచేసి ఈ ప్రశ్నను వాయిదా వేస్తారా?

మిస్టర్ స్పీకర్ - పోస్ట్‌పోన్ చేసే ప్రసక్తే లేదు

9 00 ఉ శ్రీ టి దేవేందర్‌గౌడ్ - గౌరవసభ్యులు తెలియచేసినట్లుగా కంప్లీట్‌గా ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఆ వివరాలతో కాదు

మిస్టర్ స్పీకర్ - ప్లీజ్ టేక్ యువర్ సీట్

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - మొత్తం 7 దేశాలు తిరిగి వచ్చారు ఇంతకుముందే చేసినట్లు 30 లక్షలు కాకుండా 53 లక్షలు ఖర్చుపెట్టారు ఫర్‌దర్‌గా ఎలాంటి బిల్సు పాసుచేయడం జరగదు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఎడ్వాన్సుగా ఎంత తీసుకున్నారండి?

మిస్టర్ స్పీకర్ - కూర్చోండి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - 50 లక్షల 33 వేలు ఖర్చుచేశారు అంతకుమించి ఫర్‌దర్‌గా ఎలా చేయబడదు మొత్తం 7 దేశాలు తిరిగి వచ్చారు ఒరిజినల్‌గా 5 దేశాలు అన్నారు తరువాత అమెరికా, ఇంగ్లండు కూడా యాడ్ చేసుకుని 7 దేశాలు తిరిగి వచ్చారు

(ఇంటరప్షన్)

22మంది నాన్ అఫీషియల్స్, నలుగురు అఫీషియల్స్ వెళ్ళారు ఒక విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను మనం ప్రజలచేత ఎన్నుకోబడిన బాధ్యతగల శాసన సభ్యులము - మనలాగే వారిని కూడా ప్రజలు ఎన్నుకున్నారు 22 మంది కలిసి వారు బ్యాంకుల పరిస్థితి క్షుణ్ణంగా తెలుసుకోవాలని యీ పర్యటన చేశారు బోర్డులో రిజల్యూషన్ పెట్టి ప్రభుత్వానికి పంపించారు అప్పుడున్న ప్రభుత్వం అయినా కనీసం ఆలోచన చేసి బ్యాంకుల పరిస్థితి దృష్టిలో పెట్టుకుని విదేశీ పర్యటనకు ఎంతో పెద్దఎత్తున ఖర్చుఅవుతుందని దాన్ని ఆపుతే బాగుండేది వారు పర్మిషన్ ఇచ్చారు This is most irresponsible thing they have done.

శ్రీ ఇ ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) - కోర్చుకుపోయి తెచ్చుకున్నారు దిస్ యీజ్ పర్ యువర్ క్నైండ్ ఇన్‌ఫర్‌మేషన్

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - 50 లక్షల రూపాయలకు పర్మిషన్ ఇవ్వలేదు, వారు చెప్పినట్లు పోయేటప్పుడు, వచ్చేటప్పుడు బ్యాంకు డబ్బులతో విదేశీ పర్యటన ఎడ్వర్టయిజ్ చేసుకుని, ప్రజలు విమర్శిస్తున్నా పట్టించుకోకుండా చేసిన వ్యవహారము కావాలంటే మొత్తం ఇన్‌ఫర్‌మేషన్ యిస్తాను ఎంత అడ్వర్టయిజ్‌మెంట్‌కు పెట్టారు అనేది నేను యిస్తాను బాధ్యతగల వ్యక్తులు చేసిన వ్యవహారము దానిపై రిపోర్టు యివ్వడం జరిగింది ఇంకా ఫర్‌దర్‌గా యిలాంటివి జరుగకుండా ఖచ్చితంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మీద్వారా సభకు హామీ ఇస్తున్నాను

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It is more than half an hour...Please take your seats..I cannot allow more than that. You are going to forgo all the remaining questions.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా,

Mr. Speaker:- Janardhan Reddy Garu, I am leaving it to you. You have to forgo all the remaining questions. The Minister has already replied. If you want to forgo the rest of the questions I have no objection. After 9.30 A.M. I don't take up any question.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - నేను మనవిచేసేది ఏమిటంటే - నాన్ అఫీషియల్స్ ఎవరు అయితే వెళ్ళారో, వారు బ్యాంకు బోర్డు ఆఫ్ డైరెక్టర్సులో రిజల్యూషన్ పాసుచేసి గవర్నమెంటుకు పంపించడం జరిగింది

ఒక గౌరవసభ్యుడు - మంత్రుల బంధువులు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ ప్రజలచేత ఎన్నుకోబడ్డారు. అలాగే, అధ్యక్షా, ఎం ఎల్ ఏస్ కూడా ఒక టరమ్ చేసిన తరువాత మళ్లీ ఇంకో టరమ్ ఎలక్టు అవుతాము ఫారెన్ టూర్ పోయిన తరువాత వారికి అనుభవం వచ్చింది ఇప్పుడు పబ్లిక్ లిటిగేషన్ క్రింద హైకోర్టుకు పోయారు హైకోర్టు ఏమి చెప్పింది పొమ్మన్నదా వద్దన్నదా అనేది నేను మనవిచేస్తున్నాను బ్యాంకు ఎలక్షన్స్ పెడితే వారు కంటెస్టు చేస్తే తప్పకుండా వారంతా గెలుస్తారు వారే తిరిగి ఛైర్మన్లు అయిన తరువాత వారి అనుభవాన్ని వినియోగించుకోవడం జరుగుతుందని నేను తెలియచేస్తున్నాను హైకోర్టు ఏమి అన్నది చెప్పమనండి?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - శ్రీ ఎం కోదండారెడ్డిగారు అన్నట్లుగా యిది అనవసరం రెండు మూడు సందర్భాలలో పదేపదే రిక్వెస్టు చేయడం జరిగింది ఎంక్వయిరీ చేయించండి? ఇంకేదో జుడీషియల్ ఎంక్వయిరీ, ఇతర ఎంక్వయిరీని అడగడం లేదు ఇటువంటివి ఎంకరేజ్ చేస్తే ఆర్థిక వ్యవస్థ పడిపోతుంది శ్రీ కోదండారెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు - చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నామని

మంత్రిగారు చెప్పినట్లు అమెరికా, ఇంగ్లండు, ఫారిన్ వుండవచ్చు మంత్రిగారికి తెలియదు ఇంకా ఏదైనా వుండవచ్చు యిది చాలా ప్రధానమైన సంఘటన దీనిమీద మంత్రిగారు ఒక ఎంక్వయిరీని వేయండి? ఇది కాదు మేము చెప్పుతున్నది అంతా తెలుస్తుంది యిప్పుడే కాదు; అప్పుడు అపోజ్ చేశాము యిదే హౌసులో నిజాలు బయటకు తీసుకువచ్చి ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిందో ఎంక్వయిరీ వేయిస్తే తెలుస్తుంది పర్యటన జరిపి ఏమి సజెషన్స్ యిచ్చారు? శాసనసభలో జవాబు యిస్తున్న సందర్భములో ఏమి సజెషన్స్ చేశారు కో అపరేటివ్సనే ఏ విధంగా మార్చాలనే విషయాన్ని అధికారులు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు మంత్రులు కూడా చెప్పలేని పరిస్థితి - హౌసులో తెలుసుకునే పరిస్థితి లేదు కాబట్టి, ఎంక్వయిరీ వేయించండి?

శ్రీ బి వెంకటేశ్వరరావు - శ్రీ ఎం కోదండరెడ్డిగారు మాట్లాడుతూ 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అని వాస్తవాన్ని ఒప్పుకున్నారు గతంలో ఒక సామెత వున్నది 'రాజుల సొమ్ము రాళ్లపాలు, అనేవారు మాని యిప్పుడు 'ప్రజలసొమ్ము పాలకుల పాలు' యీ ఉదాహరణ సరిపోతుంది మంచినీరు రామచంద్రా అనేవారికి, 300 గ్రామాలలో 300 బోర్లు వేయవచ్చు ఆ డబ్బుతో, ఎందుకు యీ చర్చ అవసరం అంటే, ప్రజలు అయినా యీ విషయాన్ని తెలుసుకుంటారని - వారిని ఎన్నుకోకూడదనే అభిప్రాయంతో ప్రజలకు తెలియాల్సిన అవసరం వున్నది ఒక పశువుల కాపరి ఒక పశువు తప్పిపోతే - తిరిగి ఇంటికి వచ్చి చెప్పుతాడు అది కాబట్టి, యిది ప్రజలకు తెలియాలి ప్రజల డబ్బు దుర్వినియోగం చేసి రిపోర్టు యివ్వలేదు అంటే, దీన్ని ఏ రకంగా భావించాలి? దయచేసి, మంత్రిగారు విచారణ జరిపించాలని కోరుతున్నాను

శ్రీ పి నాగేశ్వరరావు - అందరికీ కలిపి ఒకేసారి సమాధానం చెప్పండి? చర్చ లేదు- దయచేసి ఏదో ఎలా చేశారు వారు ప్రశ్నకు సమాధానం చెపుతూ మాటిమాటికి రెండు కంట్రీస్‌ను యాడ్ చేశామంటున్నారు ఒరిజినల్ ప్లానులో, లేదు పాసు పోర్ట్సులలో ఇజ్రాయిల్ అని అన్నారు మధ్యలో అమెరికా, ఇంగ్లండు యాడ్ చేసుకున్నారు అక్కడ కోఆపరేటివ్ సిద్ధాంతం వుందా? లేదా? లేని దేశాలకు కూడా పోవడం జరిగింది ఎవరెవరి బంధువులు వుంటే వారిదగ్గరకు వెళ్లారు 'చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం' ఫలితం ఉండదు కాని భవిష్యత్తుకోసం యిటువంటి వ్యవహారం జరగకుండా చూడాలి వారు అన్నారు అందరూ కలిసి తీర్మానం చేసుకున్నారు, ఎం ఎల్ ఏ స్ మనం అంతా కలిసి, మంత్రులు అంతా కలిసి అమెరికా పోతామని ఒక రిజల్యూషన్ పాసు చేసుకోవచ్చు Will this country accept it? ఫైనాన్షియల్ కాన్స్ట్రింట్ ఏమీ లేదా? దీన్ని దృష్టిలో పెట్టుకుని There is a mistake committed by the erstwhile APCOB Dirctor. భవిష్యత్తులో జరగకుండా వుండడానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పండి దయచేసి?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - గౌరవసభ్యులు చెప్పినట్లుగా భవిష్యత్తులో జరగకుండా చూడడం జరుగుతుంది నేను యింతకు ముందే చెప్పాను ఇది అప్పటి ప్రభుత్వం పర్మిషన్ యిచ్చేది లేకుండె ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి యిచ్చారు భవిష్యత్తులో

యిలాంటివి జరగకుండా తప్పనిసరిగా మేము చర్య తీసుకుంటాము అధ్యక్షా, శ్రీ రాజారామ్ మోహన్ అనే వ్యక్తి కోర్టుకు వెళ్ళారు హైకోర్టు వారు స్టే ఇచ్చారు తరువాత స్టే వెకేట్ చేసిన తరువాత గవర్నమెంటు పర్మిషన్ ఇచ్చింది

Sri Gade Venkata Reddy(Parchur):- Sir, whether it is justified or not, it is a different matter. The matter is already over. They went there and came back. For a specific purpose a resolution was passed by the APCOB enabling them to go to foreign countries and inspect how the cooperatives and banks are working there.. They have gone there to study the functioning of Co-operatives and Banks and on their return they want to give a report with their observations. With this object only they wanted to go. At that time the official machinery accepted their proposal and got report from them. Later, they have questioned the validity of the Government in Court in sending them to foreign countries. కోర్టుకు వెళ్ళారు పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ క్రింద somebody has gone to Court. What was the Judgement that was given by the Court, at that time? Did they justify it or not? Did they think it was useless? They have given their findings. We would like to know the findings of the High Court in this matter.

9·10 ఉ

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - హైకోర్టుకు వెళ్ళారు హైకోర్టు మొదట్లో స్టే ఇచ్చింది తరువాత వారు వెళ్ళడానికి గవర్నమెంట్‌కు పర్మిషన్ ఇచ్చే అధికారం వున్నది అన్నారు గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది

Sri Gade Venkata Reddy:- Sir, was it a useless trip or not? What was the finding of the High Court?

మిస్టర్ స్పీకర్ - దయచేసి కూర్చోండి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, ఇది చాలా సింపుల్ రాజారాం మోహన్‌రాయ్ హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టు స్టే ఇచ్చింది తరువాత స్టే వెకేట్ చేశారు ప్రభుత్వానికి పర్మిషన్ ఇచ్చే అధికారం వుందన్నారు.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - రీజన్స్ చెప్పమనండి

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - హైకోర్టు విదేశాలకు వెళ్ళమని పర్మిషన్ ఇవ్వలేదు గదా?

గౌరవ సభ్యుడు:- అధ్యక్షా, జిల్లాల్లో బ్యాంకులు సంవత్సరం నుంచి అప్పులు ఇవ్వడం లేదు అన్నీ లిక్విడేట్ చేస్తున్నారు ఈ సందర్భంలో విదేశీ పర్యటనకు అనుమతి

ఇచ్చారు ఈ ఏడు దేశాల్లో కో ఆపరేటివ్ వ్యవస్థ వుందా, లేదా అనేది తెలియాలి కొన్ని దేశాల్లో కో ఆపరేటివ్ వ్యవస్థ లేదు వీళ్ళు టూర్ వెళ్ళారు చేతులు కాలిన తరువాత అని గౌరవసభ్యులు చెబుతున్నారు గత ప్రభుత్వం వున్నప్పుడు తిన్నారు ఇప్పుడు మాఫీ చేయండి ఊరుకోండనే పద్ధతి మంచిది కాదు దీనిమీద సమగ్రమైన విచారణ జరిపించాలి వాళ్ళ కాలపరిమితి మూడు నెలలు మాత్రమే ఉన్నా కూడా విదేశాలకు పంపించారు

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, వాళ్ళు ఇచ్చిన రిపోర్టు నేను గౌరవసభ్యులకు ఇస్తాను సభ్యులంతా అడుగుతున్నారు కాబట్టి ఒక సీనియర్ అధికారిచే విచారణ చేయిస్తాను

## డీగ్రేడెడ్ అటవీభూమి కేటాయింపు

116-

*378-సర్వశ్రీ పి రామయ్య (నిడుమోలు), టి చెంచయ్య (సంతనూతలపాడు), కె రాములు (ఇబ్రహీంపట్నం), కె బొజ్జి (భద్రాచలం), జక్కా వెంకయ్య (అల్లూరు), ఎస్ వెంకట వీరయ్య (వేలేరు), ఎన్· రాఘవరెడ్డి (నక్రికల్) - అడవులు, పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) చెట్టు పట్టా పథకం క్రింద భూమిలేని పేదలకు కేటాయించిన డీగ్రేడెడ్ అటవీ భూమి విస్తీర్ణం ఎంత, ఇంతవరకు ఎంతమంది వ్యక్తులకు పట్టాలను జారీ చేసినారు,

(ఆ) అట్టి పట్టాలను ఇచ్చుటకు ఇంకను ఎంత విస్తీర్ణ భూమి లభ్యముగా ఉన్నది?

అడవులు, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ పి రామసుబ్బారెడ్డి) - (అ) 17 7 90 తేదీగల జీ ఓ లేఖ నెం· 6-21/89-ఎఫ్ పి ప్రకారం కేంద్రప్రభుత్వ ఆదేశాల ననుసరించి 1990-91 నుండి "చెట్టు పట్టా పథకాన్ని" విరమించడమయింది

(ఆ) చాలాకాలం క్రితమే ఈ పథకాన్ని విరమించినందున ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ టి చెంచయ్య - అధ్యక్షా, మంత్రిగారు మా ప్రశ్నలను సక్రమంగా పరిశీలన చేయాలని కోరుతున్నాను డీగ్రేడ్ ఫారెస్టు భూములు చాలా పెద్ద ఎత్తున ఈ రోజున ఉన్నాయి ఎక్కువ మంది పనిలేక నిరుద్యోగులుగా వున్నారు కాబట్టి ఈ భూములను పేద వాళ్ళకు ఇవ్వాలి చెట్టు పట్టాలు యివ్వాలి చెట్టు పెంచుకునే హక్కు పేదలకు వుండాలనేది మా ఉద్దేశ్యం గత ప్రభుత్వం దీనిని రద్దు చేసింది ఈ ప్రభుత్వం ఆ జీ ఓ ను మరల ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లమ్ సాల్వ్ చేయాలి ప్రభుత్వం డబ్బు దుర్వినియోగం గాకుండా చూడడానికి ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఆ పద్ధతి కొనసాగించడం సరికాదు అందుకని చెట్టు పెంచే హక్కును పేదవాళ్ళకు ఇవ్వాలని, వాళ్ళకు పని కల్పించాలని, ఆ రకంగా అర్భులు అభివృద్ధి కావడానికి ఉపయోగపడుతుందని కోరుతున్నాను

శ్రీ పి రామసుబ్బారెడ్డి – అధ్యక్షా, ఇది సెంట్రల్ గవర్నమెంట్ కంజర్వేషన్ యాక్ట్ ప్రకారంగా చేయకూడదని చేశారు కానీ స్వయంగా రాష్ట్రప్రభుత్వం చేయలేదు ఇప్పుడు చెట్టు పట్టాలు ఇచ్చే దానికి మనకు ఎలాంటి అధికారము లేదు అలాగే నిరుద్యోగులకు అవకాశం కల్పించే దానికి జాయింట్ లేదా ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద ఫారెస్ట్ సరౌండింగ్స్ వున్న గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి అందులో వాళ్లను భాగస్వాములను చేసి డీ గ్రేడ్ ఫారెస్ట్‌ను డెవలప్ చేసేదానికి క్రొత్త పధకాన్ని ప్రవేశపెట్టారు దానిలో వచ్చిన ఫలసాయాన్ని 50 శాతం గ్రామానికి ఇచ్చే దానికి ఏర్పాటు చేశారు

శ్రీ కె రాములు – గత ప్రభుత్వం ఇదే శాసనసభలో నిరుద్యోగ యువకులకు 50శాతం ఫలసాయం ఉపాధి వసతులు కల్పిస్తామని చెప్పారు ఎప్పటి నుంచి ఎన్ని గ్రామాలలో ఆ నిరుద్యోగ యువకులకు ఉపాధి వసతులు కల్పించారు? ఎన్ని ఎకరాలు ఇచ్చారు?

శ్రీ పి రామసుబ్బారెడ్డి – అధ్యక్షా, ప్రత్యేకంగా నిరుద్యోగ యువకులకు అంటూ ఏమీ యివ్వలేదు చెట్టు పట్టా పథకం క్రింద కానీ, లేక సపరేట్ ల్యాండ్ ఇచ్చే దానికి కానీ కంజర్వేషన్ యాక్ట్ ప్రకారంగా మనకు ఎలాంటి అధికారం లేదు ప్రత్యేకించి ఈ జాయింట్‌వ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద ఆ గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి ఆ కమిటీలలో నిరుద్యోగులయితేనేమి కొంతమంది సభ్యులుగా ఉన్నారు ఆ కమిటీ వివరాలు కావాలంటే ఇస్తాము ఆ డీ గ్రేడ్ ఫారెస్ట్‌ను డెవలప్ చేసే దానికి కమిటీలను ఏర్పాటుచేశారు వివరాలు తరువాత తెలియజేస్తాను

శ్రీ కె బొజ్జి – అధ్యక్షా, ఈ సోషల్ ఫారెస్ట్‌లోని పండ్ల తోటలలో గిరిజనులను ఇన్వాల్వ్ చేసి అక్కడకమిటీని ఫారమ్ చేసి అందులో వచ్చే ఫలసాయాన్ని వారికి ఇవ్వాలనేది మంచి పని అందులో కమిటీని ఫారమ్ చేసేడప్పుడు వి ఆర్ పురం మండలం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు గిరిజనులు చేసిన పనికి కూడా డబ్బులు యివ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారు వి ఆర్ పురం మండలంలో చింతరేవుపల్లి ఫారెస్ట్‌లో గిరిజనులు 10మందిని కమిటీలో చేర్చుకుని వాళ్లకు వచ్చే డబ్బు రు 1400 అయితే దానిలో రు 400 మాత్రమే ఇస్తామని అక్కడ కమిటీకి హెడ్‌గా వున్న నరసింహులు అనే అతను కాంట్రాక్ట్ చేసుకుంటున్న పరిస్థితి అక్కడున్నది గిరిజనులకు, వాళ్లకు తగాదా నడుస్తున్నది ఫారెస్ట్ పంత వుండాలనేదేది లేకుండా ఎక్కువ డబ్బులు తీసుకుని వెట్టిచాకిరీ చేయించడం జరుగుతున్నది వెంటనే పారెస్ట్ ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా కమిటీకే ఇచ్చి నడిపితే మంచిది ఫారెస్ట్ రేంజర్ కూడా దీనిలో పాల్గొని వాళ్లకు వచ్చే డబ్బులు కాజేస్తున్నారు

శ్రీ పి, రామసుబ్బారెడ్డి.– అధ్యక్షా, కమిటీలు గురించి సభ్యులడిగారు; 9 20
ఇంతవరకు 179 కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది; ఇంకా మిగిలిన 189 ఉ
కమిటీలు ఫార్మేషన్‌లో ఉన్నాయి, అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసినట్లుగా, గిరిజనులకు అన్యాయం జరిగినట్లు నా దృష్టికి రాలేదు ఒకవేళ వచ్చినట్లయితే, వాటిని సమీక్షించి, అటువంటివి జరగకుండా చూస్తాను

శ్రీ పి నాగేశ్వరరావు - అధ్యక్షా, మీరు ఒకసారి ప్రశ్న చూడండి The extent of degraded forest land assigned to the landless poor under 'Tree Patta Scheme' and the number of persons to whom pattas have been issued so far? సార్, దానికి ఆన్సర్ చూడండి - Tree Patta Scheme discontinued from the year 1990-91 as per the direction of the Central Government. నేను అడుగుతున్నాను. ఈ స్కీమ్‌ను డిస్‌కంటిన్యూ చేసేదాకా ట్రీ పట్టాస్ క్రింద పేద ప్రజలకు మీరు ఏమి ఇచ్చారు డిస్-కంటిన్యూ తరువాత ఏమి చేశారన్నది తరువాత ప్రశ్న అఫోరెస్టేషన్ స్కీమ్ క్రింద కొన్ని వందల కోట్ల రూపాయల ఎకోలాజికల్ బ్యాలన్స్‌ను పరిరక్షించే నిమిత్తం సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఫండ్స్ వస్తున్నాయి డీ-గ్రేడెడ్ ఫారెస్ట్‌లో చెట్లు పెంచడం కోసం ఆ పథకం ప్రవేశపెట్టారు అందులో పూర్ మెన్‌ను ఇన్‌వాల్వ్ చేస్తే మంచిదే ఆనాడు రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఆదేశాల మేరకు ఒక జీ వో ఇష్యూ చేశారు తరువాత ఆ జీ వో ను క్యాన్సిల్ చేశామంటున్నారు 1991 నుండి క్యాన్సిల్ చేశామన్నారు క్యాన్సిల్ అయ్యేనాటికి పేదవాళ్లకు ఈ చెట్టు-పట్టా స్కీమ్ క్రింద ఎంతమందికి గ్రాంట్ చేశారు? చేయకపోతే ఎందుకు చేయలేదు? When the G.O. was in operation it has permitted you to allot land to the poor people for upgradation of forest areas. Why have you not given such lands?

శ్రీ పి రామసుబ్బారెడ్డి - అధ్యక్షా, చెట్టు పట్టా పథకం క్రింద కొంత భూమిని ఐడెంటిఫై చేయడం జరిగింది అది సుమారు 1480 హెక్టార్లు 726 మందికి చెట్టు పట్టాలు కూడ ఇవ్వడం జరిగింది

శ్రీ పి నాగేశ్వరరావు - సార్ ఇప్పుడు చూడండి ఆన్సర్ ఎలా ఉందో? 726 మందికి ఏ యే జిల్లాల్లో ఇచ్చారు?

శ్రీ పి రామసుబ్బారెడ్డి - కృష్ణా జిల్లా నూజివీడులో 726 మందికి ఇచ్చాం

శ్రీ పి నాగేశ్వరరావు - మిగతా జిల్లాల సంగతి ఏమిటి?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, ఈ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం వల్ల తగ్గిపోయిన అటవీ భూమి విస్తీర్ణం ఎంత? అది మంత్రిగారు తన జవాబులో చెప్పలేదు తరువాత ఈ స్కీమ్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఫండ్స్ ఏమైనా వచ్చాయా?

శ్రీ పి రామసుబ్బారెడ్డి - వివరాలు తరువాత అందచేస్తాను

శ్రీ పి నాగేశ్వరరావు - సార్, ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి

శ్రీ బి వెంకటేశ్వరరావు - సార్, చాల కీలకమైన ప్రశ్న పోస్ట్‌పోన్ చేయండి గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీయువకులకు ఎంతగానో ఉపయోగపడే పథకం ఇది ఇప్పుడు మంత్రిగారు చెప్పిన లెక్కలు కూడ సరికాదు ఇంకా వేరే జిల్లాల్లో కూడ ఇచ్చారు కాబట్టి దీనిపైన సమగ్ర వివరణ రావాలంటే, చర్చ జరగాలంటే ఈ క్వశ్చన్‌ను వాయిదా వేయించండి

శ్రీ బి జనార్ధన్ (చెన్నూరు).- అధ్యక్షా, ఇది చాల మంచి ప్రశ్న దయచేసి మినిస్టర్‌గారు క్లియర్‌గా ఆన్సర్ ఇవ్వాలి చెట్టు-పట్టా స్కీమ్ క్రింద ఏ యే జిల్లాల్లో ఎంతెంత భూమిని ఐడెంటిఫై చేశారు? ఎంతమంది లబ్దిదారులకిచ్చారు? చెట్టు-పట్టా లివ్వమని ఎవరైనా జిల్లా కలెక్టర్లకు గాని, జిల్లా అటవీ అధికారులకు గాని దరఖాస్తులు చేసుకొన్నారా?

శ్రీ పి రామసుబ్బారెడ్డి - అధ్యక్షా, ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో 726 మందికి చెట్టు-పట్టాలు ఇవ్వడం జరిగింది తరువాత సెంట్రల్ గవర్నమెంట్ ఫారెస్టు కన్సర్వెన్సీ యాక్టు రావడం వల్ల ఏమి చేయలేదు ఇంతవరకు ఇచ్చిన భూమి విస్తీర్ణం, లబ్దిదారుల వివరాలు తరువాత అందచేస్తాను,

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఒక నిమిషం సార్

మిస్టర్ స్పీకర్ - డిమాండ్స్ ఉంటాయి డిమాండ్స్‌లో అడగండి ప్లీజ్ కోఆపరేట్ ఇట్ ఈజ్ ఆల్‌రెడీ 9 30

## పారిశ్రామికరంగానికి ఆల్కహాలు

117-

*916=శ్రీ జి విజయ రామారావు (గజ్వేల్) - వెనుకబడిన తరగతుల సంక్షేమం, సంపూర్ణ మద్యనిషేధ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ప్రస్తుతం ఉన్న మద్య నిషేధం దృష్ట్యా పారిశ్రామిక రంగానికి ఆల్కహాలు కోటా కేటాయింపు అవకాశం ఉజ్వలంగా ఉన్నదను విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, దాని వివరములేవి,

(ఇ) ఖండనారి మిల్లులవారు ఆల్కహాలును దాచి వేయడం గురించి ఫిర్యాదులు ఏవైనా అందినవా, అందినచో అందుపై తీసికొన్న చర్య ఏమి?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - (అ) అవునండీ

(ఆ) 1993-94లో 419 లక్షల బల్కు లీటర్లు శుద్ధిచేసిన స్పిరిటును ఉత్పత్తి చేయగా, 1994-95లో 550 లక్షల బల్కు లీటర్లను ఉత్పత్తి చేయవచ్చునని ఆశించడ మయింది

(ఇ) లేదండీ

Dr. G. Vijaya Rama Rao:- Sir, in the answer to Question A, it was made clear that the scope of the allotment of Alcohol to the industrial sector has been enhanced. Sir, in answer to B, only the information with regard to the production

of the Alcohol is being given. I want to know from the Hon'ble Minister whether we are able to allot the total amount of alcohol that we are producing? I also want to know - what are the industries that are making requisition for allotment of Alcohol and what type of production they were involved in, in using alcohol as the raw material? What type of production that we are getting out of this and whether there will be any compensatory low price, in view of the imposition of prohibition?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, రాష్ట్రంలో మద్యపాన నిషేధం విధించే సమయానికి 4 లక్షల 19వేల లీటర్ల ఆల్కహాల్ ఉత్పత్తి అవుతూ ఉండేది 80వేల లీటర్లను మాత్రమే ఇండస్ట్రియల్ యూజ్‌కు ఆనాడు ఇవ్వడం జరిగింది 3 లక్షల 6 వేల లీటర్లను ఐ ఎం ఎఫ్ ఎల్ తయారీకి ఉపయోగించడం జరిగేది అయితే ఈనాడు ప్రొహిబిషన్ మూలంగా ఆల్కహాల్‌ను ఉపయోగించుకొనే ఇండస్ట్రీస్‌వారికే ఇవ్వడం జరుగుతుంది గౌరవ సభ్యులడిగినట్లుగా అనేక ఇండస్ట్రీస్ ఆల్కహాల్‌ను ఉపయోగించుకొంటాయి కనుక ఏ ఇండస్ట్రీస్ వారు కోరినా, ఇప్పుడు రాష్ట్రంలో ఆల్కహాల్ ఎవైలబిలిటీ ఉంది కనుక ఆల్కహాల్ ఇవ్వడం జరుగుతుందివ

## ఆటోరిక్షా ఛార్జీలు

118-

*68-సర్వశ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి (బాల్కొండ), జె సి దివాకర్‌రెడ్డి (తాడిపత్రి), గాదె వెంకటరెడ్డి (పరుచూరు) జి వెంకట రెడ్డి (దుగ్గిరాల) - రవాణా శాఖమంత్రి దయవేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆటో డ్రైవర్లు తప్పుడు మీటర్లతో ప్రయాణీకులనుండి అధిక ఛార్జీలను వసూలు చేయుటకు సంబంధించి విజ్ఞప్తులు ఏవైనా ప్రభుత్వానికి అందినవా,

(ఆ) అయినచో, దానిని అదుపు చేయడానికి ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

రవాణాశాఖ మంత్రి (శ్రీ పి చంద్రశేఖర్) - (అ) హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో 1993-94లో 31 ఫిర్యాదులు అందగా, 1994-95 సంవత్సరంలో ఇప్పటి వరకు 18 ఫిర్యాదులు అందాయి

(ఆ) ఈ శాఖ 1993-94లో 31 ఫిర్యాదులకుగాను జరిమానా క్రింద రూ 2,750/-ల మొత్తాన్ని, 1994-95లో 18 కేసులకుగాను జరిమానా క్రింద రూ 2,250/-ల మొత్తాన్ని వసూలు చేసింది

శ్రీ గాదె వెంకటరెడ్డి - స్పీకర్‌సార్, దూరప్రాంతాల నుండి ముఖ్యంగా కోస్తా, రాయలసీమ జిల్లాల నుండి ఉదయం, హైదరాబాద్‌కు వస్తూ ఉంటారు అయితే ఆటోవాళ్ళ

మీటర్స్ వేయకుండా, లంప్సమ్‌గా ఏ 20, 30 రూ ,లు ఛార్జ్ చేస్తున్నారు దీనిని అరికట్టడానికి ప్రయత్నిస్తారా? నేను అప్పుడప్పుడు ఆటోలో వెళ్ళుతూ ఉంటాను ఒకే దూరానికి ఒక రోజు మూడు రూ లు ఛార్జ్ అయితే మరొక రోజు ఎనిమిది రూ లు ఛార్జ్ అవుతున్నది ఇదేమిటయ్యా అంటే, ఇస్తే ఇవ్వండి లేకపోతే ఏమైనా చేసుకోండి అంటూ సరే అసభ్య పదజాలం కూడా ఉపయోగిస్తుంటారనుకోండి ఈ విధంగా చాల కంప్లెయింట్స్ వస్తున్నాయి పెట్రోలు ధరలు పెరిగినప్పుడల్లా క్రమం తప్పకుండా ఆటో ఛార్జీలు కూడా మనం పెంచుతున్నాం అయినప్పటికీ ఎక్స్‌ట్రా ధరలు వసూలు చేయడం జరుగుతున్నది· వీటన్నింటిని అరికట్టేందుకు లెజిస్లేటివ్ మెజర్స్‌గాని, క్రిమినల్ మెజర్స్‌గాని తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ పి . చంద్రశేఖర్ – ఇబ్బంది ఎక్కడుందంటే, ఈ ఆటోలలో ప్రయాణించే 9·30
వారు మధ్యతరగతి ప్రయాణీకులు .ఏదైనా తగాదావస్తే ఎందుకులే కంప్లయింటు ఇవ్వడం ఉ·
అనుకుని ఇవ్వడం లేదు గత సంవత్సరంలో 31 కంప్లయింట్సు మాత్రమే వచ్చాయి ఈ సంవత్సరం 18 వచ్చాయి హైదరాబాదులో 22వేల ఆటోలు నడుస్తూ ఉండగా డ్రైవర్లు 55వేల మంది వున్నారు ప్రయాణీకులు కంప్లయింటు యిచ్చే విధానాన్ని సరళీకృతం చేసే నిమిత్తం రైల్వేస్టేషన్లు, బస్సు స్టేషన్లు వద్ద బాక్సులు ఏర్పాటు చేయాలనుకున్నాం ఈ బాక్సుల్లో చిన్న స్లిప్పు రాసి, తనకు జరిగిన అన్యాయం, ఆటో నెంబరు రాసి పడేస్తే చాలు పేరు రాయకపోయినా ఫరవాలేదు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేసుకుంటున్నాను

శ్రీ గాదె వెంకటరెడ్డి – కంప్లయింట్సు మీద యాక్షను తీసుకుంటే ఫరవాలేదు నేనూ కంప్లయింట్సు యిచ్చాను శాసనసభ్యుడినై వుండి కూడా ఎక్కువ డబ్బులు కట్టాల్సి వచ్చినందుకు దీనిని ఎలా నియంత్రించదలచుకున్నారు

శ్రీ పి చంద్రశేఖర్ – కంప్లయింట్సు రాకున్నా కూడా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నాం ఇందులో 3 డిపార్టుమెంట్సు ఈ అవకతవకలను చెక్ చేస్తున్నాయి ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంటు, లీగల్ మెటరాలజీ డిపార్ట్‌మెంటు, పోలీసు డిపార్టుమెంటు ఎక్కడికక్కడ మీటర్లను చెక్ చేసి, హెరాస్‌మెంట్ చేస్తున్నవారిని పట్టుకోవడం జరుగుతోంది గత సంవత్సరం ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు 189 కేసులు బుక్ చేసి, రూ 35,700 కాంపౌండు ఫీజుగా వసూలు చేశాము అలాగే రకరకాల కేసుల్లో 10 వేల కేసులు బుక్ చేసి రూ 8,12,000 ఫైన్ వేశాం పోలీసు డిపార్టుమెంటువారు 64 ఫాల్టీ మీటర్సుకు రూ 3,200, వేరే అఫెన్సులకు రూ 52,000 కలెక్టు చేశారు వెయిట్స్ అండ్ మెజర్సు డిపార్టుమెంటువారు 1,557 కంప్లయింట్సుకు రూ 3 లక్షల 11 వేలు కలెక్టు చేయడం జరిగింది వేరే అఫెన్సులకు 11,306 కేసులకు రూ 8 లక్షల 64 వేలు కలెక్టు చేశారు ఈ విధంగా ఈ మూడు శాఖలూ ఆటోలను చెక్ చేస్తున్నారు అయినప్పటికీ కంప్లయింట్సు అన్యాయాలు మా దృష్టికి వస్తున్నాయి సభ్యులు ప్రత్యేకించి స్పెసిఫిక్‌గా కంప్లయింటు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) – పోలీసు డిపార్టుమెంటు, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు ఆటోలను అదుపు చేయాల్సిన అవసరం ఉంది దురదృష్టవశాత్తు

హైదరాబాదు సిటీలోను, సికిందరాబాదు రైల్వేస్టేషను, నాంపల్లి రైల్వే స్టేషన్నులో బయటివాళ్లు ఎవరైనా అడిగితే ఆటోలు ఎవరూ రారు ఇది వాస్తవమా కాదా? మేము ఎం ఎల్ ఎ ల మని చెప్పకుండా అడిగితే మాకు కూడా రారు పోలీసువారు అక్కడ వుండి క్యూలో పెట్టి పంపించే ప్రయత్నం చేయడం లేదు బాంబేలోను, బెంగుళూరులోను, ఢిల్లీలోను ఒక సిస్టం ఉంది అడగ్గానే నిలబడి ఎక్కించుకుని ప్రయాణీకులకు సౌకర్యంగా వస్తారు కాని హైదరాబాదులోవాల అధ్వాన్నంగా పేద ప్రజలనుస్నేతం 5 రూపాయలకు 20 రూపాయలు, 20 రూపాయలకు 50 రూపాయలు వసూలు చేస్తున్నారు అటువంటివి కంప్లయింట్సు యివ్వకపోయినా పోలీసు డిపార్టుమెంటు, మీ డిపార్టుమెంటు చర్యలు తీసుకోవాలి

శ్రీ ఎం ఎ గఫూర్ (కర్నూలు) - ప్రజలు ఈ ఆటోల వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు మంత్రిగారు ఒకసారి ఇమ్లిబన్ బస్ స్టేషనుకు గాని, నాంపల్లి రైల్వే స్టేషనుకు గాని, సి బి ఎస్ కి గాని వచ్చి చూస్తే తెలుస్తుంది ట్రాన్స్‌పోర్టు, పోలీసు డిపార్టుమెంట్సు రెండూ సమన్వయంగా పనిచేయాలి కంప్లయింట్సు యివ్వడానికి పోస్టు డబ్బాలాగా కాకుండా కౌంటర్సు, సెల్సు ఏర్పాటు చేయాలి ప్రయాణీకులు యిళ్లకు వెళ్లడానికి, ప్రయాణాలకు వెళ్లడానికి హడావుడిగా వుంటారు వాళ్లకు కంప్లయింట్సు యివ్వడానికి వీలు కాదు కాబట్టి వీటిని రెగ్యులేట్ చేయాలి

శ్రీ పి చంద్రశేఖర్ - అన్ని డిపార్టుమెంట్సు ఒకదానికొకటి సమన్వయంగానే పని చేయాలి బస్సు స్టేషన్లలోను, రైల్వేస్టేషన్లలోను పెట్టినవి పోస్టు బాక్సులు కాదు ప్రత్యేకంగా మా డిపార్టుమెంటువారు ఏర్పాటు చేసినవి జరిగిన అన్యాయం చిన్న స్లిప్పు మీద రాసి పడేసి, ఆటో నెంబరు రాస్తేచాలు లేకపోతే యింటి నుంచయినా ఆర్ టి ఎ కు ఫోను చేసినా సరిపోతుంది

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - పోలీసులు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు

శ్రీ పి చంద్రశేఖర్ - పోలీసు డిపార్టుమెంటుతో సంప్రదించి, స్ట్రింజెంట్‌గా ఉండమని చెబుతాము

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker, Sir, Whatever complaints the R.T.O. people are getting on the auto-ricksha drivers who are demanding excess fares that is proper. But there are instances where the R T.O. and Police automobiles are harassing the innocent auto-ricksha drivers under the guise of complaints that they wre demanding excess fares. I request the Hon'ble Minister to take steps to stop this menace.

Sri P. Chandrasekhar:- So far no such complaints have been received by this Department.

### పి హెచ్ సి-లకు నాసిరకపు సెల్సైన్, ఇంజెక్షన్ల సరఫరా

119-

*436-శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) - ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నాసిరకపు, సెల్సైన్ సీసాలు, ఇంజెక్షన్లు మరియు ఫ్లూయిడ్లను సరఫరా చేస్తున్న కుంభకోణం వెలుగులోకి వచ్చిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి, దానికి బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమి?

ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి(శ్రీ ఎ మాధవరెడ్డి) -- (అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, వారు ప్రతిపక్షంలో వున్నప్పుడు నాసిరకం మందులు, యింజక్షన్లు ప్రైమరీ హెల్తు సెంటర్సులో సప్లైచేస్తున్నారని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు మంత్రికాగానే లేవంటున్నారు హాస్పిటల్సుకు సప్లైచేసే మందులు కమీషనరేట్ నుంచా లేక ఎక్కడ నుంచి? నాసిరకం మందులేకాక, టాబ్లెట్సు, నకిలీ మందులు కూడా వస్తున్నాయని వాటిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎ మాధవరెడ్డి - బాల్‌రెడ్డిగారు చెప్పినట్లు ప్రతిపక్షంలో వున్నప్పుడు వాస్తవాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చాం ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా మరచిపోలేదు ఇప్పటివరకూ పి హెచ్ సి లలో అటువంటివి జరగలేదని చెప్పడం జరిగింది మొన్న డిసెంబరులోమాత్రం వరంగల్లులో మంత్రివర్గసభ్యులు సెల్సైన్ బాటిల్ తీసుకురావడం జరిగింది ఆ సందర్భంలో అడిషనల్ డైరెక్టరు (మెడికల్ అండ్ హెల్త్) శ్రీ టి బాబూరావుగారిని ఎంక్వయిరీకి పంపించాము డి ఎం హెచ్ ఓ నుంచి గాని సెంట్రల్ పూల్ నుంచి గాని అది కొనడం జరగలేదు అయినప్పటికీ కేసును ఎ సి బి కి రిఫర్ చేయగా, వారు ఫైలును ఎన్‌ఫోర్సుమెంటుకు ట్రాన్స్‌ఫర్‌చేశారు ఎంక్వయిరీ అయ్యాక దానిమీద చర్యలు తీసుకుంటాం. ఇంతవరకూ పి హెచ్-సి-లలో నాసిరకం మందులు సప్లైచేయడం జరగలేదు ఏమైనా మీ దృష్టికి అటువంటివి వస్తే మాకు తెలపండి ఎంద పెద్దవారైనా తప్పకుండా చర్యలు తీసుకుంటాం వదలిపెట్టే ప్రశ్నే లేదు

### ఎర్రగుంట్ల సిమెంటు కర్మాగారం నుండి ధూళి వెలువడుట

120-

*221-శ్రీ జి వీరశివారెడ్డి (కమలాపురం) - అడవులు, పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) కడప జిల్లా ఎర్రగుంట్ల ప్రాంతంలోని ఇండియా సిమెంటు కంపెనీ, టెక్స్ మాకో మరియు సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి సిమెంటు కర్మాగారాలనుండి ధూళి వెలువడుతున్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, కాలుష్యపు చెడు ప్రభావాలనుండి ప్రజలను రక్షించడానికి తీసుకున్న చర్యలేవి?

శ్రీ పి రామసుబ్బారెడ్డి.- (అ) అవునండీ

(ఆ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది

కడప జిల్లాలోని ఎర్రగుంట్ల పట్టణం చుట్టుపట్లగల 10 కి మీ ల పరిధిలోపల ఈ పరిశ్రమలు నెలకొని ఉన్నాయి అవేవంటే,-

(1) మెస్సర్స్ ఇండియా సిమెంట్సు లిమిటెడు, చిలంకూరు

(2) మెస్సర్స్ టెక్స్‌మాకో లిమిటెడు, ఎర్రగుంట్ల

(3) మెస్సర్స్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడు, ఎర్రగుంట్ల

ఆయా పరిశ్రమలు తీసుకున్న కాలుష్యనియంత్రణా చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి;

(1) మెస్సర్స్ ఇండియా సిమెంట్సు లిమిటెడు, చిలంకూరు.

ఈ యూనిటు స్థాపిత ఉత్పాదక సామర్థ్యం రోజుకు 3000 టన్నులుగా ఉంది ఈ పరిశ్రమ ఈ క్రింది వాయుకాలుష్యనియంత్రణ పరికరాలను ఏర్పాటు చేసింది -

| విభాగం | వాయు కాలుష్య నియంత్రణ పరికరం |
|---|---|
| (i) రా మిల్లు కిల్న్ | ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్స్ (ఇ ఎస్ పి )-2 |
| (ii) కోల్‌మిల్లు | బ్యాగ్‌ఫిల్టర్లు - 2 |
| (iii) సిమ్మెంటు మిల్లు | ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్సు |
| (iv) క్లింకర్‌స్టాక్‌పైలు | బ్యాగ్ ఫిల్టరు |
| (v) క్లింకర్ కూలర్ | మల్టీసిలోసెన్ |

మండలి ప్రమాణాలను ఈ పరిశ్రమ సాధించలేకపోతున్నది కనుక మల్టీ సిలోసెన్ స్థానే క్లింకర్ కూలరుకు ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్‌న్ ఏర్పాటు చేయాలని పరిశ్రమ ప్రతిపాదించింది ఇఎస్‌పి ఒక నెలలోపల పని ప్రారంభించగలదని ఆశించడమయింది 1995, ఫిబ్రవరిలో తిరుపతిలోని ప్రాంతీయ కార్యాలయం, ఏంబియంట్ ఎయిర్ అనాలిసిస్‌ను నిర్వహించగా, ఫలితాలు కాలుష్యనియంత్రణా మండలి నిర్దేశించిన ప్రమాణాల మేరకు ఉన్నాయని తెలిసింది తిరుపతి ప్రాంతీయ అధికారి నియతంగా ఈ యూనిటును పర్యవేక్షిస్తున్నారు

ఈ యూనిటు స్థాపిక శక్తి రోజుకు 1200 టన్నులుగా వుంది ఈ పరిశ్రమ ఈ క్రింది వాయుకాలుష్య నియంత్రణ పరికరాలను ఏర్పాటుచేసింది:

| విభాగం | ఏర్పాటుచేసిన నియంత్రణ పరికరం |
|---|---|
| (i) రామిల్ అండ్ కిల్న్ | ఎలెక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్లు – 2 |
| (ii) సిమెంటు మిల్లు | ఎలెక్ట్రోస్ట్రాటిక్ ప్రిసిపిటేటర్లు – 2 |
| (iii) కోల్‌మిల్లు | బ్యాగ్ ఫిల్టర్లు |
| (iv) క్లింకర్ కూలర్ | మల్టీసిలోసెస్ |

ఈ పరిశ్రమ 1993 జూన్‌లో రామిల్ అండ్ క్లిన్‌కు అదనపు ఇ ఎస్ పి ని నెలకొల్పింది అయితే, యూనిటులో సంభవించిన కొన్ని నిర్వహణ సమస్యల కారణంగా, ఇది సమర్థవంతంగా పనిచేయడం లేదు ప్రధానంగా విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం, నాసిరకం బొగ్గు కారణంగానే, ఇ ఎస్ పి క్లిన్‌కు ట్రిప్పింగ్ జరిగింది మండలి తాజాగా 1995 ఫిబ్రవరిలో పర్యవేక్షణను నిర్వహించ్గా, కేంద్ర పర్యావరణ అడవుల శాఖవారి నిర్దేశిత ప్రమాణం 150 ఎమ్ జి /ఎన్ ఎమ్$^3$ కుగాను సస్పెండెడ్ పర్టిక్యులేట్ మ్యాటర్ స్థాయి 162 75 ఎమ్ జి /ఎన్ ఎమ్$^3$ గా వున్నట్లు తెలిసింది మండలి దీనిని క్రమబద్ధంగా పర్యవేక్షిస్తున్నది

3 <u>మెస్సర్స్ టెక్సమాకో లిమిటెడు, ఎర్రగుంట్ల</u>

ఈ ప్లాంటు ప్రస్తుత ఉత్పత్తి రోజుకు 1500 టన్నులుగా వుంది ధూళి బయటకు రాకుండా నియంత్రించేందుకు పరిశ్రమ ఈ క్రింది వాయుకాలుష్య నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేసింది –

| విభాగం | ఏర్పాటుచేసిన నియంత్రణ పరికరం |
|---|---|
| (i) రామిల్ అండ్ కిల్న్ | ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్ |
| (ii) కోల్‌మిల్లు | బ్యాగ్ ఫిల్టర్లు |
| (iii) సిమెంటు మిల్లు | ఎలెక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్ |
| (iv) క్లింకర్ స్టాక్‌పైల్ | యూనిటు ఫిల్టర్ |

ప్రస్తుతమున్న వాయుకాలుష్య నియంత్రణ పరికరాలతో మండలి నిర్దేశించిన ప్రమాణాలను ఈ పరిశ్రమ సాధించలేకపోతున్నది కాబట్టి రామిల్ అండ్ కిల్న్‌కు కొత్త ఇ ఎస్ పి ని ఏర్పాటు చేయాలని వారు ప్రతిపాదించారు ఈ ఏర్పాటు పూర్తి అయి 1995, ఫిబ్రవరి ఆఖరునాటికి పనిచెయ్యడం ప్రారంభం కాగలదని ఆశించడమయింది మండలి క్షేత్ర సిబ్బంది తనిఖీ చేసినపుడు ముఖ్యంగా వాయుకాలుష్యపు ప్రధానవనరుగా వున్న రామిల్ అండ్ కిల్న్‌ల నుండి ఇ ఎస్ పి ట్రిప్పింగులను అరికట్టేందుకు అవసర మయిన అన్ని చర్యలను తీసుకోవలసిందిగా పరిశ్రమను ఆదేశించడమయింది కాలుష్య నియంత్రణ పరికరాలు నిరంతరం పనిచేసేందుకుగాను మండలి సిబ్బంది ఈ పరిశ్రమను క్రమబద్ధంగా పర్యవేక్షిస్తున్నది

శ్రీ జి వీరశివారెడ్డి – అధ్యక్షా, ఎర్రగుంట్ల ప్రాంతంలో 3 సిమెంటు ఫ్యాక్టరీలు ఉన్నాయి 15 సంవత్సరాలుగా ధూళి నివారణ యంత్రాలు ఏర్పాటు చేయకుండా ప్రజల ఆరోగ్యానికి చాలా యిబ్బంది కలిగిస్తున్నాయి వాతావరణ కాలుష్యబోర్డువారు వారికి కేవలం నోటీసు యిచ్చి ధూళి నివారణ యంత్రాలు పనిచేయడం లేదని అన్నారు అవి లేనందున వాతావరణ కాలుష్యబోర్డువారు వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం వున్నదా?

శ్రీ పి రామసుబ్బారెడ్డి – చట్టప్రకారం వాతావరణ కాలుష్యం కలుగజేసే ఫ్యాక్టరీలపై ఎలాంటి చర్యనైనా తీసుకునే అధికారం ఉన్నది మూసివేయడానికి గాని, కరెంటు, నీరు సప్లై ఆపివేయడానికి గాని అధికారం ఉంది కాని అక్కడి టిక్కీమాకో సిమెంటు ఇండస్ట్రీస్‌కు క్రొత్తగా ఇ ఎస్ పి కి అప్‌గ్రేడ్ చేయడానికి ఆదేశాలు యివ్వడం జరిగింది అది ఈ నెలాఖరుకు పూర్తవుతుంది అలాగే, ఐ సి ఎల్ లో కూడా క్లింకర్ కూలర్ ప్రపోజ్ చేశారు అది కూడా మార్చి నెలాఖరుకు పూర్తవుతుంది తర్వాత, సి సి ఐ కి అదనంగా ఇ ఎస్ పి కూడా ఈ నెలాఖరుకు పూర్తవుతుంది వీటికి ఆదేశాలు యివ్వడం జరిగింది వీటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాము

## ఎం·సి·హెచ్·వారి ఎల్ ఐ·జి ఇండ్లపై స్టాంపు సుంకం

121–

*59–సర్వశ్రీ ఎం కోదండరెడ్డి (ముషీరాబాద్), గాదె వెంకటరెడ్డి, జె సి దివాకర రెడ్డి, కె ఆర్ సురేష్‌రెడ్డి, జి వెంకటరెడ్డి – రెవిన్యూ, ఆర్థిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఎం సి హెచ్ వారు 35 సంవత్సరముల క్రితం ఎల్ ఐ జి హెచ్ పథకం క్రింద నిర్మించి అద్దెకొనుగోలు పద్ధతిపై కేటాయించిన ఇండ్ల రిజిస్ట్రేషను ఫీజు, స్టాంపు సుంకాన్ని, ప్రస్తుత మార్కెట్ విలువపైగాక, కొనుగోలు ధరపై వసూలు చేయు విషయమును గూర్చి హైదరాబాదులోని మలక్‌పేట మునిసిపల్ కాలనీ, ఇతరకాలనీల నివాసుల నుండి విజ్ఞాపనలు ఏవైనా ప్రభుత్వానికి అందినవా,

(ఆ) స్టాంపు సుంకాన్ని, రిజిస్ట్రేషను ఫీజును ప్రస్తుత మార్కెట్ విలువపైగాక కొనుగోలు ధరపై వసూలు చేయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చిన విషయం ప్రభుత్వానికి విదితమేనా,

(ఇ) అయినచో, ఆ తీర్పుపై తీసికొన్న చర్య ఏమి?

రెవిన్యూ, ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు):– (అ) అవునండి

(ఆ) హైదరాబాదు నగరంలోని మలక్‌పేట మునిసిపల్‌కాలనీ, తదితర కాలనీల విషయంలో అటువంటి ఉత్తరువులు ఏవీ అందలేదు

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ ఎం. కోదండరెడ్డి - అధ్యక్షా, హైదరాబాదు సిటీలో ఉన్న మునిసిపల్ కార్పొరేషన్ గానీ, హౌసింగ్‌బోర్డుకానీ, లేబర్ డిపార్ట్‌మెంట్‌గానీ కట్టించి యిచ్చిన ఇళ్ళ రిజిస్ట్రేషను ఫీజు గురించి . 9.40 ఉ

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ - మీ నియోజకవర్గం అయితే అడగండి లేకపోతే నేను ఎలవ్ చేయను నా టైము వేస్టు చేయవద్దు రామకృష్ణగారూ, మీ నియోజకవర్గం కాదు కదా నేను వేరే ప్రశ్నలోకి వెళుతున్నాను

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, ఈ ప్రశ్న గురించి గౌరవసభ్యులకు నేను కొంత సమాచారం యిస్తాను ఆంధ్రప్రదేశ హైకోర్టు కూడా జడ్జిమెంటు యిచ్చింది దాని ఆదారంగా గవర్నమెంటు కూడా ఆర్డరు నెం 522, తేదీ 27 7 1988 ఆధారం చేసుకుని హౌసింగు బోర్డు, 26 7 1988న ఒక నోటిఫికేషను నెం 247 యివ్వడం జరిగింది ఆ విధంగా రిజిస్ట్రేషను ఫీజు ఆ ఇళ్ళు ఎప్పుడైతే కట్టారో అప్పటి నుంచే తీసుకోమన్నారు దాని తరువాత కూడా వనస్థలిపురం, ఎన్ జి ఓ ల కాలనీ విషయంలో కూడా క్యాబినేట్‌లో ఒక నిర్ణయం తీసుకుని ఎక్స్టెన్షన్ యిచ్చింది ఈ విధంగా కట్టబడిన యిళ్ళు హైదరాబాదు సిటీలో, ముషీరాబాద్‌లో, మలక్‌పేటలో, హైదరాబాద్‌లో చాలాచోట్ల వున్నాయి లేబర్ డిపార్ట్‌మెంటువారు కట్టిన యిళ్ళు 1955-56 ఆధారంగా చేసుకుని ప్రభుత్వం దగ్గర ఫైలు ఒకటి పెండింగులో వుంది వారు కూడా ఆ ఇళ్లకు ఎక్స్‌టెన్షన్ కావాలని అడుగుతున్నారు ఆ వివరాలు మీ దగ్గర వున్నాయా? పెండింగులో వున్న యితర కాలనీలకు కూడా ఈ ఎక్స్‌టెన్షన్ యిస్తున్నారా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - మీరు హౌసింగ్ బోర్డుకు సంబంధించిన యిళ్ళ గూర్చి మాత్రమే అడిగారు మునిసిపల్ కార్పొరేషన్ కట్టిన ఇళ్ళు, అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ కట్టిన యిళ్ళు, లేబర్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు కట్టిన ఇళ్ళు అంటున్నారు ఇవి గవర్నమెంటు కన్‌సిడరేషన్‌లో వున్నాయి ఆ ఫైల్‌లో అంశాలను అన్నీ పరిశీలించి తొందరలో ఒక నిర్ణయం తీసుకోబడుతుంది

## హైదరాబాదు నగరానికి నీటి సరఫరా

122-

*3-శ్రీ జి విజయరామారావు - పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా -

(అ) హైదరాబాదులో ప్రస్తుతం జరుగుతున్న నీటి సరఫరా చాలినంతగా ఉన్నదా,

పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ టి వి మోహన్‌రెడ్డి) - (అ) లేదండీ

(ఆ) ఇప్పుడున్న నీటి సరఫరా వ్యవస్థ స్థాపిత సామర్థ్యం రోజుకు 150 మిలియను గ్యాలన్లు, అనావృష్టి దృష్ట్యా 1995, ఫిబ్రవరి నుండి ప్రస్తుత నీటి సరఫరా రోజుకు 82 మిలియను గ్యాలన్లు రోజువారీ నీటిసరఫరా అవసరాలను తీర్చేందుకు ఇది చాలదు మామూలు వర్షపాతం నమోదైన సంవత్సరంలో రోజుకు 150మిలియను గ్యాలన్లు సరఫరా చేయడానికి వీలవుతుంది అది ప్రస్తుత జనాభా అవసరాలను తీర్చగలదు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి జరిగే నీటిసరఫరా నమ్మకంగా లేనందున 2001 వ సంవత్సరం నాటికి భవిష్యత్తులో పెరిగే జనాభా యొక్క నీటి అవసరాలను తీర్చేందుకుగాను ప్రభుత్వం కృష్ణానది నుండి రోజుకు 90 మిలియను గ్యాలన్ల నీటిని తీసుకురావడం ద్వారా ప్రస్తుత నీటి సరఫరాను పెంచాలని నిర్ణయించింది ఇప్పుడున్న పరిస్థితిని తట్టుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు ఇది ఒక్కటే

Dr. G. Vijaya Rama Rao.- Speaker Sir, according to the answer, the present installed capacity with normal rain-fall is only 150 million gallons, whereas the daily requirement for our entire Hyderabad City including all suburban areas is 200 millions gallons. So there is a huge gap between the installed capacity and the present requirement. Sir, the present requirement is 200 million gallons and the present supply is ony 82 millions gallons. Sir, the 82 million gallons is not supplied every day. It is supplied on every altlernative day. In some areas of the city, water is supplied on every third or fourth day.

Mr. Speaker:- You put a question.

Dr. G. Vijaya Rama Rao.- Sir, in municipal areas particularly Qutubullahpur, Kapra, Uppal and Rajendra Nagar the under-ground water is highly polluted. It was stated by the constitute of Preventive Medicine that the underground water in those areas cannot be used for drinking purposes. Sir, in those areas neither the ground water nor the municipal water is available now. In view of the present summer, the people are suffering a lot. So I would like to know from the Government the alternative measures and alternative arrangements taken up by them to mitigate the problem particularly in Qutubullahpur, Kapra, Uppal and Rajendra Nagar Municipalities.

శ్రీ టి వి మోహన్ రెడ్డి - అధ్యక్షా, నేను ఎన్నోసార్లు మంచినీటి సమస్య గురించి అసెంబ్లీలో చెప్పాను. గౌరవసభ్యులందరికీ తెలిసిందే మనకు 4 జలాశయాలున్నాయి అవి నిండినట్లయితే దాదాపు 38 2 టి ఎం సి ల నీరు ఉంటుంది మరి లాస్ట్ ఇయర్

8 4 టి ఎం సి ల నీరు ఉండేది ప్రస్తుతం 4 టి ఎం సి ల నీరు మాత్రమే ఉంది దీనిని దృష్టిలో పెట్టుకుని మేము నీరు సరఫరా చేస్తున్నాం అది రోజు విడిచి రోజు ఈ రోజు గౌరవసభ్యులు చెప్పినట్లు 9 మునిసిపాలిటీలలో 5 38 గ్యాలన్ల నీరు సరఫరా చేస్తున్నాము వారు అడిగినట్లు నీరు సరఫరా చేయాలంటే 4 జలాశయాలు నిండితే 15 మిలియన్ గ్యాలన్ల నీరు సరపరా చేయగలుగుతాము ప్రత్యామ్నాయంగా టాంకర్స్ ద్వారా నీరు సప్లై చేస్తున్నామిప్పుడు ఒక చిన్న వివరణ మొన్న 6వ తేదీన ముఖ్యమంత్రిగారి సమక్షంలో, ఎం ఎల్ ఏ లతో సమావేశం జరిగింది అందులో ఒక నిర్ణయం తీసు కున్నాము 400 బోర్‌వెల్స్ శాంక్షన్ చేశాము ప్రతి ఎం ఎల్ ఏ తాను ఆదేశించిన చోట్ల దాదాపు 30 బోర్‌వెల్స్ శాంక్షన్ చేస్తారు అధికారులు యస్ ఇ కి లెటర్ రాయడం జరిగింది మొన్న అఘానుల్లాఖాన్‌గారు అధికారులను వెంట తీసుకుని ఓల్డ్ సిటీ అంతా తిరిగారు మీరు అడిగిన వెంటనే అవసరమైన చోట్ల బోర్‌వెల్స్ వేయడం జరుగుతుంది అదేవిధంగా టాంకర్స్‌కు నిజంగా ఇబ్బంది ఉన్నచోట్ల 5 టాంకులు పెంచాలని ముఖ్య మంత్రిగారు ఆదేశించడం జరిగింది, 528బోర్లు రిపేర్లకు వచ్చాయని మా దృష్టికి వచ్చింది ఆ బోర్లను వెంటనే రిపేర్‌చేయాలని కూడా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు పవర్ కట్ గురించి కూడా చర్చించారు డ్రింకింగ్ వాటర్ చాలా ముఖ్యమైనది కనుక దానిని పవర్ కట్ విధించకూడదనే ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు ఈ చర్యలన్నీ కూడా మేము చేపట్టడం జరిగిందని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను

9 50

Mr. Speaker:- Question No. 25 is postponed at the request of the Minister.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, డ్రింకింగు వాటరుపై మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి

మిస్టర్ స్పీకర్ – రెండు గంటల డిస్కషన్ వస్తుంది దాంట్లో అడగండి మీరు నో, మినిస్టర్ ఫర్ పంచాయతీరాజ్

(ఇంటరప్షన్స్)

శ్రీ డి నాగేందర్ – అధ్యక్షా,

Mr. Speaker:- You should obey the instructions given by the Chair. As per our BAC recommendations, after 9.30 A.M. only single supplementary will be allowed. No second supplementary is allowed. If any question arises with regard to the constituency about which a Member wants to say anything, I can allow.

శ్రీ డి నాగేందర్ – అధ్యక్ష ఆ, ఫస్ట్ క్వశ్చన్‌కు 45 మినిట్స్ టైమ్ తీసుకున్నాము అలాగే దీనికి కూడా సమయం కేటాయించాలి డ్రింకింగ్ వాటర్ మీద మాట్లాడడానికి ఒక చిన్న అవకాశం ఇవ్వండి హైదరాబాదు సిటీలో ఇప్పుడున్న డ్రింకింగ్ వాటర్ స్కేర్సిటీని దృష్టిలో పెట్టుకుని, 150 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం ఉండగా, 82 గ్యాలన్ల నీటిని

ఇస్తున్నామని మంత్రిగారు చెప్పాలి మీరు సిటీకి ఇస్తున్న ఈ 82 గ్యాలన్ల నీటిని సక్రమంగా సరఫరాచేస్తే ఉన్న అవసరాన్ని మీట్ కావచ్చు అనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను అంతేకాకుండా వాటర్ సప్లయి చేసే పైపులు రెండు ఇంచిల పైపులు, మూడు ఇంచిల పైపులు ఉన్నాయి దానిని 3 ఇంచిలకు పంచినట్లయితే సప్లయి సరిగా చేయగలుగుతాము

శ్రీ బి వి మోహన్‌రెడ్డి - తప్పకుండా పరిశీలిస్తాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్

మిస్టర్ స్పీకర్.- క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు I cannot go back. (At this juncture, Sri Amanullah Khan rose trying to speak) Amanullah Khan, what is your submission?

Sri Mohd. Amanullah Khan:- I am not asking any supplementary Sir. The Hon'ble Minister for Municipal Administration. వాలా చిత్తశుద్ధి తీసుకుని స్పందించారు సిటీ ఎం ఎల్ ఎ ల మీటింగులో కూడా ఆనరబుల్ సి ఎం గారు 400 బోర్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు దీనిమీద ఒక హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్‌కు పర్మిషన్ ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ - రెండు గంటల డిస్కషన్ వస్తుంది అప్పుడు మీరు మాట్లాడుదురు గాని దయచేసి కూర్చోండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట) - మీరు నొమోటో తీసుకోవచ్చు

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the BAC had decided that two hours should be given for discussion on drinking water problem Sir. Then, he could raise, Sir.

శ్రీ బి వి మోహన్‌రెడ్డి - మీరు చెప్పిన దానిని మేము పరిశీలిస్తాము అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన దాని గురించి మేము సి ఎం గారిని మీట్ అయి చర్చించాము ఈ సమస్యను పరిష్కరించాలని మాకూ ఎంతో తాపత్రయం ఉంది మంచినీరు ఏ విధంగా ఇవ్వాలని డిస్కస్ చేసుకున్నాము మళ్లీ కావలసి ఉంటే మరొక మీటింగు పెట్టి డిస్కస్ చేసుకుందామని వారు చెప్పారు ఎక్కడ బోర్ వుంటే, అక్కడకు అధికారులను పంపిస్తున్నాము ఎక్కడ బోర్లు ఉంటే అక్కడ నెంబర్లు వేయిస్తున్నాము ఇంకా మనకేమైనా సమస్య ఉంటే, ఖచ్చితంగా మీకు కావలసిన ఏర్పాట్లు చేయిస్తాము

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు.

నెం 542–బి–సర్వశ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, ఎం సత్యనారాయణరావు – గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా?

(అ) ఆంధ్ర రాష్ట్రంలో సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీ (ఐ టి డి ఎ ) క్రింది జిల్లాపరిషత్తు రోడ్ల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి నిధులను కేటాయించలేదనే మాట నిజమేనా? నిధులను కేటాయించినట్లయితే అందుకు సంబంధించిన జిల్లావారీ వివరాలేమిటి?

(ఆ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సదరు రోడ్లకు కేటాయించిన మొత్తం ఎంత?

పంచాయతీరాజ్ శాఖమంత్రి – (శ్రీ కరణం రామచంద్రరావు) – (అ) లేదండీ సమగ్ర గిరిజనాభివృద్ధి ఏజన్సీ (ఐ టి డి ఎ ) క్రింది జిల్లా పరిషత్తు రోడ్లకోసం గత మూడు సంవత్సరాల నుండి నిధులను కేటాయించడం జరిగింది. జిల్లావారీగా, సంవత్సరం వారీగా చేసిన నిదుల కేటాయింపులు ఈ క్రింద తెలియచేసిన విధంగా ఉన్నాయి –

| జిల్లా పేరు. | 1992–93 | 1993–94 | 1994–95 | మొత్తం |
|---|---|---|---|---|
| | (రూ లక్షలలో) | | (రూ లక్షలలో) | |
| శ్రీకాకుళం | 1 51 | 3 60 | 4 00 | 9 11 |
| విజయనగరం | 3 60 | 3·60 | 4 00 | 11 20 |
| విశాఖపట్నం | 4 00 | 4 00 | 6 00 | 14 00 |
| తూర్పు గోదావరి | 6 00 | 7·20 | 4 00 | 17.20 |
| పశ్చిమ గోదావరి | 2 00 | 0 80 | 2 00 | 4 80 |
| వరంగల్లు | 1 52 | 0 80 | 3 00 | 5 32 |
| ఖమ్మం | 7 37 | 8 80 | 5 00 | 21 17 |
| ఆదిలాబాదు | 4 00 | 1 20 | 2 00 | 7 20 |
| మొత్తం | 30 00 | 30 00 | 30·00 | 90 00 |

(ఆ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 1995–96లో పైన పేర్కొన్న 8 జిల్లాలకు కేటాయించిన నిధుల మొత్తం రూ 30 00 లక్షలు

శ్రీ ఎం సత్యనారాయణ(అమలాపురం) – అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి నిధులు ఎక్కువ కేటాయించవలసిన అవసరం ఉంది కారణమేమిటంటే, అక్కడ రవాణా సౌకర్యాలు లేక ఆ గిరిజనులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అంతేకాకుండా నక్సలైట్ల యాక్టివిటీస్ కూడా ఉధృతంగా ఉన్నాయి కాబట్టి ఎప్పుడైతే ట్రాన్స్‌పోర్టేషన్ బాగుంటుందో అప్పుడు ఈ అరాచకాలను అరికట్టే అవకాశం ఉంటుంది కాబట్టి ట్రాన్స్‌పోర్టు విషయంలో, రోడ్లకు ఎక్కువ నిధులు కేటాయించి వారియొక్క దైనందిన జీవితం మెరుగుపరచే కార్యక్రమం చేపడుతారని

అందుచేత ఎక్కువగా నిధులు కేటాయించాలని ఈ సభా పూర్వకంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు - అధ్యక్షా, ఐ టి డి ఎ ప్రాంతాలలో ప్లాన్ నిధుల నుంచే కాకుండా జె ఆర్ వై ఐ జె ఆర్ వై , ఐ ఎ ఎస్ క్రింద కావలసిన నిధులను సమకూర్చి, రోడ్లు అభివృద్ధి చేయడం జరుగుతున్నది ఇది కాక ఆర్ ఆర్ ఎం స్కీం నుంచి గ్రాంట్లు ఇచ్చి, ఆయా ప్రాంతాలలో రోడ్లను అభివృద్ధి పరచడం జరుగుతున్నది

శ్రీ కె చిట్టినాయుడు (పాడేరు) - అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని పాడేరు వద్ద గల సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పెద్దది వాటికి నిధులు చాలా తక్కువగా ఉన్నాయి ఆ ప్రాంతం తీసుకుంటే, సుమారుగా 11 మండలాల్లో ఏజన్సీలున్నాయి అవి అన్నీ నక్సలైట్ ఏరియాలు రోడ్లు చాలా తక్కువగా ఉన్నాయి డి ఆర్ డి ఎ వారూ ఐ టి డి ఎ వారూ అక్కడ రోడ్లకు డబ్బులు మేము ఇచ్చాము అంటున్నారు ఇద్దరూ ఒకే రోడ్డుకు ఎలా ఇస్తారు? మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కరణం రామచంద్రరావు - అధ్యక్షా, వివిద పద్దుల క్రింద ఐ టి డి ఎ లకు డబ్బులు ఇవ్వడం జరిగింది ప్రతి జిల్లాలో ఐ జె ఆర్ వై క్రింద నిధులు ఇస్తున్నాము ఇ.ఎ ఎస్ క్రింద అన్ని జిల్లాలలో నిధులు ఇస్తున్నాము మొత్తం ఏ సంవత్సరం ఎంత ఇచ్చామో వివరాలు చెబుతాను 1992-93లో ఈ 8 జిల్లాలకు రు 28 7 కోట్లు ఇచ్చాము దాంట్లో రూ 2 13 కోట్లు ఐ టి డి ఎ ప్రాంతాలలో ఖర్చు పెట్టడం జరిగింది 1993-94లో ఆయా జిల్లాలకు మొత్తం 21 06 కోట్లు రూపాయలు ఇస్తే, ఐ టి డి ఎ ప్రాంతాలకు, 3.40 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 1994-95లో మొత్తం రు 14 61 కోట్లు ఇవ్వగా, అందులో రు 1 01 కోట్లు ఏజన్సీ ఏరియాలలో ఖర్చు పెట్టడం జరిగింది పర్సంటేజ్ చూసినట్లయితే, 1992-93లో 7 5 శాతం, 1993-94లో 16 శాతం, 1994-95లో 7 శాతం వరకు ఖర్చు పెట్టాము ఈ విధంగా వీలైనంతవరకు ఎక్కువ నిధులు ఖర్చు పెట్టి, ఆర్ ఆర్ ఎం క్రింద కూడా ఎక్కువ నిధులు ఖర్చుపెట్టి రోడ్లు రిపేర్ చేస్తున్నాము ఎప్పుడు ఎక్కడ ఏ అవసరం వస్తే అక్కడ నిధులు ఇస్తున్నాము నిధులు తక్కువ చేయడంచేయడం సమస్య లేనే లేదు

10.00 ఉ శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి - అధ్యక్షా, ఈ పంచాయతీరాజ్ రహదారులు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి ఈ కార్యక్రమాలన్నీ ఆగిపోయాయి అసలు అభివృద్ధి లేదు ఆంధ్రప్రదేశ్‌లో సైక్లోన్ వచ్చినప్పుడు రు 19 కోట్లు గ్రాంట్‌గా తీసుకున్నారు తిరిగి ప్రపంచబ్యాంక్ నుండి రు 700 కోట్లు లోన్ తీసుకోవడం జరిగింది రు 19 కోట్లు తిరిగి ఈ పంచాయతీరాజ్‌కి ఇవ్వడం గురించి ఆర్థికశాఖామంత్రి ఏమయినా చెబుతారా?

మిస్టర్ స్పీకర్ - మీరు సెపరేట్‌గా ప్రశ్న వేయండి ఇది ట్రైబల్ ఏరియాకి సంబంధించినది Question hour is over.

## ప్రకటన

### శాసనసభ కార్యవిధానము మరియు నియమావళిపై శాసనసభ్యులకు సెమినార్ గురించి.

I am to announce to the House that the Rajaji International Institute of Public Affairs and Administration is conducting a Seminar for the Members of the Andhra Pradesh Legislative Assembly at 4.00 P.M. today in the Old Assembly Hall (Central Hall) in the Assembly Buildings. The subject for the Seminar is "Assembly Practices and Procedures". The Hon'ble Chief Minister will inaugurate the Seminar at 4.00 P.M. today. Sri D.B. Kalmankar, Chairman, Karnataka Legislative Council will give the Key-note address and Dr SC Kashyap, Secretary General, Lok Sabha (retired) will also address the Members. I will preside over the Seminar All the Members are requested to attend inaugural session. A detailed information is being distributed to all the Members separately.

## సభా కార్యక్రమము

శ్రీ పి జనార్ధనరెడ్డి – అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే రిజెక్టు చేశారు

మిస్టర్ స్పీకర్ – అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్టు చేసిన తరువాత చెప్పేది ఏమీ ఉండదు మీరు జీరో-అవర్‌లో చెప్పవచ్చు

శ్రీ పి జనార్ధనరెడ్డి – శ్రీకాకుళం జిల్లాలో 'నివగాం' అనే ఊర్లో అంటే ఒరిస్సా బార్డరువద్ద రెండు రూపాయల కిలోబియ్యం లారీలో స్మగుల్డ్ అవుతూంటే దానిని మన రాష్ట్ర పోలీసులు పట్టుకోలేదు వేరే రాష్ట్రం అంటే ఒరిస్సా పోలీసులు దానిని పట్టుకున్నారు అది ఒరిస్సాకి వెళుతోంది ఒక తెలుగుదేశం ఎం ఎల్ ఎ కి చెందిన లారీ అని తెలిసినది ఆ లారీ నంబరు, ఇంకా ఎన్ని లారీల బియ్యాన్ని పట్టుకున్నారో మంత్రిగారు తెలియజేయాలని తమద్వారా కోరుతున్నాను

శ్రీ జి బుచ్చయ్యచౌదరి – గౌరవనీయులు జనార్ధనరెడ్డిగారు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి సంబంధించి

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్.– అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్టు అయిన తరువాత చెప్పేది ఏమీ ఉండదు కాని మీరు జీరో అవర్‌లో చెప్పారు మినిస్టర్‌గారు ఏదయినా ఉంటే చెబుతారు లేదా నోట్ చేసుకుంటారు

(అంతరాయం)

శ్రీ పి జనార్ధనరెడ్డి.-- చెప్పమనండి కావాలంటే రేపు చెప్పమనండి

Mr. Speaker:- Tell me the rule position. Once Adjournment Motion has been rejected, can you get reply from the Government? I am not allowing anything. You have expressed what you wanted. That's all.

శ్రీ పి జనార్ధనరెడ్డి - 304 క్రింద ఇది అలా వేయండి

Mr. Speaker:- You give me notice.

(అంతరాయం)

శ్రీ పి జనార్ధనరెడ్డి — క్లారిఫికేషన్ మాది ప్రతిపక్ష పార్టీగా రికగ్నైజ్ చేస్తున్నారా లేదా అనేది వేరే సంగతి మాది మేజర్ పార్టీగా ఉన్నప్పుడు మమ్మలను మొదట పిలవకుండా వేరే వారిని పిలవడం ఏమిటి, ఇది ఏమి పద్ధతి

మిస్టర్ స్పీకర్ - మీకు జీరో అవర్‌లో టైమ్ ఇచ్చాను మీరు ఏదో ఎక్స్‌ప్లెయిన్ చేశారు

శ్రీ పి జనార్ధనరెడ్డి - జీరో అవర్ మీరు మాకు ఎప్పుడు ఇచ్చారు అడ్జర్న్‌మెంట్ మోషన్‌మీద మేము అడిగాము, మీరు చెప్పారు క్వశ్చన్ అవర్‌కన్నా ముందే మేము అడిగాము

మిస్టర్ స్పీకర్ - అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చెప్పడానికి అవకాశం ఉండదు నేను రిజెక్ట్ చేసిన తరువాత చెప్పడానికి వీలు లేదు

శ్రీ పి జనార్ధనరెడ్డి - మాకు చాల బాధ కలుగుతోంది

(అంతరాయం)

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, in this House, it has been the practice that wherever the Speaker decided to start zero hour, it would start from there only. It is for the Speaker to decide.

Mr. Speaker:- I have rejected all Adjournment Motions given by the Members.

(అంతరాయం)

శ్రీ పి జనార్ధనరెడ్డి - మమ్ముతలను బైపాస్ వేయడం మంచిది కాదు అడ్జర్న్‌మెంట్ మోషన్ అత్యవసరమయిన దానికి సంబంధించినది, అది కాదంటే మేము ఏం చెప్పాలి?

Mr. Speaker:- I am not by-passing.

శ్రీ డి రమేష్‌బాబు (వరంగల్) - అధ్యక్షా, వరంగల్ పట్టణం సెలెక్షన్‌గ్రేడ్ మునిసిపాలిటీ నుండి ఈ మధ్యనే కార్పొరేషన్‌గా మారింది సుమారు ఏడెనిమిది లక్షల జనాభా ఈ వరంగల్ పట్టణంలో నివసిస్తున్నారు కానీ ప్రతి సంవత్సరం వేసవిలో మంచినీటి కోసం తీవ్ర ఎద్దడిని ఎదుర్కోవలసివస్తోంది మాకు త్రాగడానికి ప్రతిరోజు 60 క్యూసెక్స్ నీరు కావాలి

(ఇంటరప్షన్స్)

శ్రీ పి జనార్ధనరెడ్డి - అధ్యక్షా, మీరూ రూలింగ్ ఇవ్వండి

Mr. Speaker:- I have given a ruling. Your Adjournment Motion has been dis-allowed. I wanted to permit you after Question-hour. You are not supposed to raise the same again and again.

(అంతరాయం)

శ్రీ డి రమేష్‌బాబు - అధ్యక్షా, వరంగల్ పట్టణం సెలెక్షన్‌గ్రేడ్ మునిసిపాలిటీ నుండి ఈ మధ్యనే కార్పొరేషన్‌గా మారింది సుమారు ఏడెనిమిది లక్షల జనాభా వరంగల్ పట్టణంలో నివసిస్తున్నారు ప్రతీ సంవత్సరం వేసవిలో మేము మంచినీటికోసం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది మాకు 60 క్యూసెక్స్ త్రాగేనీరు కావాలి

Sri Gade Venkata Reddy:- You cannot by-pass.

Mr. Speaker:- I am not by-passing any rule or procedure. I am going according to the rules.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I have to call a Member, first, who has 10 10
given me the information. From your side you give the ఉ
particulars who would like to mention in the Zero Hour. I will call your name later. Please take your seat. Mr. Ramesh Babu please continue.

(Interruptions)

శ్రీ జె రమేష్‌బాబు (మైలవరం) - అధ్యక్షా, దాదాపు 8 లక్షల జనాభా ఉన్నారు మంచినీటి గురించి తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు జనార్ధనరెడ్డిగారు మమ్ములను చెప్పుకోనీయండి

Mr. Speaker:- Mr. Ramesh Babu, please don't talk like that.

శ్రీ జె రమేష్‌బాబు - మా వరంగల్ పట్టణానికి 60 క్యూసెక్ల నీరు కావాలి లోయర్ మానేరు డ్యాం నుంచి 600 క్యూసెక్ల నీరు సక్రమంగా వచ్చినట్లయితే,

కరీంనగర్ రైతులకు వ్యవసాయానికి, మా పట్టణానికి మంచినీటి సమస్య తీరుతుంది
(అంతరాయం)

Sri Gade Venkata Reddy - Sir, we request you to see the general practice - there was a convention and there is a procedure Sir. You are bypassing it, Sir.

Mr. Speaker:- I will find out the earlier position as to what has happened and as to what has been adopted earlier. I will verify. You please take your seat.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I want to make a submission through you to the Hon'ble Member. sir, even when there was a recognised majority party in Opposition, the Hon'ble Speaker started the Zero Hour from any point of time in this House. There has been a practice also when we were in the Oppositin. It is nothing new. Sir, when Mr. Gade Venkat Reddy was a Minister in the previous Government also, that was the practice. We nevr opposed it, provided a party got permission in the Zero Hour to mention and that, you can kindly give them as and when you think it proper.

Mr. Speaker:- I will verify the earlier procedure adopted in the House. Please take your seat.

Sri Gade Venkata Reddy:- Sir, I request yu to consider that aspect and give us an opportunity, Sir.

Mr. Speaker:- I will verify. Mr. Ramesh Babu, how much time you will take? Please complete. How much time you want to take?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he was not able to complete due to constant and consistent interruption.

శ్రీ జె రమేష్‌బాబు.- అధ్యక్షా, 60 క్యూసెక్‌ల నీరు వదలడం వల్ల వరంగల్ పట్టణంలో మంచినీటి సమస్య తీరుతుంది ఇప్పుడు వారానికి రెండు రోజులు మాత్రమే నీరు ఇస్తున్నారు నిన్న నీరు వదిలితే అది ఎంత మురికిగా దుర్గంధంతో ఉందో ఒక శుభ్రమైన బాటిల్‌లో పోసుకొని తీసుకువచ్చాను. దయచేసి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఆ నీరు త్రాగితే ప్రజలు తప్పక అనారోగ్యం పాలౌతారు. చాలామంది చనిపోవడానికి ఆస్కారం కూడా ఉంది కాబట్టి దయచేసి

మిస్టర్ స్పీకర్ - గాదె వెంకటరెడ్డి

శ్రీ గాదె వెంకటరెడ్డి - కృష్ణా జిల్లా మండవెల్లి మండలంలో, ఉలికిరి అనే గ్రామంలో సర్వే నెంబర్లు ఒకటి నుంచి ఆరు 18 నుంచి 23 వరకు, 24 నుంచి 40 వరకు మొత్తం 144 ఎకరాల భూమిని ఎర్నేని నరేంద్రనాథ్‌గారు ఆక్రమించుకొన్నారు అంతే కాకుండా లింగాల ప్రాథమిక కో ఆపరేటివ్ సొసైటీలోనూ, పుట్ల చెరువు కో-ఆపరేటివ్ సొసైటీలోనూ బినామీ పేర్లతో లోన్‌లను డ్రా చేయడం జరిగింది 144 ఎకరాలను ఆక్రమించుకోవడమే కాకుండా దానిపైన లోన్స్ తీసుకొని ఎగగొడుతున్నారు ఇది చాలా పెద్ద కుంభకోణం ప్రభుత్వం ఈ విషయంలో ఎంక్వయిరీ చేయించాలి మాకు వచ్చిన సమాచారాన్ని బట్టి ఈ నరేంద్రనాథ్ అనే ఆయన, మన ఎం ఎల్ ఎ శ్రీమతి ఎర్నేని సీతాదేవి భర్త అంటున్నారు ఈ విషయంలో మీరు ఎంక్వయిరీ జరిపించి సభకు తెలియ జేయాల్సిన బాధ్యత ఉందని మీద్వారా రెవిన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను I request through you, the Minister for Revenue to give reply if he has any information on the spot. We will be very happy if you are going to take any action on this issue.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - నేను నోట్ చేసుకొన్నాను యాక్షన్ తీసుకొంటాను

శ్రీ యు నారాయణరావు (మునుగోడు) - అధ్యక్షా, నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గంలో కొదాటక్ష్ గ్రామంలో నాలుగు రోజుల క్రితం రాత్రి ఒంటిగంట సమయంలో మరిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సుధాకర్ నాయకత్వంలో 15మంది పోలీసులు మా పార్టీ కార్యకర్త అయిన శ్రీరాములు ఇంటిపై దాడి చేశారు ఇంటిలో నిద్రిస్తున్న ఆడవారిని చితకబాది రాములుని, ఆయన కుమారులు మహేంద్రని, భాస్కర్‌ని నడి బజారులో చితకగొట్టారు అలాగే మా పార్టీ కార్యదర్శి శ్రీ లక్ష్మయ్య ఇంటిపైన దాడిచేసి ఆయనని కొట్టి అందరినీ పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్లారు ఇప్పటికి వారు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదు వారిని వదిలి పెట్టలేదు అవినీతికి అలవాటుపడ్డ ఆ ఎస్ ఐ అక్కడి భూస్వాములకు అండగా ఉండి, ముఖ్యంగా కాంగ్రెస్‌వారితో చేతులు కలిపి, విపరీత మైన దౌర్జన్యాలు చేస్తున్నాడు ఆ అరెస్టు చేసిన వ్యక్తులు ఏమైనారో తెలియడం లేదు ప్రజలంతా ఆందోళన పడుతున్నారు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు భాస్కర్, మహేందర్, చాకలి లక్ష్మయ్యలనే వెంటనే నిర్బంధం నుంచి బయటకు పంపించాలి వారికి రక్షణ కల్పించాలి పోలీసులు ఎవరైతే స్వైరవిహారం చేశారో వారిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి ఇంద్రారెడ్డి - నోట్ చేసుకొన్నాను సర్

శ్రీ జె రంగారెడ్డి (మిర్యాలగూడ) - అధ్యక్షా, నల్గొండ జిల్లా వెనుకబడిన జిల్లా అని చెప్పి కేంద్రప్రభుత్వం నిధులతో 1976లో నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు మిర్యాలగూడా దగ్గరలో అమృతనగర్‌లో కోట్ల రూపాయలతో ఒక ఫ్యాక్టరీని స్థాపించారు కానీ, అక్కడ ఉన్న రైతులకు కావలసిన ప్రోత్సాహాన్ని, నీటిని, అప్పులను మంజూరు చేయించడానికి

గానీ అక్కడ ఉన్న యాజమాన్యం తగినంత శ్రద్ధ వహించ లేదు ఆ కారణంగా ఫ్యాక్టరీ నష్టాలలోకి పోయినది ప్రభుత్వం రెండు సంవత్సరాలపాటు లే ఆఫ్ ప్రకటించినది దానితో కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది ఆ తరువాత లే ఆఫ్ ఎత్తివేసి ఫ్యాక్టరీని సంవత్సరం నడిపించారు ఈ సంవత్సరం నడిపించిన కారణంగా రికవరీ 9 25 శాతం వచ్చింది ఈ పరిస్థితులలో ఫ్యాక్టరీని ప్రయివేటు పరంచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న దని పత్రికలలో ప్రకటనలు వస్తున్నాయి మొత్తం నల్గొండ జిల్లాలో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమ ఇది దీనిని ప్రయివేటు పరం చేయవద్దని ఆ జిల్లా రైతాంగం, కార్మికులు కోరుకుంటూ ముఖ్యమంత్రిగార్కి, మంత్రిగార్కి మెమోరాండాలు సమర్పించాము వారు అలాంటిది ఏమీ లేదని అన్నారు అసలు ప్రయివేటు వారికి ఇచ్చే ఆలోచన ఉందా ? లేదా? అన్నది స్పష్టంగా మంత్రిగారు మీద్వారా తెలియజేయాలని కోరుతున్నాను ఎందుకంటే మా జిల్లా ప్రజలు ప్రయివేటు పరం చేయవద్దని కోరుకుంటున్నారు

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి – నోట్ చేసుకొన్నాం సార్

10 20 శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, మన జంటనగరాలలో పోలీసుల ప్రవర్తన
ఉ గురించి చెపుతున్నాను ఇందులో గౌరవమంత్రి ఇంద్రారెడ్డిగారు కూడా వున్నారు మనం నిన్నపేపర్లో చూశాము హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నటువంటి ఒక మహిళా అడ్వకేట్ వాసంతి, ఈ మధ్యనే పదవి విరమణ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ భగీరథరావు గురించి అయితే వీరిద్దరి మధ్యవున్న తగాదా గురించి పేపర్లో వచ్చింది దాన్ని గూర్చి హైకోర్టులో కూడా రెజల్యూషన్ పాస్ చేసుకున్నారు అయితే ఆ వాసంతి గురించిగాన్నీ, భగీరథరావుగురించి గానీ వారి క్యారెక్టర్ గురించీ, గుణగణాలను గురించి నేను మాట్లాడను అది అసందర్భం అయితే ఈ సంఘటన గురించి బార్ అసోసియేషన్, అడ్వకేట్స్ కమ్యూనిటీ వారంతా చాలా బాధపడుతున్నారు కానీ ఇందులో మూడు నిజాలున్నాయి ఈ వాసంతి అడ్వకేట్‌గా హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నది ప్రాక్టీసు బాగుంది ఒక హెబియస్ కార్పస్ పిటిషనుపై కొంతమందిని నల్లకుంట పోలీసుస్టేషనులో అక్రమంగా నిర్బంధించినట్లు పిటిషను వుంది దానిమీద హైకోర్టులో కేసు దాఖలు చేసిన తరువాత ఈ పోలీసులు ఎన్నోసార్లు ఆమె వద్దకు వెళ్లి ఆ కేసును ఉపసంహరించుకోవలసిందిగాను, తాము గౌరవనీయ హోమ్‌మంత్రిగారి తరఫున వచ్చినట్లు చెప్పారు ఆమె కేసు ఉపసంహరణకు ఒప్పుకోక పోవడంతో ఆమెను వ్యభిచారం నేరం క్రింద అరెస్టుచేసి, నిస్సహాయురాలైన ఆమెను కోర్టులో ప్రొడ్యూస్ చేయడం, ఆమెకు పనిష్మెంట్ యివ్వడం జరిగింది వ్యక్తిగతంగా ఆమె ఎలాంటిది అయినప్పటికీ, ఆమె శీలం లేనిదైనా ఏదైనా మన శాసన సభ్యులందరూ బాధ పడవలసింది ఏమీ లేదు Let her face the music అయితే ఈ అరెస్టు చేసిన పద్ధతి ఎలాగుందో చూడండి ఆయన తన రిక్విజిషనులో అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ పోలీసుకు యిలా వ్రాసిచ్చారు నాకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోన్ చేశారు ఆయన ఫోన్‌చేసి ఆమె వ్యభిచారం చేస్తున్నదని చెప్పడంవల్ల మనం పోయి అరెస్టు చేయవలసి వుంది కాబట్టి వెంటనే అరెస్టు వారెంటు సర్చ్‌వారెంటు యివ్వమని అడగడం జరిగింది అంటే ఇందులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పేరు రావడమూ, లేడీ అడ్వకేట్ పేరురావడమూ, అంతేకాకుండా మహిళా న్యాయవాది వద్ద పోలీసుల మీద హెబియస్ కార్పస్ ఫైల్ చేసిన రికార్డులు వున్నప్పటికీ, ఆ అసిస్టెంట్ కమీషనర్ రెయిడ్ కోసం

పోలీసులను పంపించి ఆమెను అరెస్టు చేయించడం ఇదంతా నాటకీయంగా జరిగింది ఇదంతా సినిమాలో జరిగినట్లు జరిగింది ఆమె క్యారెక్టరు ఎలా వున్నా, ఏమైనా పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడం చూస్తే On the face of it, it looks to be a stage managed drama. కనుక నల్లకుంట సి ఐ మీద యస్ ఐ మీద వెంటనే ఖచ్చితమైన చర్యలు తీసుకోవల్సిందిగా మనవిచేస్తున్నాను ఈ పోలీసులు హెబియస్ కార్పస్ అంటూ, ఎం ఎల్ ఏ లను, డాక్టర్లనూ అందరినీ కూడ అడ్వాంటేజ్ తీసుకుని కోర్టులకు ఈడ్చి బజారుపాలు చేస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదు గౌరవమంత్రిగారు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను

Mr. Speaker:- He has noted down all the points. I am not permitting anything

Sri Ch. Vidyasagara Rao:- Sir, I am not attributing anything to the Hon'ble Home Minister but they are misuing the name of the Hon'ble Home Minister.

శ్రీ పి ఇంద్రారెడ్డి - వాసంతి న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నది ఆమె హైకోర్టులో పనిచేస్తున్నది అది వాస్తవం ఈ వాసంతికీ, భాగీరధరావుకు మధ్య వున్నటు వంటి సంబంధాలు విద్యాసాగరరావుగారికి బాగా తెలుసు దాని గూర్చి నేను మాట్లాడను విద్యాసాగరరావుగారూ క్షమించండి ఈ న్యాయవాదులు ఇద్దరూ న్యాయవాద వృత్తిని బజారుపాలు చేసిన విషయం అందరికీ తెలిసిందే ఈ విషయమై మొత్తం ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ అసోసియేషన్‌వారు, బార్ కౌన్సిల్‌వారు చాలా తీవ్రమైన విచారం వ్యక్తం చేశారు ఈ సంఘటనలో వాసంతిక్షీ, భగీరధరావుకూ మధ్యగల సంబంధాలు తెగిపోయినందున ఆమెపై భగీరధరావు నల్లకుంట పోలీసు స్టేషనులో కంప్లైంటు చేశారు అక్కడికి ఫోన్ చేసి ఆమె యింటిలో వ్యభిచారం జరుగుతున్నదని తెలిపారు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోలీసులకు చెప్పడం వల్ల వెంటనే ఆమె ఇంటిపై దాడిచేయడం, అక్కడ కొందరు ఆ విషయంలో పట్టుబడడం జరిగింది వెంటనే ఆమెను ఆ కేసుకు సంబంధించి కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగింది అయితే ఆమె తన వద్ద వున్న హెబియస్ కార్పస్ కేసు విరమింపచేసుకోమని వారు కోరినట్లు, ఆమె అందుకు ఒప్పుకోకపోవడంతో, కక్షగట్టి ఆమెపై ఈ కేసు పెట్టడం జరిగిందని ఆమె అన్నారు ఆమె రిప్రజెంటేషను యిచ్చారు నన్ను కలిశారు నేనప్పుడు, చెల్లమ్మా నీకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని చెప్పాను కానీ నీవు మాత్రం న్యాయవాది వృత్తికి -

(అంతరాయం)

అప్పుడు నేను ఆ విషయమై భగీరధరావుపై విచారణ జరిపించి చర్య తీసుకుంటామనీ చెప్పాను న్యాయవాది వృత్తిలో వున్న వారిపై ఆ వృత్తికి కూడా గౌరవం ఈయకుండా పోలీసు కంప్లైంటు చేయడం గూర్చి వారిపై చర్య తీసుకోవలసిందిగా లా సెక్రటరీకి, హోం సెక్రటరీగారికి ఆదేశాలు యివ్వడం జరిగింది వారన్నట్లు నా పేరు వాడుకోవడం

వాస్తవం కాదు ఆమె తెలివిగా ఏదో మినిస్టరుగారిప్పైనా, ఎం ఎల్ ఏ గారిప్పైన చెప్పి ఆ సంఘటన నుంచి తప్పించుకోవడానికి చేసిన ప్రయత్నం ఇది జరిగిన విషయాలను గూర్చి న్యాయాన్యాయాలను విచారణ జరిపిద్దాము ఇందులో పోలీసులు ఎక్కువగా యాక్ట చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب آپ کے ذریعہ آٹوگرافی منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ فلم بمبئی کے تعلق سے ہماری نمائندگی پر ہانریبل چیف منسٹر صاحب نے اس فلم پر پابندی لگادی تھی۔ اسکے خلاف ڈسٹری بیوٹر اور اونر دونوں ملکر ہائی کورٹ سے رجوع ہوئے تھے۔ کل کے نیوز پیپر میں آیا کہ پابندی کو ختم کر دیا گیا ہے اسمیں کے تین سین کو نکال دیا گیا ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ اسمیں ابھی بھی بہت سارے سین قابل اعتراض ہیں۔ اگر یہ فلم دوبارہ دیکھائی جائیگی تو بہت گڑبڑی ہوگی۔ بمبئی میں گڑبڑی ہورہی ہے سارے ہندوستان میں اس فلم کے تعلق سے بہت گڑبڑی ہورہی ہے۔ اسمیں جو سین ہیں اسمیں مسلمانوں کی دل آزاری کیگئی ہے۔ اس فلم میں ایک مسلم عورت کی بے حرمتی کیگئی۔ میں وزیر آٹوگرافی سے درخواست کرتا ہوں کہ وہ فوری ہائیکورٹ کے خلاف اپیل میں جائیں۔ اس سے مسلمانوں کے جذبات مجروح ہورہے ہیں۔ آپ فوری اقدام کریں۔ حیدرآباد شہر میں سکون برقرار نہیں رہیگا۔ اسکی وجہ سے بہت گڑبڑی کا اندیشہ ہے۔ میں منسٹر صاحب سے چاہونگا کہ اس تعلق سے فوری جواب دیں کہ کیا آپ اس فیصلے کے خلاف اپیل میں جانے والے ہیں یا نہیں۔

شری بشیر الدین بابوخان :۔ فلم بمبئی کے فیصلہ کی کاپی ابھی گورنمنٹ کو وصول نہیں ہوئی ہے۔ گورنمنٹ ساری چیزوں پر غور کرتے ہوئے فیصلہ کریگی۔

10.30 ఉ | శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ – అధ్యక్షా, జడ్జిమెంటు రాకుండా కమిటీ ఎట్లా వేసినారు

Mr. Speaker:- You cannot demand answer from the Government.

Sri Asaduddin Owaisi:- Sir, on a previous occasion you have given a ruling that there should not be any repetition especially during Zero Hour. One point is that the Hon'ble Commissioner of Police has categorically told me that...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ – అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి జడ్జిమెంటు రాకుండా కమిటీ ఎట్లా వేసినారు?

Mr. Speaker:- This is Zero Hour. You cannot demand like this. Take your seat. Do not ir... rupt the House. I cannot allow.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - అధ్య... ఎరు మా రెస్క్యూకి రండి

Mr. Speaker:- Please take your seat. You come in another form. Now, I cannot allow.

Sri Asaduddin Owaisi:- Sir, the Commissioner of Police of the City has told me that they are going to appeal well before the ban was imposed. Coming to Zero Hour..

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ -అధ్యక్షా, జడ్జిమెంటురాలేదు కమిటీ ఎలావేసినారు?

Mr. Speaker:- Sir, you are a Senior Member. You know the Zero Hour. I cannot allow. Please take your seat. If you want to discuss the issue you come in another form. Please take your seat. The Minister has given some reply. You cannot interrupt. (Interruptions)

Mr. Amanullah Khan, this is not good. I cannot give you mike. I cannot permit you. Obey my instructions. This is Zero Hour. If you want to discuss, you come in another form.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - ***

Mr. Speaker:- Nothing will go on record as per my instructions.

Sri Asaduddin Owaisi:- Sir, he is interrupting. How can I go on? The point is before the ban was imposed the Commissioner of Police told me that he is going to appeal. I very much welcome the decision of the High Court.

(Interruptions)

Sir, after all he does not know the rules. Every Member should approach you and address you only. You tell him that. You educate him about the rules. You send him to the Rajaji Institution. Sir, coming to the point, I very much welcome

*** Expunged as ordered by the Chair.

the decision of the High Court. The previous Government has passed a G.O. giving the Muslims the same status as that of B.Cs

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రండి

Mr. Speaker:- You are a senior member. You know the rules.

Sri Asaduddin Owaisi:- Sir, what I want to know is that the Court in its judgement has said that...

Mr. Speaker:- Do not discuss about the judgement.

Sri Asaduddin Owaisi:- Sir, this is important issue. I want to know what are the contents in the G.O.

(Interruptions)

Mr. Speaker:- You cannot demand answers from the Ministers during the Zero Hour. I cannot allow. Please take your seat.

(Interruptions)

do not waste the time of the House. I cannot allow you even a second. owaisi, you speak.

Sri Asaduddin Owaisi:- Sir, you cannot control the Member. How can I say?

(Interruptions)

Mr. Speaker:- I cannot allow. I stick to the rules and procedure.

Sri Mohd. Amanullah Khan:- Sir, Come to my rescue.

Mr. Speaker:- I cannot come to your rescue in such a bad way. I cannot come to the rescue of the Members if they behave in this way.

Sri Asaduddin Owaisi:- Sir, this is belligerent attitude of the Member.

Mr. Speaker:- No, I am going to Petitions.

Sri Asadding Owaisi:- Sir, that judgement says that Muslims should be given the same status as that of B.Cs. If the Backward Classes Commission wants implementation of their recommendations, the Commission has to tell the Government to include the Muslims in the G.O. Moreover, I do not know whether the High Court has said that Muslims should be given the facilities enjoyed by the BCs with regard to admission to educational institutions. I request the Government to lay down the proposals. We do not want the fourth recommendations of Lateef, Chief Marshal to be imposed.

శ్రీ పి పురుషోత్తమరావు (సిరిపూర్) – అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో ఆదిలాబాదు జిల్లాలో తునికి ఆకు సేకరణ ధర పెంచాలని ఆందోళన చేస్తున్నారు. ఇందులో హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారి కందరికి ఉపాధి కల్పించేది బీడీ ఆకులు సేకరణ మా జిల్లాలో 75 పైసలు ఉన్నది, ఖమ్మం జిల్లాలో 80 పైసలు ఉన్నది ఈ వ్యత్యాసాన్ని గమనించాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు 1–25 పైసలు కావాలని ఆందోలన ఉధృతం చేస్తున్నారు ఫారెస్టు మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వచ్చే సీజన్‌నాటికి నెల, నెల పదిహేను రోజుల లోపల ఈ సీజన్ ప్రారంభం అవుతుంది 100 ఆకుల కట్ట ధర 125 పైసలకు పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ జి రామమోహన్(గన్నవరం).– అధ్యక్షా, గన్నవరం నియోజకవర్గంలో బ్యాకెన్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 35 మంది వర్కర్సు 18 సంవత్సరాలుగా అన్యాయానికి గురి అవుతున్నారు 1989లో ఆ నాటి ప్రభుత్వం 35 మందిని రెగ్యులరైజ్ చేయమని ఉత్తర్వులు ఇస్తే ఆ ఉత్తర్వులను కార్పొరేషన్‌వారు ఖాతరు చేయలేదు. ఈనాటి వరకు వారు కంటిన్‌జంటు వర్కరుగా పనిచేయడం జరుగుతున్నది. మీద్వారా పశు సంవర్ధక శాఖామాత్యులను కోరుతున్నాను వాళ్ళను రెగ్యులరైజ్ చేయాలని వాళ్ళ కుటుంబాలను ఆకలి బాధనుంచి కాపాడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Sri Ch. Vidyasagara Rao:- Sir, my petition is for the breach of privilege of the House.

Mr. Speaker:- I have seen your breach of privilege notice. I am examining it. I will call for the Explanation.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, 7వ తారీఖునాడు శాసన సభాపతి హౌస్ ఎడ్జర్న్ చేసేటప్పుడు చాలా స్పష్టంగా సోమవారంనాటికి వాయిదా పడిందని చెప్పినారు. 7వ తారీఖునాడు అసెంబ్లీ రెవ్యూలో చాలా స్పష్టంగా మంగళవారం నాటికి వాయిదాపడిందని చెప్పడం జరిగింది ముఖ్యమంత్రిగారు కాని మంత్రులు కాని హౌస్‌కి చాలామంది రాలేదు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్.- టి వి రెవ్యూ నేను కూడా చూశాను సోమవారానికి బదులు మంగళవారం అని చదివారు దానివల్ల నాకు చాలా ఫోను కాల్సు వచ్చినాయి అసలు అసెంబ్లీ సోమవారం ఉందా లేదా అని నా నోటీసుకు వచ్చింది I am examining it. I will call for the explanation from the concerned.

శ్రీ కె గిట్టినాయుడు - అధ్యక్షా, 1991-94 సంవత్సరాలకు సంబంధించి గిరిజన సహకార సంస్థకు సుమారుగా 25 కోట్ల రూపాయలు లాస్ వచ్చింది దానిమీద ముఖ్యమంత్రిగారికి రిపోర్టు చేసినాము. ఐఎఫ్ఎడి ధరల స్థిరీకరణవ నిధి క్రింద 4 కోట్ల రూపాయలు, ఐఎఫ్ఎడి షేరు గ్రాంటు క్రింద 6 కోట్ల రూపాయలు ఐటిడిఎ నుంచి పొందిన రుణం 4 కోట్ల రూపాయలు, ఆర్ఎడిపి నుంచి రుణాలు 3 75 లక్షల రూపాయలు ఎపిసిఒ నుంచి పొందిన రుణం 4 కోట్ల రూపాయలు 1989-90 సంవత్సరానికి 5 50 లక్షల రూపాయలు నికరలాభం పెరసి 25 50 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. ఈ నష్టానికి కారకులు జి సి సి ఎం డి గారు వారి మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను

## అర్జీల సమర్పణ

10.40 ఉ. Mohd. Amanullah Khan:- Through yo, to the Hon'ble Minister for Secondary Education. The Tenth Class Examinations which were cancelled earlier, would be held from 11th May, 11th May is Bakrid Eve day. బక్రీద్ పండుగ వుంది కాబట్టి, 11వ తేదీ, 12వ తేదీన వ్రాసేటటువంటి పరీక్షలను వేరే డేట్‌కు మార్చాలని మనవిచేస్తున్నాను బక్రీద్ డే రోజున పరీక్షలు పెట్టడం బాగా లేదు సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి అప్లికేషన్ పంపిస్తున్నాను

(అప్లికేషన్ పంపినారు )

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - హైదరాబాదులోని డి బి ఆర్ మిల్లును 1989లో మూసివేశారు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మూసివేశారు మిల్లులో 3,500 మంది కార్మికులు పని మానివేశారు వాళ్ళందరూ బజార్లపాలయ్యారు 11 సంవత్సరాలనుండి వాళ్ళు పోరాటము చేస్తున్నారు 5 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని అన్నారు అవి కూడా ఇవ్వలేదు కోట్లాది ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి కొంతమంది స్వార్థపరులు ఈ పనిని చేస్తున్నారు కనుక, ప్రభుత్వము ముందుకు వచ్చి, కార్మికులకు ఉపాధి కల్పించాలని, ఆ ఫ్యాక్టరీని ఓపెన్ చేయించాలని కోరుతున్నాను

(స్పీకర్‌గారికి పిటిషన్ అందజేశారు )

శ్రీ డి చినమల్లయ్య - అధ్యక్షా, గత ప్రభుత్వ హయాములో కరువు వున్న ఏరియా అయినటువంటి, చిగురుమామిడి మండలంను ఎల్కుర్తి నియోజకవర్గమును, కరువుగా ప్రకటించలేదు అందువల్ల, అక్కడకు కరువు పనులు రాకుండా, కరువు

కార్యక్రమాలు రాకుండా పోయాయి విపరీతంగా పన్నులు వసూలుచేస్తున్నారు రైతులకు అన్యాయం జరుగుచున్నది. డార్క్ ఏరియాగా ప్రకటించారు అందువల్ల, కనీసం దళితులకు సామూహిక బావులు రాలేదు అక్కడ ఎక్కువగా బావుల క్రిందనే వ్యవసాయం సాగుచున్నది సి ఐ వెల్స్ రావడం లేదు దయచేసి, డార్క్ ఏరియాగా ప్రకటించిన దాన్ని రద్దు చేయమని కోరుతూ, ఈ ఏరియాను కరువుగా గుర్తించాలని కోరుతూ, ప్రత్యేకంగా ఈ రెప్రజెంటేషన్ని అందజేస్తున్నాను

(స్పీకర్‌గారికి రెప్రజెంటేషన్ అందజేశారు)

మిస్టర్ స్పీకర్ – ఇంకేమైనా పిటీషన్స్ వున్నాయా?

శ్రీ జీ. దేముడు (చింతపల్లి) – అధ్యక్షా, ఏజెన్సీ ఏరియాలోగల ఉద్యోగాలను గిరిజనులకే ఇవ్వాలనే నిబంధనలున్నాయి విశాఖపట్టణంలోని చింతపల్లిలో ఒక సర్వే ప్రత్యేకవిభాగము అధికారి ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు లేకుండా 26 మందిని అటెండర్లుగా నియమించడం జరిగింది ఒక నెల దాటకముందే వారికి ప్రమోషన్ ఇచ్చి, యింకో ప్రాంతానికి తరలించారు వాళ్ళంతా కాకినాడకు చెందినవాళ్ళు భవిష్యత్తులో ఇటువంటి అన్యాయము గిరిజనులకు జరుగకుండా, వుండాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అన్ని పార్టీలకు చెందిన ట్రయిబల్ ఎం ఎల్ ఎ ల సంతకాలతో రెప్రజెంటేషన్ ఇస్తున్నాను ఈ విషయమై తగు చర్యలు తీసుకోవలెనని గిరిజనులకు తగు న్యాయము చేస్తారని ఆశిస్తున్నాను

(స్పీకర్‌గారికి రెప్రజెంటేషన్ అందజేశారు )

శ్రీ ఎం శశిధరరెడ్డి (సనత్‌నగర్) – అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా పనిచేసిన చినమల్లారెడ్డి షాలిగురరామ్ మండల్‌కమిటీ వైస్ ప్రెసిడెంటుగా కూడా పనిచేస్తున్నారు ఫిబ్రవరి 10వ తేదీ రాత్రి 8 30 గంటలకు ఆయన తన స్వంత గ్రామమైన ఉల్కూరు నుండి బయలుదేదరి, ఆ తరువాత ఆయన కనిపించకుండా పోయారు దానిపై లోకల్ పోలీసులు సరియైన దర్యాప్తు జరపలేదని, ఆయన సతీమణి హోం మినిస్టరుగారికి ఒక రెప్రజెంటేషన్ చేసుకొన్నారు ఎక్స్ ఎం పి బి.ఎన్.రెడ్డిగారు కూడా రిప్రజెంట్ చేశారు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలియజేశారు. కాంగ్రెసు సర్పంచిగా ఆయన 1987లో పోటీచేసి సి పి ఎం క్యాండిడేట్‌తో ఒక ఓటు తేడాతో ఓడిపోయారు ఆ ఓడిపోయిన చినమల్లారెడ్డిగారి కుటుంబ సభ్యులు భార్యా, బిడ్డలు ఎంతో ఆవేదన చెందుతున్నారు కనీసము ఆయన బ్రతికి వున్నారా లేదా అనే విషయం తెలియడం లేదు. ఆయన రాజ్‌ధూత్ మోటార్ స్కైకిల్ నెం ఎ ఎ.ఎల్.5859 మీద బయల్దేరినారు ఇప్పటివరకు ఆయన వేర్‌ఎబౌట్స్ ఏమీ తెలియనందువల్ల, తమరు ఈ విషయమై సి బి సి ఐ డి చే ఎంక్వయిరీ చేయించుటకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ, ఈ పిటీషన్‌ను సమర్పిస్తున్నాను

(స్పీకర్‌గారికి పిటీషన్ సమర్పించారు )

## రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: జహీరాబాద్‌లోని నిజాంచక్కెర కర్మాగారంలో రు. 13 కోట్ల దురుపయోగమైన విషయాన్ని గూర్చి.

శ్రీ ఎ. చంద్రశేఖర్(వికారాబాద్ – అధ్యక్షా, జహీరాబాదు సమీపంలో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ప్రతిరోజు 1250 టన్నుల చెరకు గానుగాడే క్షమత గలదు అయితే దాని క్షమతను 1250 టన్నుల నుండి 2500 టన్నులకు పెంచాలని 1989 సంవత్సరంలో సుమారు రు. 20 కోట్ల రూపాయలు శాంక్షన్ తీసుకొని, 4 సంవత్సరాలు దాన్ని రిపేర్ చేసిన తరువాత, అప్పుడున్న 1250 టన్నుల క్షమత, రోజుకు వెయ్యి టన్నుల క్షమతకు దిగిపోయింది ఏదయితే 15 కోట్లు ఖర్చు పెట్టి నాశిరకము యంత్రాన్ని కొని, అనవసరమైన ఖర్చుపెట్టి తీసుకొని వచ్చారో, ఆ యంత్రము ఈనాడు మొదట వున్న క్షమత కన్నా పూర్తిగా తగ్గిపోయింది ఈ రోజు ఆ ఫ్యాక్టరిపై ఆధారపడిన వేలాది రైతులు పూర్తిగా వారి జీవనాధారము కోల్పోయారు 15 కోట్ల రూపాయలు పూర్తిగా మిస్‌యూజ్ చేశారు. కాబట్టి, దానిమీద హౌస్‌కమిటీని వేసి సమగ్రమైన విచారణ జరిపించాలని చక్కెర శాఖామాత్యులను కోరుతున్నాను ముఖ్యమంత్రిగారికి దీనిపై ఇది వరకే పిటీషన్ ఇచ్చాను. దీనిపైహౌస్‌కమిటీని వేసి సమగ్ర విచారణ చేసి రైతులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి – అధ్యక్షా, 1972–73 కాలములో, జహీరాబాదు సమీపములో నిజాం షుగర్ ఫ్యాక్టరీ బ్రాంచిని ఓపెన్ చేశారు 1250 టన్నుల ఉత్పత్తి క్షమత వున్న పాత యంత్రాన్ని చక్కెర్‌నగర్ నుండి తీసుకొని వచ్చారు 1979–80లో దాని కెపాసిటీ పెంచారు. తరువాత దాన్ని మార్పు చేయటానికి ఈ మధ్యనే, దాని కెపాసిటీ 1250 టన్నుల నుండి 2500 టన్నులకు పెంచి ఆధునికీకరణ చేయటానికి కేంద్రప్రభుత్వ అనుమతి తీసుకొన్నారు. అప్పటి నుండి వాళ్లకు మంచి అవకాశము దొరికింది ఏమిటంటే, డబ్బు దుర్వినియోగము చేయటానికి, దుబారా చేయటానికి అపహరించుటకు మంచి అవకాశము దొరికింది ఈ మధ్యలో 15 కోట్లు విలువచేసే పరికరాలు తీసుకొన్నారు భవన నిర్మాణాలు, సివిల్ వర్క్సుమీద కోటి రూపాయలు ఖర్చు చేశారు యంత్రాలకు 11 కోట్ల 52 లక్షలు ఖర్చుచేశారు ప్రి ఆపరేటివ్స్ వాటిక్రింద 2 కోట్ల 43 లక్షలు ఖర్చు చేశారు ఈ విధంగా అనవసరమైన ఖర్చులు చేశారు ఇవి మనము చూస్తున్నాము తీసుకొన్న ఈ యంత్రము పనిచేయడం లేదు సుమారు 1994–95లో ఆ ఫ్యాక్టరీనే పనిచేయలేదు ఈ యంత్రాలను ఎవరి దగ్గర తీసుకొన్నారు? అనేది మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా లేదు. దీనిని ఏ ఫ్యాక్టరీ నుండి కొన్నారో మీరు గమనించవలసిన బాధ్యత ఉంది. సివిల్ వర్క్సు వాటి విషయంలో అవినీతి పూర్తిగా పేరుకుపోయినట్లు కనిపిస్తున్నది ప్లాంట్ పని చేయటం లేదు. రైతులు లక్షలాది ఎకరాలలో చెరకు వేశారు చెరకు ఉత్పత్తి చేశారు ఈ చెరకు ఆడటానికి, ఈనాడు ఇక్కడ, ఏ అవకాశాలు లేనందున బీదరుకు పోతున్నది ఈ ఫ్యాక్టరీపై ఆధారపడిన రైతులకు ఈనాడు ఎంత నష్టము జరిగిందో అంచనా వేయ వలసిందిగా నేను డిమాండు చేస్తున్నాను వాళ్లకు నష్టపరిహారము చెల్లించవలసిన బాధ్యత

ఈ ప్రభుత్వంపై వుందని మనవిచేస్తున్నాను ఈ ఫ్యాక్టరీ విషయంలో ఎక్కువ అవినీతి కూరుకొన్నది ఎవరు ఇందులో ఇన్వాల్వు అయ్యారు? ఎవరు ఈ యంత్రాలను తీసుకొని వచ్చారు? ఎక్కడ కొన్నారు? తీసుకొని వచ్చిన యంత్రాలు పనిచేయటం లేదు వీటన్నిటి మీద సమగ్ర విచారణ జరుపవలెనంటే హౌస్‌కమిటీని వేయడం ఎంతయినా అవసరమని మనవి చేస్తున్నాను అంతేకాకుండా, ఈ యంత్రాలను బోగస్ ఫ్యాక్టరీ నుండి తీసుకున్నట్లు తెలుస్తున్నది దీనికి ఎవరు బాధ్యులో తెలుసుకొనుటకు హౌస్‌కమిటీని వేయవలసిందిగా నేను డిమాండు చేస్తున్నాను మంత్రిగారి సమాధానంలో "It is only due to mechanical problems that the Unit could not achieve expanded capacity so far" అని అన్నారు ఇంతకన్నా ఘోరం ఏముంటుంది అధ్యక్షా? ఇంత డబ్బును దుర్వినియోగం చేశారు కాబట్టి దీనిపై విచారణ జరపడానికి హౌస్ కమిటీని ఏర్పాటుచేయడానికి అంగీకరించాలని నేను డిమాండ్ చేస్తున్నాను | 10 50 ఉ

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ జహీరాబాద్‌లో 1972లో స్థాపించబడింది దానికి సుమారు 1250 టన్నుల గానుగ ఆడే సామర్థ్యం ఉంది మొదట అది బాగానే నడుస్తుండేది 1989లో దానిని రీమోడలింగ్ చేసి 2500 టన్నుల కెపాసిటీకి పెంచడం జరిగింది దాని కెపాసిటీని 2500 టన్నులకు పెంచిన తరువాత కొద్దికాలం బాగానే నడిచింది రీమోడలింగ్ చేయాలని కొత్త మిషనరీని కూడా తీసుకురావడం జరిగింది అయితే ఆ ఫ్యాక్టరీ రోజురోజుకీ నష్టాలలోకి వచ్చినందువల్ల అక్కడి రైతులకు ఇబ్బందులు రావడమే కాకుండా కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఏర్పడింది ఇదే కాకుండా వికారాబాదులో కూడా ఒక చక్కెర ఫ్యాక్టరీ ఉంది అక్కడి యజమాని రైతులనుంచి చెరకు తీసుకోను అని అనడంవల్ల రైతులు ఎంతో ఇబ్బందులకు గురి అయ్యారు ఈ విషయం మంత్రిగారికి తెలుసో, లేదో, వికారాబాద్‌లోని రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు జహీరాబాద్‌లోని ఇండస్ట్రీనే కాదు అనేక చోట్ల వున్న షుగర్ ఇండస్ట్రీస్‌వారు రైతులను డామినేట్ చేస్తూ రైతులను ఇబ్బందిపెట్టడం జరుగుతోంది కార్మికులను ఇబ్బందిపెట్టడం జరుగుతోంది అక్కడి కార్మికులనుంచి పి ఎఫ్ గానీ, ఇతర ఫండ్స్‌కు గానీ డబ్బు కట్ చేయడం లేదు చెరకు ఇచ్చిన రైతులకు కూడా డబ్బు చెల్లించడం లేదు జహీరాబాద్‌లో వున్న ఫ్యాక్టరీవారు రైతులకు బాగా డబ్బు బాకీ వున్నారు అక్కడి కార్మికులకు కూడా ఇబ్బంది అవుతోంది అక్కడ 13 కోట్ల రూపాయలు దుర్వినియోగం కావడమే కాకుండా ఇండస్ట్రీకి నష్టం వచ్చింది అందువల్ల రైతులకూ, కార్మికులకూ నష్టం జరగకుండా చూడాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను

చక్కెర, వాణిజ్య ఎగుమతుల శాఖామంత్రి (శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి) - (1) అధ్యక్షా, నిజాం షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన జహీరాబాద్ చక్కెర యూనిటును రోజుకు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము జహీరాబాద్‌లోని నిజాం చక్కెర కర్మాగారంలో రు 13 కోట్లు దురుపయోగమైన విషయాన్ని గూర్చి

1250 టన్నుల గానుగాడే స్థాపిత సామర్థ్యంతో 1972-73 కాలంలో ప్రారంభించడమయింది షక్కర్ నగర్‌లోని కంపెనీ ఫ్యాక్టరీ I నుండి కొన్ని పాత పరికరాలను తరలించడంద్వారా 1979-80/1980-81లో గానుగాడే రేటును రోజుకు 2000 టన్నుల సామర్థ్యానికి పెంచడమయింది

(2) జహీరాబాదు చక్కెర ఫ్యాక్టరీని రోజుకు 2,500 టన్నులు గానేగాడే సామర్థ్యం మేరకు ఆధునికీకరించడం/విస్తరించడంకోసం కంపెనీ 20 3 1989 తేదీన కేంద్రప్రభుత్వం నుండి అంగీకార పత్రాన్ని పొందింది

(3) ఈ యూనిటులోని ప్లాంటు, యంత్రాలు బాగా పాతపడిపోయిన కారణంగాను చెరుకు దిగుబడి అధికంగావున్న కాలంలో లభించే ఆ చెరకును గానుగాడించేందుకు వీలుగాను, చాలావరకు కొత్తయంత్రాలను ఉంచాల్సిన అవసరం ఉంది అందుకోసం ప్లాంటు సామర్థ్యాన్ని రోజుకు 2500 టన్నులు గానుగాడేందుకు వీలుగా ఆధునికీకరించి, విస్తరించడానికి కంపెనీ ప్రణాళికను తయారుచేసింది విస్తరణ పథకం మీద కంపెనీ ఈ క్రింద పేర్కొన్నట్లుగా రూ 1500 లక్షల మొత్తాన్ని ఖర్చు చేసింది

| | రూ లక్షలలో |
|---|---|
| భవనాలు, సివిలు పనులు | 105 |
| ప్లాంటు, యంత్రాలు | 1152 |
| ప్రీ ఆపరేటివ్ ఖర్చులు | 243 |
| | 1500 |

(4) 1993-94 కాలంలోనే విస్తరణ పనులు పూర్తయినప్పటికిని, 1994, జనవరిలో జరిగిన కార్మికుల సమ్మెమూలంగా, సమ్మెకాలంలోనూ సమ్మె తరువాత కూడా రైతులు చెరకును ఇతరత్రా తరలించినందువల్లనూ, నిర్వహణ పరీక్షలు పూర్తికానందువల్లనూ, యూనిటు రోజుకు 2500 టన్నులు గానుగాడే నిర్ధారిత సామర్థ్యాన్ని సాధించలేకపోయింది

(5) ఈ యూనిటు ప్రస్తుత 1994-95 గానుగాడు కాలంలో 2 11 1994 తేదీన గానుగాడు పనులను ప్రారంభించింది ఈ యూనిటు, 1994 డిసెంబరులోనే 2000 మెట్రిక్ టన్నులను గానుగాడించే రేటుకు చేరుకున్నది అయితే, యాంత్రికపరమైన సమస్యల మూలంగా ప్లాంటు నిర్వహణ దెబ్బతిన్నది బాయిలరులోనూ, యంత్రాల మిల్లింగు విభాగాలలోనూ అనుకోని విధంగా సమస్యలేర్పడ్డాయి

(6) బాగునేత పనులు మరుకుగా సాగుతున్నాయి త్వరలోనే ఆ పనులు పూర్తి కాగలవని ఆశించడమయింది అవి పూర్తయిన తరువాత రోజుకు 2500 టన్నులు గానుగాడే విస్తరణ సామర్థ్యాన్ని సాధించవచ్చని కంపెని విశ్వసిస్తున్నది

(7) కేవలం యాంత్రికపరమైన సమస్యల మూలంగానే ఈ యూనిటు ఇంతవరకు విస్తరణ సామర్థ్యాన్ని సాధించలేకపోయింది

అధ్యక్షా, జి ఓ ఎం ఎస్ నెం 476, డేటెడ్ 25 4 1990న ఈ క్రింద పేర్కొన్న వారితో రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది

డాక్టర్ చక్రవర్తి, ఐ ఏ ఎస్ , వైస్-ఛైర్మన్ అండ మేనేజింగ్ డేరెక్టర్
శ్రీ జయేందర్ సింగ్, ఐ ఏ ఎస్ , సెక్రటరీ, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్
డాక్టర్ ఎం డి డి నాయుడు, ఎ పి ఏ ఎస్ , జాయింట్ సెక్రటరీ ఇండస్ట్రీస అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్
డాక్టర్ ఎస్ ఎ రామయ్య, ఫార్మర్ డైరెక్టర్, నేషనల్ షుగర్ ఇనిస్టిట్యూట్, కాన్పూర్
శ్రీ ఎస్ వి వరదరాజులు, రిప్రజెంటేటివ్ ఆఫ్ ఏ-పి స్టేట్ ఫెడరేషన్ ఆప్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్

ఈ కమిటీ 1990 మేలో టెండర్స్‌ను కాల్‌ఫర్ చేయడం జరిగింది తక్కువ రేటు వేసిన బిన్నీ లిమిటెడ్ ఇంజనీరింగ్ డివిజన్, మద్రాసు వారికి బాయిలింగ్ హౌస్‌ను మినహాయించి ప్లాంట్‌ను 8కోట్ల రూపాయలకు ఇచ్చేందుకు కమిటీ నిర్ణయించింది ఈ బిన్నీ లిమిటెడ్‌ది కాక 8 అర్హతగల టెండర్స్ ఉన్నాయి అదేవిధంగా 30 11 90 నాటి ఎగ్రిమెంట్ ప్రకారం 15 11 91 నుంచి ఫ్యాక్టరీ నడపవలసి ఉండింది సప్లిమెంటరీ ఎగ్రిమెంట్ 5 5 91న అయితే 31 5 92న ఫ్యాక్టరీ నడపవలసి ఉండింది అయినా అది జరగలేదు 24 12 94న కొత్త బాయిలర్ గొట్టములు పగిలిపోవడం జరిగింది అందువల్ల ఆలస్యమైంది 24 3 95న వాటిని రిపేర్‌చేయడం కూడా జరిగింది ఇప్పుడు గానుగాడే కెపాసిటీ 1500 టి సి డి ఉంది ఏప్రిల్ ఆఖరికి 2 వేల టి సి డి ఉండవచ్చునని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

ఇకపోతే విఠల్‌రెడ్డిగారు క్రషింగ్ గురించి అడిగారు ఎగ్రిమెంట్ అయిన చెరకు 2 లక్షల 45వేల మెట్రిక్ టన్నులు, ఆడించిన చెరకు 7 4 1995న 8 00 గంటలవరకు 1 లక్షా 66 వేల 356 మెట్రిక్ టన్నులు మిగతా ఫ్యాక్టరీలకు తరలించిన చెరకు 5,389 మెట్రిక్ టన్నులు మొత్తం 1 లక్షా 71 వేల 745 మెట్రిక్ టన్నులు ఉంది- ఆడించిన చెరకు 73,255 మెట్రిక్ టన్నులు ఎగ్రిమెంట్ కాని చెరకు 15వేలు ఉంది- మొత్తం ఆడించిన చెరకు 88,255 మెట్రిక్ టన్నులు రోజుకు వెయ్యి మెట్రిక్ టన్నులు మెటపల్లి షుగర్ ఫ్యాక్టరీ, శక్కర్‌నగర్, మెదక్ షుగర్ ఫ్యాక్టరీలలో ఆడించేందుకు ఏర్పాటుచేయడమైంది దీని రవాణా ఖర్చుకూడా నిజాం షుగర్స్ లిమిటెడ్ భరిస్తుంది- రైతులకు ఎలాంటి నష్టమూ ఉండదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఈ కాంట్రాక్టు [illegible] విషయంలో మొదటినుంచే భిన్నాభిప్రాయాలున్నాయి సరైన నిర్వహణ చేసినట్లుగా [illegible]

అందుబాటులో గల రికార్డుల ప్రకారంగా చూస్తే లేదు కంపెనీ సామర్థ్యంతో, అనుభవంలో, గతంలో చేసిన కాంట్రాక్టుల గురించ వివాదాస్పద విషయాలు వార్తలలో వచ్చిన విషయం గౌరవసభ్యులకు తెలిసి ఉండవచ్చు ఈ జాప్యం, అనుసరించే వైఖరి, అసమర్థత వల్ల జరిగిందా, ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్నది సమూలంగా పరిశీలించవలసి ఉంది లీగల్ క్లాజులు కూడా ముడిపడి ఉన్నాయి కనుక జాగ్రత్తగా పరిశీలిస్తాము ఏదేమైనా ప్రభుత్వ నిధులు సదుపయోగం, రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పూర్తి చేయించి దీని నిర్వహణను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేస్తానని మీద్వారా తెలియజేస్తున్నాను

శ్రీ కె బాపిరాజు (అత్తిలి) - అధ్యక్షా, వారు షుగర్ శాఖ మంత్రిగా పదవి చేపట్టి ఇప్పటికి సుమారు 4 నెలలు అయింది కనుక, ఈ కాలంలో ఏమైనా వారు ఆ ఫ్యాక్టరీని విజిట్ చేశారా? చేస్తే దాని విషయంలో వారికున్న అనుభవం ఏమిటి? అధికారులు ఇచ్చింది కాక, స్వయంగా వారు వెళ్లి చూసి అవగాహన ఎంత చేసుకున్నారు అన్నది చెబుతారా? లోకల్ ఇస్యూ కనుక మంత్రిగారు విజిట్‌చేసి లోకల్ ఎం పి , ఎం ఎల్ ఎ లతో చర్చించాలి కోట్లాది రూపాయలు తిణుకు ఫ్యాక్టరీకి వచ్చే సమయంలో, మదర్ ఇండస్ట్రీగా ఈ ఫ్యాక్టరీకి నష్టం రాకుండా, మంత్రిగారు విజిట్ చేసి పరిశీలన చెయ్యాలి

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి - అధ్యక్షా, తప్పకుండా ఫ్యాక్టరీకి వెళ్ళి, సంబంధిత శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఈ సమావేశాలతో అయ్యేది కాదు

శ్రీ కె బాపిరాజు:- మంత్రిగారు ఇంతకుముందు అక్కడకు వెళ్ళారా?

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి - గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 4 సంవత్సరాల నుంచి ఇది పెండింగ్‌లో ఉంది ఎస్ సి , చక్రవర్తి, ఐ ఎ ఎస్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా 21 11 87 నుంచి 23 8 90 వరకూ ఉన్నారు కె సి మిశ్రా ఐ ఎ ఎస్, వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా 23 8 90 నుంచి ఉన్నారు

శ్రీ కె బాపిరాజు.- పూర్వం వెళ్ళారా?

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి - నేను వెళ్లలేదు వెడతాను

శ్రీ కె బాపిరాజు - నాలుగు నెలలయింది ఇప్పటికే వెళ్లి ఉండాలి కదా?

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి.– తప్పకుండా వెళ్ళి వస్తాను నాలుగు సంవత్సరాలు వేరేం చేశారు? కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరుగుతుంటే ఏం చేస్తున్నారు?

శ్రీ బి వెంకటేశ్వరరావు – బాపిరాజుగారు అన్నారు వారు మంత్రిగా ఉండేవారు అధికారుల మీద ఆధారపడకుండా చెప్పలేదు అధికారుల మీద నమ్మకం ఉందనేవారు 1972–73 నుంచి ఈ ఆందోళన ఉంది దీని సామర్ధ్యత పెంచాలి అనేది ఉంది డబ్బు కేటాయించారు 1994–95కి వచ్చేసరికి చెరుకు పండించిన రైతులు నష్టపోతున్నారు రు 15 కోట్లు ఖర్చుచేసి పాత పరికరాలు పంపారన్నారు ఇవి బయటకు రావాలంటే – ఈ నష్టాలకు, కష్టాలకు ఎవరు బాధ్యులో తేల్చాలంటే ఒక హౌస్ కమిటీ వేసి విచారించాలి ఇంతకంటే కీలకమైనది లేదు మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను మంత్రిగారు విజిట్‌చేస్తేనే సర్వం బాగుపడే పరిస్థితి ఉంటుంది తప్ప లేకపోతే ఉండదు అప్పటి నుంచీ ఇప్పటివరకూ రైతులనష్టాలకు బాధ్యులెవరన్నది తేల్చేందుకు హౌస్ కమిటీ వేస్తారా?

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి – నా డిమాండ్‌కు సమాధానం చెప్పరా?

మిస్టర్ స్పీకర్ – మళ్ళీ ఇస్తాను కూర్చోండి

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్‌రెడ్డి – గౌరవసభ్యులు చెప్పిన దానిని బట్టి వర్క్ చెయ్యడంలో జరిగిన జాప్యం వల్ల షుగర్ ఇండస్ట్రీకి, తద్వారా ప్రభుత్వానికి ఎంతో కొంత నష్టం జరుగుతున్నట్లు అర్థమయింది మేనేజిమెంటు అశ్రద్ధా లేక ఇతర కారణాలున్నాయా అన్నది కూలంకషంగా పరిశీలించాలి ఏదేమయినా ఇంత ముఖ్యమైన విషయం పట్ల కంపెనీవారు కానీ గత ప్రభుత్వం కానీ తగిన శ్రద్ధ కనపరచినట్లు కనబడడం లేదు గౌరవ సభ్యుల తీవ్ర అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని నిజానిజాలను తెలుసుకోడానికి నిష్పక్షపాతమైన విచారణ చేయిస్తాను మా నాయకులు ప్రధాన ఉద్దేశం ప్రజలకు చక్కని నీతివంతమైన పరిపాలనను ఇవ్వాలన్నది మా నాయకులు నందమూరి తారక రామారావుగారు పదే పదే గతంలో చెప్పారు దోషులు ఎట్టి వారయినా, ఎంత ఉన్నత పదవుల్లో ఉన్న వారయినా నిజంగా తప్పుచేస్తే క్షమించేది లేదు గౌరవసభ్యుల సూచనల మేరకు తగిన విచారణ చెయ్యాలని ఆదేశాలు జారీ చేస్తాను

శ్రీ బి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, హౌస్ కమిటీ వెయ్యాలి నిష్పక్షపాతంగా జరగాలంటే హౌస్ కమిటీ వెయ్యాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి – ఇటువంటి ఆదేశాలు ఇస్తూనే ఉంటారు

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ చంద్రశేఖర్ – విచారణ చెయ్యాలి హౌవుస్ కమిటీ వేస్తేనే సమగ్ర విచారణ జరుగుతుంది వెయ్యాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి – పరికరాలు పని చెయ్యడం లేదు అవినీతితో కూడుకున్న సమస్య అందరూ ఇన్‌వాల్వ్ అయినారు పేర్లు చెప్పదలచుకోలేదు నాకు తెలుసు ఎవరెవరున్నారు అన్నది తెలుసు మా జిల్లాకు సంబంధించినది కనుక తెలుసు ఉత్తర్వులు ఇస్తాము విచారణ చేయిస్తాము అంటే ఎన్ని రోజులు? మీకు నిజాయితీ ఉంటే హౌవుస్ కమిటీకి అంగీకరించండి ఇది నా ప్రధానమైన కోరిక కాబట్టి మంత్రిగారు ఇప్పుడు హౌవుస్ కమిటీకి అంగీకరించి తీరాలి

శ్రీ బి వెంకటేశ్వరరావు – నేను కూడా కోరేది కాదు మాకు అనుమానం కాదు వాస్తవం ఇది పనికిరాని పరికరాలు కొన్న దానిలో యాజమాన్య భాగం ఎంత? అధికారుల భాగమెంత? స్పష్టంగా రుజువు కావాలి కొన్ని లక్షల విలువైన మొత్తం నష్టపోయే సమస్య ఉంది కనుక ఇవన్నీ బయటకు రావాలంటే హౌవుస్ కమిటీ వెయ్యాలి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, సుమారు కోట్లాది రూపాయలు మిస్‌యూజ్ అయింది ఏ ప్రభుత్వం అయినప్పటికీ కూడా జరిగింది దీనివల్ల రైతులు కానీ కార్మికులు కానీ ఇబ్బంది పడకుండా ఉండాలి టెండర్స్ పిలిచారన్నారు నిజానిజాలు బయటకు రావాలంటే హౌవుస్ కమిటీ వెయ్యాలి.

శ్రీ ఎన్ ప్రజన్నకుమార్‌రెడ్డి – మా నాయకులు నందమూరి తారకరామారావుగారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం . ....

(ఇంటరప్షన్స్)

చెప్పనివ్వండి

శ్రీ కె బాపిరాజు – వాళ్ళ నాన్నగారిలాగే చెబుతున్నారు

శ్రీ ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి – రైతుల సంక్షేమం కోసం, బడుగు వర్గాల సంక్షేమం కోసం, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ఎన్ టి రామారావుగారి నాయకత్వంలో దానిని ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నాము హౌవుస్ కమిటీకి అంగీకరిస్తున్నాను

(ఇంటరప్షన్స్)

శ్రీ బి వెంకటేశ్వరరావు – వేరే ఏమీ లేదు. అధ్యక్షా, మీరు ఇక్కడ ఉన్నప్పుడు విజయభాస్కరరెడ్డిగారు అంటూ వాళ్ళు చెప్పారు వీరూ చెప్పుకుంటారు అంతే

1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం XLVII - పౌరసరఫరాల పరిపాలన
అభ్యర్థన నెం XXXV - సహకారము
అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం
అభ్యర్థన నెం XXXII - పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం XXXIII - మత్స్యాగారములు
అభ్యర్థన నెం XXXIV - అడవులు

Sri G. Butchaiah Chowdary (Minister for Civil Supplies): Sir, I beg to move: 11 10 ఉ

"That the Government be granted a sum not exceeding Rs.1266,73,80,000/- under Demand No. XLVIII - Civil Supplies Administration."

Sri T. Devender Goud (Minister for B.C. Welfare), Co-operation and Total Prohibition):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.71,98,28,000/- under Demand No. XXXV - Cooperation."

Sri P. Rama Rao(Minister for Animal Husbandry), Dairy Development and Fisheries):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.90,06,14,000/-under Demand No. XXXII - Animal Husbandry and Dairy Development."

Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17,15,36,000/- under Demand No. XXXIII - Fisheries."

Sri Basheeruddin Babukhan (Minister for Forests & Environment):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.102,79,72,000/- under Demand No. XXXIV - Forests."

Sri G. Butchaiah Chowdary (Minister for Civil Supplies, on Behalf of Minister for Agriculture, Horticulture and Sericulture):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.222,74,89,000/- under Demand No. XXXI - Agriculture."

Mr. Speaker:- Demands moved. All the cut motions are deemed to have been moved.

DEMAND No. XXXI-AGRICULTURE DEPARTMENT-Rs. 222,74,89,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74, 89,000/- for Agriculture Department by Rs. 100/-.

For the efforts in A.P. Agricultural University to continue the merit promotion scheme disregarding the recommendations of the House Committee on the Implementation of Merit Promotion Scheme in A.P. Agricultural University, and for the ineffective defence of the related case in the Hon'ble High Court.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

For the failure of the Government to enforce the recommendations of the House Committee on implementation of Merit Promotion Scheme in A.P. Agricultural University though the recommendations were unanimous.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో ఆచంట మండల వ్యవసాయ అధికారి ఆఫీసు పడిపోయే పరిస్థితి ఉన్నది. కొత్తగా నిర్మాణం చేయమని కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-

రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల సరఫరా అరికట్టకుండా రైతులకు అన్నిరకాల విత్తనాలు, పురుగు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా ఆ

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

రాష్ట్రంలో తెగుళ్ళు, వర్షాలు, తుఫానులకు పంటలు నష్టం జరిగిన రైతులకు పంటల భీమా పథకము గ్రామాన్ని యూనిట్‌గా తీసికొని చర్య తీసికోమని కోరినను యింత వరకు చేయనందుకు నిరసనగా

Sri V. Satyanarayana.- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

ఎ జి విశ్వవిద్యాలయాలలో - పరిశోధన - అభివృద్ధికొరకు తక్కువ డబ్బు కేటాయించినందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

విశ్వవిఖ్యాతి గాంచిన పశ్చిమగోదావరిజిల్లా మారుటేరు అగ్రికల్చర్ ఫారంలో, అగ్రికల్చర్ కాలేజీని, నిర్మాణం చేయనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని రసాయన ఎరువుల డీలర్లు రైతులకు పంట సమయంలో రసాయన ఎరువులు అందించనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

నల్గొండ నియోజకవర్గంలో రబ్బీలో అవసరమైన రసాయనిక ఎరువులు సరఫరా చేయనందుకు, నల్గొండలోని అగ్రికల్చర్ గోదాము స్థలములో మంజూరి అయిన లాబ్ భవనము నిర్మించనందుకు నిరసనగా

Sri D. Chinna Malliah - Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

కరీంనగరం జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి మెట్టప్రాంతాలకు నీరందించబడుట లేనందుకు, గిట్టుబాటుధరలు అందించబడుట లేనందుకు, పంటల భీమా పథకం ప్రతి రైతుకు కల్గించుట లేనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

నల్గొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబ్బీలో 1994-95లో నాణ్యమైన వరి, ఆముదము విత్తనములు సరఫరా చేయకుండా రైతాంగాన్ని నష్టపెట్టినారు దానికి నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-.

కొన్ని జిల్లాలలో వ్యవసాయ శిక్షణ కేంద్రం వద్దను కేటాయింపులు లేనందున, వ్యవసాయాభివృద్ధికై ప్రత్యేక కేటాయింపులు లేనందుకు నిరసనగా

DEMAND No. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT

Rs. 90,06,14,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

For not providing any amount for the Rice District Milk Producers Union at Chittoor - Rajahmundry, Vijayawada and Ongole Districts.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

అచంట నియోజకవర్గములోని కొడమంచిలి, దొడ్డిపల్లి, జిన్నూరు, కల్లూరు గ్రామాల పశువుల ఆసుపత్రిలలో డాక్టర్లను వేయమని కోరిననూ యింతవరకు వేయనందుకు నిరసనగా

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

రాష్ట్రంలోని హాస్పటల్స్‌ను, సబ్‌సెంటర్స్‌ను పునర్నియామకం చేస్తూ, క్రొత్త గ్రామాలకు వెటర్నరి పోస్టులను మంజూరు పోస్టులను ఆలస్యం చేస్తున్నదానికి నిరసనగా

Sri N. Rama Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామంలో ఏనిమల్ హజ్‌బెండ్రి హాస్పటల్‌కు స్థలం వున్నా పశువుల హాస్పటల్ కట్టనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములలోని పశు వైద్యశాలలో కాంపౌండర్లను నియమించనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న కాంపౌండర్ పోస్టుల నియామకములో అక్రమాలు జరిగినందున, నేటివరకు అట్టి పోస్టులలో నియామకము చేయని దానికి నిరసనగా

Sri D. Chinna Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 10 -.

కరీంనగరం జిల్లా ఇందుర్తి నియోజకవర్గములోని, బొమ్మనపల్లి గ్రామంలో గల ఆర్ ఎల్ యు సబ్ సెంటరును అప్‌గ్రేడ్ చేయబడనందుకు 1 నవాబుపేట, 2 బస్వాపురం, 3 ముగ్గిలిపాలెం గ్రామాలలో పశువుల హాస్పటల్‌ను మంజూరు చేయబడుటలేనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 90,06,14,000/- for Animal Husbandry and Dairy Development Department by Rs. 100/-.

విజయవాడ నగరంలో నూతనంగా పశువుల వైద్యశాల ఏర్పాటుకు కేటాయించలేనందున, పాడిపరిశ్రమ కార్మికుల సంక్షేమ చర్యలను కేటాయించలేనందున నిరసనగా

DEMAND No. XXXIII - FISHERIES Rs. 17,15,36,000/-

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

For not providing sufficient funds for the development of Fisheries except for salaries of staff.

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

మెదక్ జిల్లా శిశుపురం మత్స్యకార్మిక సంఘములలో ఒక రూ 1 లక్ష నిధులు దుర్వినియోగపరచుట, అపహరణ చేసిన సంబంధించిన వ్యక్తులపై ఏమి చర్యలు తీసుకోనందున నిరసనగా

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

ఆచంట నియోజకవర్గములో అయోధ్యలంక పంచాయితీ పుచ్చల లంకకు 2 పడవలు, కనకాయ లంకకు 2 పడవలు, పెదమల్లం లంకకు 2 పడవలు మంజూరు చేయమని కోరినను యింతవరకు చేయనందున నిరసనగా

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

ఆచంట నియోజకవర్గములోని అయోధ్యలంక, కట్టికాల్వ, లక్ష్మీపాలెం, పెదలంక గ్రామాలలో ఫిషరీస్ స్కీముక్రింద గృహాలు మంజూరు చేయవలెనని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

ఆచంట నియోజకవర్గములోని కోడేరు లంక గ్రామస్థులకు మత్స్యకారులకు, లక్ష్మీపాలెం, గంగడిపాలెం, కట్టపాలెం గ్రామాల మత్స్యకారులకు చేపల వృత్తికి వలలు లోన్సు క్రింద మంజూరు చేయమని కోరినను మంజూరు చేయనందుకు నిరసనగా

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

మత్స్యకార్మికులను మధ్యదళారులు మోసగించి లక్ష రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న దానిని అరికట్టని దానికి నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

నల్గొండ నియోజకవర్గములోని సజ్జాపురు మత్స్యశాఖ సొసైటీలో కొత్త సభ్యులను చేర్చుకొని వారికి నేటికి ప్రయోజనాన్ని చేకూర్చకుండా ఉన్న దానికి నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్టణం నియోజకవర్గములో నివసించుచున్న జాలర్లకు గృహములు నిర్మించనందుకు నిరసనగా

Sri V. Satyanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

శ్రీకాకుళం నుండి - తడవర్కు ఉన్న తీర ప్రాంతంలో అభివృద్ధి అవుతున్న "రొయ్యల" ఫారంసుకు వచ్చినే వైరస్ తెగులును నివారించవలేనందులకు నిరసనగా

Sri D. Chinna Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గములోని 65 గ్రామాలలో మత్స్య అనగా చేపల వృత్తిదారులున్న కుటుంబాలకు చేపల వృత్తి అభివృద్ధి గురించి భూములు యిచ్చి బావులతోటి మోటార్లు పెట్టి చేపల కేంద్రాలు నిర్మించుటకు అంతవరకు బ్రతుకుటకు స్కికిళ్లు, కూరగాయలు, పండ్లు విక్రమంకు లోన్ సబ్సిడీ. అదే విధంగా ప్రతి సంవత్సరం 250 పక్కా ఇండ్లు నిర్మాణమునకు కావలసిన డబ్బు కేటాయించబడుట లేనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,15,36,000/- for Fisheries Department by Rs. 100/-.

విజయవాడలో బెస్తవారి సంక్షేమార్థం కమ్యూనిటీహాలు సంక్షేమ వర్గాల నిమిత్తం ప్రత్యేక కేటాయింపులు లేనందున నిరసనగా

DEMAND No. XXXIV - FORESTS Rs. 102,79,72,000/-.

Sri V. Satyanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,79,72,000/- for Forests Department by Rs. 100/-.

రాష్ట్రంలో అడవి బంజర్లు - అభివృద్ధి పర్చుటకు "అడవి అభివృద్ధి సంఘాలకు భూమి కేటాయించనందులకు నిరసనగా "

Sri K. Ramuu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,79,72,000/- for Forests Department by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో నిరుద్యోగ యువకులను సొసైటీలుగా ఏర్పాటు చేసి, అడవుల పెంపకములో శ్రద్ధ చూపనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,79,72,000/- for Forests Department by Rs.100/-

నల్గొండ జిల్లా ఫారెస్టు (సోషల్) ఆఫీసర్ టెండర్లు అక్రమాలు చేసినట్లు రుజువైన నేటికి వారిపై చర్య తీసుకోనందుకు నిరసనగా

Sri D. Chinna Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,79,72,000/- for Forests Department by Rs.100/-

కరీంనగర్ జిల్లాలో అక్రమంగా అడవులు నరికివేత అక్రమంగా అమ్మకటను నిరోధించబడుట లేనందుకు ప్రత్యేక అడవుల పెంపకముకై పాలేరు దిన కూలీలకు భూములు కేటాయించి చెట్లు పెంచే కార్యక్రమం ప్రోత్సాహాన్ని అందించబడుట లేనందులకు నిరసనగా.

DEMAND No. XXXV - CO-OPERATION Rs. 71,98,28,000/-

Sri V. Satyanarayana:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,98,28,000/- for Co-operation Department by Rs.100/-.

పశ్చిమ గోదావరి జిల్లా - లంకల కోడేరు- ఇరగవరం కోఆపరేటివ్ సొసైటీలలో లక్షలకొలది ధనం దుర్వినియోగం అయినందులకు, ఆ దుర్వినియోగానికి కారకులైన అధికారిపై చర్య తీసుకోనందులకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,98,28,000/- for Co-operation Department by Rs.100/-.

నల్గొండ మండలంలోని దామోదరం సంజీవయ్య లేబర్ సహకార సంఘమును దాని అధ్యక్షుడు దుర్వినియోగ పర్చుచున్న దానిపై దరఖాస్తు పెట్టిన నేటికి చర్య తీసుకోలే నందులకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,98,28,000/- for Co-operation Department by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో ఆరుట్ల సొసైటీలో సుమారు 20 సంవత్సరముల నుండి రైతుల డబ్బు దుర్వినియోగము జరుగుచున్న రికవరీ చేయనందుకు నిరసనగా

Sri D. Chinna Malliah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,98,28,000/- for Co-operation Department by Rs.100/-.

కరువు ప్రాంతాలలో కూడా జప్తులు జబర్దస్తీల ద్వారా ఋణాలు వసూలు చేయుటకు పూనుకోవడంకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 71,98,28,000/- for Co-operation Department by Rs.100/-.

విజయవాడ నగరంలో పాలకపురం ప్రాంతములో సహకార బ్యాంకు ఏర్పాటుకు కేటాయింపులు లేనందుకు నిరసనగా

DEMAND No. XLVIII CIVIL SUPPLIES ADMINISTRATION Rs.1266,73,80,000/-.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-

For Weeding out White Cards irregularly and illegally from the eligible people and for not providing cards in the State for eligible person.

Sri B. Venkateswar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotmwnt of Rs.1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని చౌకధరల దుకాణముల డీలర్ల కేసులు ఆలస్యముగా పరిష్కారము చేస్తున్నందుకు నిరసనగా

Sri M.A. Gafoor:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ బియ్యం కార్డుల మంజూరీలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

రేషన్ కార్డులు లేనివారికి రాష్ట్రంలో అందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్నవారికి రేషన్ దుకాణముల నుండి కిరోసిన్, పంచదార, దోవతులు, చీరలు, పప్పులు సప్లయి చేస్తారని తెలిపినప్పటికీ అందరికీ అందించనందులకు నిరసన తెలుపుచున్నాము

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1266,73,80,000/- for Civil Supplies Administration Department by Rs. 100/-.

విజయవాడ నగరంలో నూతనంగా రేషన్ కార్డుల మంజూరు, పౌరసరఫరాల శాఖకు ప్రత్యేక భవన నిర్మాణానికి ప్రత్యేక కేటాయింపులు లేనందుకు నిరసనగా

Mr. Speaker:- Cut motions moved.

Mr. Speaker:- The House is adjourned for fifteen munutes for Tea-Break.

(The House was adjourned at 11-12 A.M. for Tea-Break for fifteen minutes).

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11 30 నిముషములకు ప్రారంభమైనది )
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం | XLVII | - పౌరసరఫరాల పరిపాలన |
| అభ్యర్థన నెం | XXXV | - సహకారం |
| అభ్యర్థన నెం | XXXI | - వ్యవసాయం |
| అభ్యర్థన నెం | XXXII | - పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం | XXXIII | - మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం | XXXIV | - అడవులు |

(చర్చ కొనసాగుతున్నది).

Mr. Deputy Speaker:- Now, discussion on Demands.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు).- అధ్యక్షా, ఈనాడు అగ్రికల్చర్, కోఆపరేటివ్, యానిమల్ హజ్బెండ్రీ, ఫిషరీస్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్స్‌కు సంబంధించి గౌరవ మంత్రివర్యులు డిమాండ్స్ మూవ్ చేశారు నేను చర్చ ప్రారంభిస్తున్నాను

మనదేశంలో కానివ్వండి, మన రాష్ట్రంలో కానివ్వండి, నూటికి 75 నుండి 80శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు రైతు ఈ దేశానికి వెన్నుముక అని, ఆ రైతును కాపాడవలసిన బాధ్యత మనందరిమీద వుందని స్లోగన్స్ యిస్తున్న విషయం

తమకు కూడా తెలుసు మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి మనదేశ పరిస్థితులు, ఉన్న ప్రాజెక్టుల విషయం కూడా తమకు తెలుసు మన మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గ్రీన్ రివల్యూషన్ పేరుతో మనదేశంలో, మన రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను తీసుకువచ్చారు ఆ నీటిపారుదల ప్రాజెక్టుల వలన అంతకుముందు 50 లక్షల టన్నులు వున్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1983-84 నాటికి – తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి – 118 లక్షల టన్నులకు చేరుకుంది రైతే దేశానికి వెన్నెముక అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను మోసం చేశారని చెప్పి రైతు కూలీలను రెచ్చగొట్టి, అధికారంలోకి వచ్చిన తరువాత ఏడు సంవత్సరాలకాలం మాటలు చెప్పి గడిపారే తప్ప రైతులకు చేసిన మేలు ఏమీ లేదు స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఏ కొద్దిమందో కేపిటలిస్టులు, పట్టణాలలో వున్నవారు వరి అన్నం తినే పరిస్థితి వుండేది తెలంగాణా, రాయలసీమ, గుంటూరు జిల్లాలోని మెట్టప్రాంతాలు, మాచెర్ల, వినుకొండ, ఎగువ పల్నాడు, దిగువ పల్నాడు ప్రాంతాలవారు వరి అన్నం తినేవారు కాదు జొన్న, రాగులు, సజ్జలు ఎక్కువగా పండించి తినే పరిస్థితి వుండేది అతి తక్కువ కాలంలోనే మారుమూల ప్రాంతాల ప్రజలు, మెట్టప్రాంతాల ప్రజలలో 75 శాతం మంది 83 నాటికి వరి అన్నం తినే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కల్పించబడింది 1983 నాటికే మన రాష్ట్రంలో నాగార్జుననాగర్, శ్రీశైలం రైట్‌బ్యాంక్ కెనాల్ వున్నాయి తెలుగుగంగ పథకం మేమే చేపట్టామని ఎంతో గొప్పగా చెప్పుకునే వీరు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చేసి వుండకపోతే, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, తెలుగుగంగ అని గొప్పగా చెప్పుకునే అవకాశం కలిగి వుండేది కాదు అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు, వంశధార స్టేజ్ – 2, మొదలగు మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులను 1983 నాటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టడం జరిగిందని నేను తమద్వారా తెలియజేస్తున్నాను ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ నిర్మాణం జరిపిన మేజర్ డ్రెయిన్స్ విషయంలో, 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి మొట్టమొదటి ముఖ్యమంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంక్‌వారితో మాట్లాడి మేజర్ డ్రెయిన్స్ రిపెయిర్స్‌కొరకు రు 700 కోట్లు లోన్ తీసుకు వచ్చారు ఈ మధ్యకాలంలో ఎవరూ పట్టించుకోని మేజర్ డ్రెయిన్స్‌ను మీడియం డ్రెయిన్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వంలో రిపెయిర్స్ చేయించిన వాస్తవం కోస్తా ఆంధ్రలో వున్న రైతులు ఎవరూ మర్చిపోలేరు ఆనాడు ఆ రిపెయిర్స్ పనులు జరుగుతూ ఉంటే, తెలుగుదేశం నాయకులు అందులో అవినీతి జరిగిందని, టెండర్స్‌లో అక్రమాలు జరిగాయని అన్నారు జరిగిన పనులు చక్కటి నైపుణ్యంతో ఛాలా బాగా జరిగాయని వరల్డ్ బ్యాంక్ నిపుణులు కూడా ఎప్రీషియేట్ చేశారు ఈనాడు మైనర్ డ్రెయిన్స్ రిపెయిర్స్ చేయించ వలసిన అవసరం ఉంది రైతులకు మేలు చేయడంకోసమే తాము వున్నామని చెప్పే వీరు మైనర్ డ్రెయిన్స్ రిపెయిర్స్ విషయంలో శ్రద్ధ వహించవలసిన అవసరం వుందని తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను ఏ ప్రభుత్వం పరిపాలనలో వున్నా, ఎవరు అధికారంలో ఉన్నా రైతు విషయానికి వచ్చినప్పుడు అన్ని రకాలుగా అన్యాయం జరుగుతోంది ప్రస్తుతం మన రాష్ట్రంలో సాగులో ఉన్న మొత్తం ల్యాండ్‌లో 33 శాతం మాగాణి భూమి, మిగతాది మెట్టప్రాంతం ఉంది ఎక్కువశాతం పంట వర్షాధారం మీద ఆధారపడి ఉంది పట్టణ ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం వల్ల సీజనల్ రెయిన్స్ కురవడం లేదు తుఫాను

వస్తేనే వర్షాలు పడే పరిస్థితి ఉన్నది గ్రామాలలో వుండే చెరువులు కూడా పూడి పోతున్నాయి వాటిని పేదవారు, రైతులు ఆక్రమించుకుంటున్నారు ఈ విధంగా జరుగుతూ ఉంటే రానున్న కాలంలో రైతులు ప్రమాదానికి గురిఅయ్యే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం అయా చెరువులకు వెంటనే పూడిక తీయించవలసిన అవసరం ఉన్నది పడే కొద్దిపాటి వర్ష జలాన్ని కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉంటే గ్రౌండ్ వాటర్ లెవెల్ పడిపోయే బోర్‌వెల్స్, వెల్స్ కూడా డ్రై అయ్యే ప్రమాదం ఉంది గ్రౌండ్‌వాటర్ లెవెల్‌ను యింప్రూవ్ చేయడానికి పర్‌కొలేషన్ ట్యాంక్స్ నిర్మాణం , చెరువుల పూడికలు తీయించడం వెంటనే చేపట్టాలి మాజీముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు చెక్‌డ్యామ్స్, పర్‌కొలేషన్ ట్యాంక్స్ విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నారు మైనర్ యిరిగేషన్ యియర్‌గా ప్రకటించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు

11 40 ఉ. ఈ రాష్ట్రంలో రైతును మరచిపోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్నాము ఇక్కడ ఉన్నటువంటి మంత్రిగారు అగ్రికల్చరు కుంటుంబంనుండి వచ్చినవ్యక్తి అయనకూడా దీనిమీద ఎక్కువ శ్రద్ధ వహించాలి రైతును ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అధ్యక్షా, అట్లాగే రైతుయొక్క ఇన్‌పుట్స్‌లో ముఖ్యమైనది సీడ్స్ మన రాష్ట్రంలో 6 లక్షల టన్నులు సీడ్స్ అవసరం ఉంటే, ప్రభుత్వ పరంగా ప్రస్తుతమునకు సీడ్స్ డెవలప్‌మెంట్ రీసెర్చి సెంటర్స్‌లో లభిస్తున్నది 1 6 లక్షల టన్నులు మాత్రమే 30 పర్సెంటు రీప్లేస్ జరుగుతున్న పరిస్థితి – ఈ పరిస్థితులలో సీడ్ డెవలప్‌మెంటు విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి దీన్ని ఆసరాగా చేసుకుని మధ్యదళారులు, వ్యాపారస్థులు చాలామంది కూడా కల్తీ సీడ్ తయారు చేస్తున్నందువల్ల రైతులు ఎంతో నష్టపడుతున్నాడు రైతు ఎంతో కష్టపడి భూమిమీద పెట్టుబడి పెట్టడానికి అప్పులు తీసుకువచ్చి, మంగళసూత్రంతో సహా తాకట్టు పెట్టి విత్తనాలు కొంటె అవి మొలక రాకపోతే రైతు ఎంతో బాధపడుతున్నాడు దీన్ని దృష్టిలో పెట్టుకుని రెండు సెంటర్సును అదనంగా అయినాసరే పెట్టవలసిన అవసరం ఉన్నది అగ్రికల్చరు ఇన్‌పుట్స్‌లో ఇంకా ప్రధానమైనది ఫెర్టిలైజర్సు మీకు తెలుసు ఫెర్టిలైజర్సు రేటు పెరిగినందువల్ల రైతులు చాలా బాధపడుతున్నారు అట్లాగే, ఫెర్టిలైజర్సు షార్టేజ్ ఉంది అసలు మనదేశంలో హెక్టారుకు 78 కేజీలు మాత్రమే ఫెర్టిలైజరు వాడుతున్నాము ఎరువులు మనకు 17 లక్షలు టన్నులు అవసరం వుంటె, ప్రస్తుతం మనకు 15 లక్షల టన్నులు మాత్రమే దొరుకుతున్నది 1990 నుంచి ఫెర్టిలైజర్ షార్టేజి వున్నది ఇతర దేశాలతో పోల్చితే ఎరువుల వాడకం మనదేశంలో చాలా తక్కువగా ఉంది రెండువేల సంవత్సరానికి ఫెర్టిలైజరుగాని, పెస్టిసైడ్స్‌గాని అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ రకంగా యీరోజు నుంచి ఫెర్టిలైజర్స్ ప్రొడక్షన్ ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి అది ఎక్కడా చెప్పలేదు ఈ రోజు ఇతర దేశాలతో కంపేర్ చేసుకుంటే జపాన్‌లో 304 కేజీలు హెక్టారుకు, సౌత్ కొరియాలో 406 కేజీలు, బంగ్లాదేశ్‌లో 106 కేజీలు, పాకిస్తాన్‌లో 92 కేజీలు వాడుతున్నారు ఫెర్టిలైజర్ షార్టేజి ఉన్నది కాబట్టి, ఇండిజినియస్ ప్రొడక్షన్‌ను ఇంప్రూవ్ చేయవలసిన బాధ్యత యీరోజు ప్రభుత్వం మీద వున్నది సదరన్ గ్యాస్ గ్రిడ్‌ను ఆంధ్రప్రదేశ్‌కు ఎక్స్టెండుచేసి, ఇప్పుడున్న యూనిట్స్‌లో కెపాసిటీని పెంచడానికి ప్రభుత్వం చర్య తీసుకోవలసి ఉంది

అవసరం అయితే ఈరోజు ప్రైవేటు రంగంలో ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్టు చేస్తామంటున్నారు అవసరం అయితే ఫెర్టిలైజర్సు యూనిట్లును కూడా పెంచి ప్రైవేటు పరంగాగాని, ప్రభుత్వ పరంగా గాని ఫెర్టిలైజర్స్ ప్రొడక్షన్‌ను పెంచడానికి చర్యలు తీసుకోవాలి అలాగే, పెస్టిసైడ్స్ విషయం ఎన్నో సంవత్సరాల నుంచి, అనగా దగ్గర దగ్గర గత 5 సంవత్సరాల నుంచి యీ అసెంబ్లీలో యిది అంటూనే ఉన్నారు. కొంతకాలం నేను మంత్రిగా ఉన్నాను చాలాసార్లు నేను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది ముఖ్యంగా రైతులు ఎక్కువగా కొనే ప్రాంతాలైన గుంటూరు, ప్రకాశం జిల్లాలలో చాలామంది వ్యాపారస్థులు స్పూరియస్ పెస్టిసైడ్స్‌ను తయారు చేసి రైతులను ఎంతో మోసం చేస్తున్నారు దీన్ని అరికట్టడానికి కూడా చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీ సమావేశములలోను కోరడం జరుగుతోంది ప్రతిపక్షాలుగాని, స్వపక్ష సభ్యులుగాని పెస్టిసైడ్స్ విషయంలో మనం జాగ్రత్త తీసుకోవాలి ఈ రోజున బయో టెక్నాలజీ ఇంప్రూవ్ అయిన పరిస్థితి వున్నది దీనిని గూర్చి కూడా ఎక్కడ మంత్రిగారు ప్రస్తావించలేదు ఇతర దేశాలలో క్రిమిసంహారక మందులను తక్కువ వాడడానికి క్రిములను తయారు చేస్తున్నారు వాటి గురించి కూడా మంత్రిగారు ఆలోచించి బయో టెక్నాలజీని ఇంప్రూవ్ చేయానికి పెస్టిసైడ్స్ వాడకంలో మోసాన్ని తగ్గించడానికి ఎక్కువ చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను ఇకపోతే, మనకున్న అగ్రికల్చరు స్టాఫ్ సరిపోవడం లేదు మారుతున్న పరిస్థితుల్లో టెక్నాలజీని రైతువరకు తీసుకువెళ్ళే సరైన స్టాఫ్ లేదు ఉన్నవారు అయినా మెట్రిక్యులేషన్ లేదా డైరెక్టుగా బిఎస్‌సి పాసు అయిన వారిని తీసుకువచ్చి, ట్రయినింగు కూడా లేకుండా వారిని పంపుతున్నారు ఈ అగ్రికల్చరు ఆఫీసర్సుగాని, వీరుగాని ఈరోజు రైతుకు సరైన టెక్నాలజీని, నాలెడ్జిని ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను గ్రామసీమలకు తీసుకెళ్ళాలి అందుకు అడిక్వేట్ స్టాఫ్ లేదు దీన్ని ఒకసారి దృష్టిలో పెట్టుకోవాలి జాతీయోత్పత్తిలో దగ్గర దగ్గర 40 శాతం వ్యవసాయపరంగా వస్తున్నది ఎంతశాతం రీసెర్చిమీద ఖర్చు చేస్తున్నాము? అగ్రికల్చరు రంగంమీద ఖర్చు చేస్తున్న పరిస్థితి లేదు ప్రతి జిల్లాలో ఒక అగ్రికల్చరు రీసెర్చి సెంటర్‌ను డెవలప్ చేసి మారుతున్న యీ టెక్నాలజీని రోజురోజుకు గ్రామసీమలకు తీసుకెళ్ళాల్సిన అవసరం ప్రభుత్వంమీద, ప్రభుత్వ అధికారులమీద వున్నది స్టాఫ్ మీద ఎక్కువ బాధ్యత వున్నది ఆ బాధ్యతలు నిర్వహించడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి మనకున్న అగ్రికల్చరు యూనివర్సిటీలు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి హైదరాబాదులో, రాయలసీమకు సంబంధించి తిరుపతిలో ఉన్నాయి కోస్తా ఆంధ్రాకు ఒక అగ్రికల్చరు యూనివర్సిటీని పెట్టవలసి వున్నది. అగ్రికల్చర్‌ను ఒక ఇండస్ట్రీగా గుర్తించాలి . ఎందుకంటే, ప్రతివారూ చెప్పేమాట – 80 శాతం ప్రజలు నివసిస్తున్నటువంటి పల్లెలను మనం విస్మరిస్తున్నాం కేవలం 20 శాతం ప్రజలు పట్టణాలలో నివశిస్తున్న ప్రజలకు ఏదోరకంగా పారిశ్రామికంగా డెవలప్ చేస్తున్నాం ఎన్నో రాయితీలు సేల్స్‌టాక్స్‌లో, ఇన్‌కంటాక్స్‌లో కల్గిస్తున్నాం లోన్ ఆపరేషన్‌లో కూడా ఎంతో సౌకర్యం కల్పిస్తున్నాము 80 శాతం ప్రజలు ఉన్న గామ సీమలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి దానికోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్‌పుట్స్‌ను రైతులకు సకాలంలో అందచేయడానికి ప్రయత్నంచేయాలి మనం ఇందాకచెప్పిన 33 పర్సెంటు 'రిగేషన్ లాండు వుంది 67 పర్సెంటు డ్రై లాండు వున్నది డ్రైలాండు ఎక్కువ పర్సెంటు

వున్న వ్యవసాయం కోసం సెపరేట్‌గా ఒక డ్రైలాండు డెవలప్‌మెంటు కింద ఒక డైరెక్టరేట్‌ను మనం ఏర్పాటుచేస్తే మెట్టప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది ఇప్పుడు కొత్తగా వచ్చే హార్టికల్చరుగాని, సెరికల్చరుగాని, ఫిష్యూకల్చరుగాని, ఫ్లోరికల్చరుగాని బాగా అభివృద్ధి చెందుతోంది వీటి ఎక్స్‌పోర్ట్స ఎక్కువగా జరుగుతూ ఉన్నది. యిది రైతులకు ఎక్కువ లాభాలు యిస్తున్నది సెపరేట్‌గా ఒక డైరెక్టరేటును ఏర్పాటుచేస్తే తప్ప వీటిమీద కాన్‌సెంట్రేట్ చేసే పరిస్థితి వుండదు కావున, దానికి నేను మంత్రిగారిని డ్రైలాండు డెవలప్‌మెంటుకోసం ఒక డైరెక్టరేటును ఏర్పాటుచేయాలని కోరుచున్నాను

11 50 ఉ అధ్యక్షా, మద్దతు ధర విషయం తమకుకూడా తెలుసు రైతు ఎంతో కష్టపడి పండించే పంటకు, పంట చేతికి వచ్చిన తరువాత మధ్యదళారీల చేతిలో, పెత్తందార్ల చేతిలో యిరుక్కోకుండా ఈ మద్దతు ధర తోడ్పడుతుంది ఒకరకంగా గత 5 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతుకు మద్దతు ధర లభింపజేసేందుకు ప్రభుత్వపరంగా కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది ఏ ఇతర ప్రభుత్వం పరిపాలనలో ఉన్నా యింతకంటే ఎక్కువ చేయలేదు మద్దతు ధర విషయానికి వచ్చినప్పుడు 1985-86 సంవత్సరంలో ధాన్యం బస్తా రు 142 వుండగా 1993-94లో రు 340 వున్నది జొన్న 1985-86లో బస్తా రు 130 వుండగా 1993-94 నాటికి రు 280 వుంది మొక్కజొన్న 1985-86లో రు 130 వుండగా 1993-94 నాటికి రు 290 అయింది కాయ ధాన్యాలు 1983-84 నాటికి రు 300 వుండగా 1993-94 నాటికి రు 760 అయింది వేరుశనగ 1983-84లో రు 350 వుండగా 1993-94 నాటికి రు 860 అయింది పొద్దుతిరుగుడు గింజలు 1983-84 నాటికి రు 335 కాగా 1993-94 నాటికి రు 900 అయింది అదేవిధంగా ప్రత్తి రు 535 నుంచి రు 1200 కి వచ్చింది పొగాకు రు 1115 నుంచి రు 1850కి మద్దతు ధర పెరిగింది గత 5 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో మద్దతు ధరలను పెంచడానికి అనేక చర్యలను తీసుకోవడం జరిగింది 1992-93 సంవత్సరంలో ప్రత్తి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేకపోతే కోట్ల విజయభాస్కరరెడ్డిగారు కేంద్రమంత్రి శ్రీ వెంకటస్వామిగారితో మాట్లాడి స్పిన్‌ఫెడ్ చేత కొంత, మార్క్‌ఫెడ్ చేత 45 లక్షల బేల్స్ కొనిపించి రైతును ఆదుకోవడం జరిగింది అదేవిధంగా మిర్చి పండించిన రైతు పరిస్థితి దయనీయంగా వుంటే, క్వింటాల్ రు 650 నుండి రు 700 వరకు మాత్రమే అమ్ముతూ వుంటే, విజయభాస్కరరెడిడగారు కేంద్రమంత్రి బలరాం జక్కర్‌గారితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు నేను అప్పుడు సహకారశాఖ మంత్రిగా ఉన్నాను విజయభాస్కరరెడ్డిగారు రెండుసార్లు, నేను ఒకసారి ఢిల్లీకి వెళ్ళి బలరాం జక్కర్‌గారిని ఈ ఇష్యూలో కలిసి వచ్చాము స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా నాఫెడ్ 50 శాతం నష్టం భరించే విధంగా, రాష్ట్రప్రభుత్వం 50 శాతం నష్టం భరించే విధంగా ఒప్పందం చేసుకొని క్వింటాల్ మిర్చి రు 1500 కు కొనుగోలు చేయడం జరిగింది రైతులకు గిట్టుబాటు ధరను యిప్పించడానికి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు చర్యలు తీసుకున్నారు 1984 ప్రాంతంలో మా ప్రాంతంలో పొగాకు పండించిన రైతు గిట్టుబాటు ధర లేక, అప్పటి ముఖ్యమంత్రి ఆ ప్రాంతానికి టూర్ వచ్చినప్పుడు, ఆ రైతులు తాము పండించిన పొగాకును నడిరోడ్డు మీద తగలబెడుతూ ఉంటే పోలీసులతో కాల్పులు జరిపించి, నలుగురు రైతులను చంపించిన సంగతి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను 1993-94 సంవత్సరంలో మన రాష్ట్రంలో పొగాకు

పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక మా ప్రాంతం నుండి రైతులు ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డిగారిని కలపడానికి వస్తే - నేను, మహమ్మద్ జానీగారు, స్పీకర్ శ్రీపాదరావుగారు కూడా వున్నాం - వారు ప్రధానమంత్రిగారితో మాట్లాడి రష్యా మార్కెట్‌ను స్టెబిలైజ్ చేయడానికి వందకోట్ల రూపాయల రుణం యిప్పించి, పెట్టుబడి పెట్టేవిధంగా చేసి మా ప్రాంతంలోని పొగాకు రైతులను ఆదుకున్నారు రైతు గురించి, రైతు ఆవేదన గురించి ఊరికే కబుర్లు చెప్పకుండా, తలకు పాగా చుట్టుకొని రైతు బాంధవుడిని అని ఉట్టి కబుర్లు చెప్పకుండా, రైతులకు సమస్యలు వచ్చినప్పుడు ఆ ప్రభుత్వాలు ఏ విధంగా ఆదుకున్నాయో గమనించవలసిందిగా కోరుతున్నాను. అగ్రికల్చర్ గురించి ఢిల్లీలో మీటింగ్ జరిగినప్పుడు మనరాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ విజయభాస్కర రెడ్డిగారు ఆ మీటింగ్‌కు హాజరై మూడు పాయింట్స్‌మీద ఆ మీటింగ్‌లో స్ట్రెస్ చేయడం జరిగింది స్ట్రెస్ చేయడమే కాకుండా అవి యింప్లిమెంట్ అయ్యేవరకు నిద్రపోను అని, కేంద్రంతో పోరాడతానని వారన్నారు 1 రైతుకు గిట్టుబాటు ధర విత్తు విత్తకముందే ఎనౌన్స్ చేయవలసిన అవసరం ఉంది రైతు పండించిన పంట మార్కెట్‌లోకి వచ్చిన తరువాత గిట్టుబాటు ధరను ప్రకటించడం వల్ల ఏ పంటకు ఎంత గిట్టుబాటు అవుతుందనేది రైతుకు తెలియదు విత్తు విత్తకముందే మద్దతు దరను ప్రకటించినట్లయితే ఏ పంట వేయాలనేది రైతు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవడానికి అవకాశం వుంటుంది 2. క్రెడిట్ సిస్టం ఈనాడు లక్ష రూపాయల ఖరీదు చేసే భూమిని తనఖా పెట్టుకొని రు.10 వేలు లేదా రు 15 వేలు మాత్రమే రైతుకు రుణంగా ఇచ్చే పరిస్థితి ఉంది అలా కాకుండా రైతుకు ఈ రాష్ట్రంలో తగినంత రుణం అందించవలసిన అవసరం వుందని స్ట్రెస్ చేశారు కమర్షియల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంక్స్ యిచ్చే లోన్స్ రైతుకు సరిపోవడం లేదు మారుతున్న టెక్నాలజీ వల్ల రైతు ఇన్‌పుట్స్ సమకూర్చుకోవాలంటే రైతు అడిగినంత లోన్ సమకూర్చవలసిన అవసరం ఉంది పట్టేదారు పాస్‌బుక్స్ కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలోనే ప్రవేశపెట్టబడినాయి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే చాలావరకు యివ్వబడ్డాయని తమద్వారా సభ్యులకు తెలియ జేస్తున్నాను 3 ఎక్స్‌పోర్ట్ పాలసీ రైతు విత్తనం విత్తకముందే ఫలానా పంట ఎంత ఎక్స్‌పోర్టు అవుతుందనేది తెలిస్తే, ఎంత మద్దతు ధర అనేది తెలిస్తే రైతుకు ఏ పంట లాభసాటిగా వుంటుందో ఆలోచించుకొని వేసుకునే అవకాశం వుంటుంది రైతు విత్తు విత్తక ముందే కేంద్రప్రభుత్వం తమ ఎక్స్‌పోర్ట్ పాలసీ గురించి చెప్పవలసి ఉన్నది ఈ మూడు పాయింట్స్ మీద వారు స్ట్రెస్ చేశారు విత్తు విత్తకముందే మద్దతుధర, విత్తు విత్తక ముందే ఎక్స్‌పోర్ట్ పాలసీని ఎనౌన్స్ చేయడం విషయంలో వారు విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే యిది రైతుకు గర్వకారణం అని సభాముఖంగా తెలియజేస్తున్నాను రైతు పండించే పంట మధ్యదళారీలకు పోకుండా, మార్కెట్ యార్డులలో నిల్వవుంచే ఫెసిలిటీ ప్రభుత్వ హయాంలోనే కల్పించబడింది- మార్కెట్ యార్డులలోని గిడ్డంగులలో పంట తనఖా పెట్టుకొని రైతులకు రు 500 నుండి రు 1500 దాకా రుణం యిచ్చే సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే ప్రవేశపెట్టారు కానీ అది సరిపోదు రైతు పండించిన పంట మధ్యదళారిల చేతిలోకి పోకుండా గిట్టుబాటు ధర వచ్చేవరకు గిడ్డంగుల్లో కల్పించుకునే సౌకర్యం కల్పించడంతోపాటు తగిన పెట్టుబడి కూడా మార్కెట్‌యార్డులద్వారా

12.00 మ. కేటాయించవలసిన అవసరం ఉంది పామ్‌ఆయిల్ తోటలు పెంచడంకోసం హెక్టారు ఒక్కింటికి రూ 21,500ల చొప్పున నాలుగేళ్ళపాటు సబ్సిడీ ఇచ్చేవిధంగా ఆనాడు నిర్ణయం తీసుకొన్నాం అట్లాగే ఫాస్ఫేట్ ఎరువుల విషయంలో కూడ సబ్సిడీ ఇవ్వడం జరిగింద్ మీకు తెలుసు అధ్యక్షా, దేశమంతటా ఆనాడు ఎరువుల ధరలు పెరిగిపోతే, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మనరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బస్తా ఒక్కింటికి రూ 100ల సబ్సిడీ ఇవ్వడం జరిగింది

అలాగే రైతుల శ్రేయస్సు కోసం "రైతు అభివృద్ధి సంస్థ"ను ఏర్పాటు చేయడం జరిగింది "రైతు బంధు" స్కీమ్ ప్రారంభించి, వ్యవసాయోత్పత్తులను మార్కెట్ కమిటీలకు కుదువ పెట్టుకొనేందుకు వీలుగా చర్యలు తీసుకొన్నాం 1993-94వ సం లో అధిక వర్షాల వల్ల వరదల వల్ల పంటలు పోగొట్టుకొన్న రైతులకు ఒక్కొక్కరికి 200 రూ ల చొప్పున దగ్గర దగ్గర 1280 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం అందవేసింది సమగ్ర వ్యవసాయ పథకం అమలుకొరకు 1902 కోట్ల రూ లను రాష్ట్రప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌ను కోరడం జరిగింది ఈ విషయంపై ఈ ప్రభుత్వ పాలసీ గాని, దాని గురించిన వివరాలు గాని బడ్జెట్‌లో మంత్రిగారు వివరించలేదు నేను ఈ సభాముఖంగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను రూరల్ బ్యాంక్స్ ఆర్థిక సహాయం చేసే ఈ ప్రాజెక్టును పర్స్యూ చేసి, దానిని తీసుకొని వచ్చి, ఈ రాష్ట్ర రైతులను అభివృద్ధి చేయడానికి దోహదం పడవలసిందిగా నేను కోరుతున్నాను

అట్లాగే వ్యవసాయ రంగానికి సంబంధించి విద్యా విషయాలకు వస్తే, సాధారణంగా ఐ టి ఐ పాలిటెక్నిక్‌లు టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను బోధిస్తున్నాయి అదే విధంగా రాష్ట్రంలో 80 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పటికీ, ఆ విషయాన్ని విస్మరిస్తున్నారు కాబట్టి ఐ టి ఐ మాదిరిగా అగ్రికల్చరల్ బేస్డ్ ట్రేడ్స్‌ను ఇండట్రడ్యూస్ చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను

అధ్యక్షా, వ్యవసాయ రంగానికి వస్తే ఏ ఉద్దేశ్యంకోసం అయితే ఆనాటి భారత మొట్టమొదటి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టారో, మధ్య దళారీల నుండి రైతులను కాపాడేందుకు ప్రవేశపెట్టారో, ఆ ఉద్దేశం పూర్తిగా దెబ్బతిన్నది పెట్టుబడి దారులు రైతులకు అప్పులిచ్చి, ఆ తరువాత వారి భూములను లాక్కొంటున్న పరిస్థితులలో సహకార రంగాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అయితే రాను రాను ఈ రంగంలో రాజకీయ ఇన్‌వాల్వ్‌మెంట్ ఎక్కువ కావడంవల్ల సహకార వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిన్నదని చెప్పడానికి నేను వెనకాడదలచుకోలేదు కొంతకాలం నేను కూడ సహకార శాఖ మంత్రిగా చేశాను నేను ఆ పదవిలో ఉన్నప్పుడు కూడ అదే భావన సహకార రంగంలో రాజకీయ ఇన్‌వాల్వ్‌మెంట్ తగ్గించాలనే ఉద్దేశ్యంతో సహకార రంగంలోని నిష్ణాతులతో, మేధావులతో, మరికొంత మంది పెద్దలతో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది ఆ వర్క్‌షాప్‌లోని ప్రొసీడింగ్స్ అన్నీ సాధ్యమైనంతవరకు అమలు జరిగేటట్టు నేను చాల ప్రయత్నం చేశాను సహకార చట్టంలో మార్పులు తెచ్చేందుకు ఆనాడు ప్రయత్నం చేశాను

భారతదేశ చరిత్రలోనే లేని విధంగా ఏకగవాక్ష విధానాన్ని ప్రవేశపెట్టామని 1987లో తెలుగుదేశం వారు గొప్పగా చెప్పుకొన్నారు ప్రవేశపెట్టారు ఎలక్షన్స్ నిర్వహించడం వరకు చేశారు కాని, స్వాప్ ప్యాటర్న్ విషయంలో కాని, మెర్జర్ విషయంలో కాని ఆనాటి ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని చెప్పక తప్పదు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, నేను మినిస్టర్‌గా ఉన్నప్పుడు, రిజర్వ్ బ్యాంక్ పర్మిషన్, నాబార్డ్ పర్మిషన్ తీసుకొని వచ్చి, సింగిల్ విండో పథకాన్ని ఫుల్-ఫ్లెడ్జ్ వ్యవస్థగా రూపొందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని మీకు ఈ సందర్భంగా మనవిచేసుకొంటున్నాను

అలాగే "లోనింగ్ ప్యాటర్న్" విషయానికి వస్తే, 1983-89 సంవత్సరాల మధ్యకాలంలో రైతులకిచ్చిన రుణాలు కేవలం 800 కోట్ల రూ లు మాత్రమే కాని గడిచిన 5 సంవత్సరాల కాలం తీసుకొంటే, లాంగ్ టర్మ్ లోన్స్ మరియు షార్ట్ టర్మ్ లోన్స్ రెండూ కలుపుకొంటే, 3170 కోట్ల రూ లు 1983-89 మధ్యకాలంలో లాంగ్ అండ్ షార్ట్ టర్మ్స్ లోన్స్ క్రింద ఇచ్చింది 1702 కోట్ల రూ లు ఈ విధంగా సహకార రంగం ద్వారా రైతులకు రుణాలకు రుణాలు అధికంగా ఇచ్చే పరిస్థితిని అభివృద్ధి చేశాం అయితే ఇది సరిపోతుందా అంటే సరిపోని విషయం ఇంకా అధికంగా ఇవ్వవలసి ఉంది అదేవిధంగా లోన్స్ రికవరీ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా ఉండవలసిన అవసరం ఉంది ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న వారందరూ చెప్పారు రైతుకు రావలసిన ఇంటరెస్టు రిబేట్ విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సహకార రంగంద్వారా రైతులకిచ్చే సబ్సిడీ దగ్గర దగ్గర 125 కోట్ల రూ లు కాగా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని ఏడు సంవత్సరాల్లో కేవలం 75 కోట్ల రూపాయలే కాని 1989 లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మిగిలిన 50కోట్ల రూపాయల సబ్సిడీని అనౌన్స్ చేయడం జరిగింది ఆ రోజున దేవీలాల్ ప్రవేశపెట్టిన ఏ ఆర్ డి ఏ స్కీమ్ క్రింద రాష్ట్రప్రభుత్వపు వాటా 175 కోట్ల రూ లు ఆ తరవాత ఇంటరెస్టు రేటు అయిదున్నర శాతం నుండి మూడున్నర శాతానికి తగ్గించడం వల్ల వచ్చే 38 కోట్ల రూపాయల బకాయిలు గాని మొత్తం 263 కోట్ల రూ లు కేటాయించి, గడిచిన 5 సంవత్సరాల్లో రైతులకు సబ్సిడీ ఇచ్చిన ఘనత కూడ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సభాముఖంగా తెలియచేసుకొంటున్నాను ఆ రోజున ఇక్కడ (ప్రతిపక్షంవైపు) కూర్చొని గొడవ పెట్టారు రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీని ఎప్పటి లోగా పే చేస్తారని? వెంటనే విజయభాస్కరరెడ్డిగారు ఒక నిర్ణయం తీసుకొని దానిని పే చేసేందుకు నిర్ణయం తీసుకొన్నారు అయితే వాటిని మీ (తెలుగుదేశం) ప్రభుత్వం రాగానే నిలుపుదల చేసింది కాబట్టి వెంటనే మీరు రైతులకు బకాయిలు చెల్లించవలసిన అవసరం ఎంతైనా ఉంది అదే విధంగా కరెక్టు టైమ్‌లో లోన్స్ కట్టిన వారికి సబ్సిడీ మీరు కూడా ఇవ్వాలి మీరు మళ్ళీ దానిని రివైవ్ చేస్తారా? మీ పద్ధతి ఏమిటో చెప్పాలి

అట్లాగే మీకు తెలుసు అధ్యక్షా, సహకారం రంగంలో ఎన్ సి డి సి ప్రోగ్రాం క్రింద కట్టిన గొడౌన్స్ ఇప్పటికీ నిరుపయోగంగానే ఉన్నాయి కాబట్టి వాటిని ఉపయోగం లోకి తెచ్చేందుకు కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది

అట్లాగే క్రొత్తగా ఎలక్టు అయినటువంటి సహకార రంగ బాడిస్‌కు కనీస బాధ్యతలు ఏమిటో తెలియజేయాలి ఎందుకంటే పేయిడ్-సెక్రటరీస్ విధుల నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి ఈ రోజున సహకార రంగం గురించి ఆలోచిస్తుంటే, వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ సహకార రంగం అనేదే మన రాష్ట్రంలో ఉండబోదేమోనని నా
12 10 డాట్ చాలాజిల్లాలలో యిటువంటి సొసైటీలతోబాటు కేంద్ర సహకార బ్యాంకులు
మ కూడ మూతబడే పరిస్థితి వచ్చింది చాలాచోట్ల ఈ పెయిడ సెక్రటరీల జీతాలకు సరిపడా ఆదాయం కూడా రావడం లేదు లోన్సునుంచి జీతాలిచ్చే పరిస్థితి వచ్చింది సొస్సైటీల సామర్థ్యం పెంచవలసిన అవసరం ఉంది ఆదాయం పెంచాల్సిన అవసరం ఉంది ఫెర్టిలైజర్స్ అడ్వాన్సు సిస్టంద్వారా మార్కెటింగు సొస్సైటీస్, నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్ ఇన్‌ఫుట్స్‌కు పెట్టుబడి పెట్టి వీటికి ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన అవసరం ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది

ఇకపోతే, ఫిషరీస్. ఈ మధ్యకాలంలో చాలా ప్రాధాన్యత దీనికి వచ్చింది ఏదయితే చిన్న డిపార్టుమెంటు అనుకున్నామో, అటువంటిది ఈ మధ్యకాలంలో ఆక్వాకల్చర్ విషయంలో ప్రాన్ కల్చర్ విషయంలో ఎక్స్‌పోర్ట్ పెరిగి ప్రాధాన్యత సంతరించుకున్నది మామూలు వ్యక్తులు స్వతం ఈ రంగంలో కోట్లాది రూపాయలు సంపాదించి మల్టి మిలియనీర్లు అయ్యారు ఇప్పుడు ప్రతి ఇండస్ట్రియలిస్టు ఆక్వాకల్చర్‌కు పోతున్నారు ఇంత యిదిగా యిది అభివృద్ధి చెందుతున్నా ప్రభుత్వపరంగా దీనిమీద శ్రద్ధమాత్రం చాలా తక్కువ. దీనికి కావాల్సిన టెక్నాలజీ విషయంలో గాని, రీసెర్చి విషయంలో గాని ప్రభుత్వ పరంగా చేయడం లేదు. 1990వ సంవత్సరంలో వరల్డు బ్యాంకు నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో బైవారిపాలెం, కృష్ణాజిల్లాలో పి డి పాలెం, ప్రకాశం జిల్లాలో సి జి పాలెం, నెల్లూరులో ఈపూరుపాలెంలలో ఫిషరీస్ డెవలప్‌మెంటు గురించి తీరప్రాంత అభివృద్ధికి 32 కోట్లు నిధులు సమకూరిస్తే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి, రీసెర్చికి దీనిని సమకూరిస్తే, ఆ డబ్బు బ్యాంకులో వేసుకుని కూర్చున్నారు దానికి గతంలో ఒక శాఖను ఏర్పాటుచేసి కమీషనరును అధిపతిగా పెట్టడం కూడా జరిగింది టెండర్సు స్టేజి వరకూ మాత్రం పనిచేశారు ఇంజనీర్సును యితర డిపార్టుమెంట్స్ నుంచి డెప్యుటేషను మీద తీసుకుని జీతాలు చెల్లించడం, కార్లు కొనుక్కోవడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు క్రియేట్ చేసు కోవడం వరకూ జరిగింది 31 కోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్‌కు సరెండర్ చేయడం జరిగింది ఆ 31 కోట్లూ వరల్డు బ్యాంకుకు యింకా వెళ్లలేదు ఇంకా ఢిల్లీలోనే ఆగిపోయి వుంది దీనిని తెప్పించుకుని రాష్ట్రంలో తీరప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి అది ఫారెన్ ఎక్స్ఛేంజి అభివృద్ధికి కూడా దోహదపడుతుంది ఈ విధంగా ఫిషరీస్ డిపార్టుమెంటు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను

తరువాత సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు. ఈ రోజు ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిందంటే దానికి ఈ డిపార్టుమెంటే కారణం 1982లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కరెడ్డిగారు సబ్సిడీ బియ్యం పథకం కింద రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎనౌన్సు చేసి, మధ్యాహ్న భోజన పథకం, సబ్సిడీ బియ్యం పథకం

ప్రవేశపెట్టడం జరిగింది 1983లో అధికారంలోకి వచ్చేక ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని తీసివేసి రూ 1 80 బియ్యాన్ని రూ 2 కు పెంచి "అన్నవరం" అని పేరుపెట్టి 1983 నుంచి 1989 వరకూ 7 సంవత్సరాలూ ఆ స్లోగన్‌తో ప్రభుత్వాన్ని నడిపిన పరిస్థితి దానిని ఒక మోయలేని భారంగా 1989 వరకూ భావించారే తప్ప చిత్తశుద్ధితో అమలుచేసిన పరిస్థితి లేదు బి జె పి మిత్రులు ఒక మాట చెప్పారు మీరు చేసినా, వారు చేసినా డబ్బులు మాత్రం మీవి కావని మీ జేబులలోంచి తీసి ఖర్చు చేసినవి కావు కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రిగారి జేబులో నుంచి గాని, స్వంత ఆస్తి నుంచి గాని తెప్పించినవి కావు ప్రజల డబ్బుతో చేసినవే

శ్రీ కె విద్యాధరరావు – తేడా ఏమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం పేదవాడికి కట్టుబడి వుంది కాంగ్రెసు పరిపాలన పట్ల ఉన్నవాడు యింకా వున్నవాడుగానూ, పేదవాడు మరింత పేదవాడిగానూ మారేడు

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ – ప్రజలు మనకు పరిపాలన అప్పగించింది ప్రజల నుంచి మనం కలెక్టు చేసిన దానికి మనం ట్రస్టీలుగా వుండటానికి మాత్రమే అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో పరిపాలన మీకు అప్పజెప్పారు. కాని ప్రభుత్వంలోకి వచ్చిన పరిపాలకులు నిస్వార్థంగా వుండాలి ఈరోజు కడుపు నింపితే చాలనేది కాదు మనం ఫ్యూచర్ జనరేషన్‌కు కూడా బాధ్యత వహించాలి రాష్ట్రంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అన్నిరంగాలలో అభివృద్ధి చేయాల్సిన అవసరం పాలకుల మీద ఉంది అప్పజెప్పిన బాధ్యత విషయం పరిపాలకులు గుర్తు చేసుకోవాలి పేదవాడు వరి అన్నం తినాలి భాగ్యవంతులతో సమానంగా వారికి అవకాశం కల్పించాలి సబ్సిడీ బియ్యంతోబాటు అభివృద్ధి కార్యక్రమాలు, నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం, ట్రాన్స్‌పోర్టు సౌకర్యం, ఎలక్ట్రిసిటీ సదుపాయం, రైతులకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, ఇన్‌పుట్స్, లోన్సు ఫెసిలిటీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చేయాల్సినవి పేదవాడిని విస్మరించకూడదని ఆరోజు సబ్సిడీ బియ్యం పథకం పెట్టడం జరిగింది

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఎట్లావుందో గుండెలమీద చెయ్యి వేసుకుని చెప్పండి సిటీలో రోడ్లపరిస్థితి ఏమిటి? మంత్రివర్యులను అడుగుతున్నాను గడచిన 5 సంవత్సరాలలో రాష్ట్రంలో వున్న రోడ్ల పరిస్థితి చూడండి కాంగ్రెసు ప్రభుత్వం ఏం చేసిందని అన్నారు 1983కు ముందు, 1983 నుంచి 1989 వరకూ వున్న రోడ్ల పరిస్థితిని ఎవర్ని అడిగినా చెబుతారు మిత్రపక్షాల వారిని అడిగినా చెబుతారు సిటీలో రోడ్లనుకూడా ఎలా అభివృద్ధి చేశామో చెబుతారు అట్లాగే ఈ రాష్ట్రంలో బియ్యం కిలో 2 రూపాయల నుంచి రూ 3 50కి పెంచినపుడు నేను మంత్రిగా క్యాబినేట్‌లో ఉన్నాను చర్చకు వచ్చినపుడు, రేటు పెంచితే మళ్లీ ఎన్ టి రామారావుగారు బయల్దేరి తను అధికారంలోకి వస్తే రెండు రూపాయలకే యిస్తానని చెప్పే ప్రమాదం ఉందని నేను ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది కాని 1989వరకూ కూడా తెలుగుదేశం ప్రభుత్వం రెండురూపాయలకు బియ్యం యిస్తూ కూడా అధికారాన్ని ఎందుకు కోల్పోయిందో సమీక్షించుకోవలసిన అవసరం ఉంది రెండు

12.20 మ. రూపాయలకు కిలో బియ్యం యిచ్చినంత మాత్రాన సరిపోదు రాష్ట్రంలో భావితరాల అభివృద్ధికి కావలసిన పరిశ్రమలను ఆపారు విద్యుచ్ఛక్తి లేదు రోడ్లు ఆపారు ఎంప్లాయ్‌మెంట్ మీద బ్యాన్ పెట్టారు పేదలకు ఇచ్చే ఇళ్ళమీద బ్యాన్ పెట్టారు కెనాల్స్ అన్నీ పూడిపోయాయి ఇవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా ఒక్క రెండు రూపాయలకు కేజి బియ్యం ఇస్తేనే సరిపోదు ప్రజలు పరిపాలనను మనకు అప్పజెప్పినప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసిన అవసరం ఉన్నది మనం ఏదో ప్రజలకు ఆశ చూపించి పబ్బం గడుపు కోవడం కాదు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అది కాదు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్నా, లేకపోయినా ప్రజలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ముందుకు తీసుకువెళ్ళడానికే ప్రయత్నం చేస్తుంది రైతులకు రెండు రూపాయలకు కిలో బియ్యం మూడున్నర రూపాయలు చేసేనాటి పరిస్థితి ఆ రోజున క్యాబినేట్‌లో వచ్చిన చర్చ ఈ రోజున సభ ముందు వుంచుతున్నాను ప్రజలు మనకు పరిపానను అప్పజెప్పారు కాబట్టి కేజీకి రూపాయిన్నర సబ్సిడీ ఇచ్చి ఈ బియ్యం పథకాన్ని కంటిన్యూ చేస్తూ తతిమ్మా పథకాలను కూడా అభివృద్ధి చేయాలని అనుకున్నాము కానీ మరల రెండు రూపాయలకు కిలో బియ్యం పేదవాళ్ళకు ఇస్తామని 1994వ సంవత్సరంలో తిరిగి అదికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. ట్యాక్స్‌లు పెంచము అని చెప్పి పెంచారు తరువాత వీడింగ్ అవుట్ కార్డుల పేరుమీద ప్రతి జిల్లాకు ఒక లక్ష దరఖాస్తులు మీరు అధికారులకు పంపారా, లేదా? ఈ రాష్ట్రంలో 10 నుంచి 15 శాతం కార్డుల వరకు వుంచే పరిస్థితి తీసుకురావాలని, అదికారులకు ఇచ్చిన ఆదేశాల మీదనే మీరు పంపించిన దరఖాస్తులు వి.ఎ ఒ లకు చేర్చడం వి ఎ ఒ లు వాటిని ఫిలప్ చేసి వీడింగ్ అవుట్ పేరుమీద ఈ రాష్ట్రంలో ఏ చెట్టు క్రింద వుండే వాడికో కార్డులు ఇచ్చే ఉద్దేశ్యం పెట్టుకున్నారు మొన్న జరిగిన లోకల్ బాడీస్ ఎన్నికల్లో దాని ఎఫెక్ట్ చూసి మరల వెనక్కు తీసుకోవడం జరిగింది ఈ రోజుకు అయినా మీరు ఎలిజిబుల్ అభ్యర్థులకు కార్డులు ఇస్తారా? మొన్న మంత్రిగారు సమాధానం చెబుతూ కేంద్రప్రభుత్వం నుంచి ఒక్క రూపాయికూడా సబ్సిడీ రావడం లేదని చెప్పారు కానీ ఐ టి డి ఎ డి పి ఎ ప్రోగ్రాముల క్రింద దగ్గర దగ్గర 236 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి దీనిలో సబ్సిడీ వున్నదా, లేదా? దీనిక్రింద దగ్గర, దగ్గరగా 128 మండల్స్ ఎ టి డి ఎ ప్రోగ్రాము క్రింద, కవర్ అవుతూ దగ్గర, దగ్గరగా ఐ టి డి ఎ ప్రోగ్రాం క్రింద 1655 ఫేర్ ప్రయిస్ షాప్స్, డి పి ఎ ప్రోగ్రాం క్రింద 6378 ఫేర్ ప్రయిస్ షాప్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చు సబ్సిడీ క్రింద కవర్ అవుతున్నాయి అలాగే దగ్గర దగ్గరగా అవుట్ ఆఫ్ 99 లక్షల 25 వేల 901 కార్డ్సులో 28 లక్షల 8 వేల 854 కార్డ్సు దీని క్రింద కవర్ అవుతున్నాయి దానిలో ప్రొక్యూర్‌మెంట్ రేటు ఇష్యూ ప్రైజ్ విషయంలో కూడా క్వింటాల్ ప్రొక్యూర్‌మెంట్‌కు 50 రూపాయిల సబ్సిడీ కేంద్రప్రభుత్వం ఇస్తున్నది. అలాగే ఈ రోజున ఎలిజిబుల్ వుండి దరఖాస్తులు పెట్టుకున్న సోదరులు చాలామంది వున్నారు వారికి కూడా కార్డులు యివ్వవలసిందిగా ఇచ్చేటట్లు అయితే ఎప్పటి లోపల ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను అలాగు మూడు నెలల నుంచీ కూడ రెండు రూపాయలకు కిలో బియ్యం కోసం ఎన్నో కోట్ల రూపాయల విరాళాలు సేకరించారు. అవి దేనికి ఖర్చు పెడుతున్నారు అనే విషయం ప్రజలకు చెప్పవలసిన అవసరం వున్నది అప్పులు అమ్ముకతా మంటున్నారు భావితరాలకోసం మనం ఈ రాష్ట్ర అభివృద్ధికోసం పెట్టుకున్న

ప్రభుత్వ స్థలాలు కూడా ఈ రోజు వారి పబ్బం గడుపుకోవడం కోసం అన్నీకూడా అమ్మి వేస్తామనే పరిస్థితి పెట్టారు ఈ స్కీము క్రింద ప్రభుత్వ ఆస్థులు అమ్ముతాము అంటున్నారు ఈ స్కీము క్రింద ఉద్యోగస్థులను కూడా జీతం విరాళంగా ఇవ్వమంటున్నారు మరి కోట్ల రూపాయలు ఈ పేరుమీద ఈ రోజున ప్రతి జిల్లాలో వసూలు చేస్తున్నది ప్రభుత్వానికి చేరుతున్నాయా? ప్రతివాడు బయలుదేరి అన్నగారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తాము అన్నారు దానికి కావలసిన విరాళాలు ఇవ్వాలని వ్యాపారస్థులను ఈ రోజు రాష్ట్రంలో స్క్వీజ్ చేస్తున్న పరిస్థితి ఉంది దానికి మరి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు ఎంత విరాళాలు వసూలు అవుతున్నాయి ఈ విరాళాలు అన్నీ ఎక్కడకు పోతున్నాయో చెప్పవలసిన అవసరం ఉన్నది ఈ రోజు మిత్రులు ఒకరు రెయిజ్ చేశారు ఈ రాష్ట్రంలో ఇచ్చే రెండు రూపాయలకు కిలో బియ్యం ఎక్స్‌పోర్ట్ అవుతూ పట్టుబడ్డాయని అన్నారు మరి వీటన్నిటికీ ఏమి చర్యలు తీసుకుంటున్నారు మేము ఈ రాష్ట్రంలో క్రొత్తగావచ్చే షాపులు అన్నీ కూడా మహిళలకు ఇవ్వాలనే నిర్ణయం ఆ రోజున కోట్ల విజయభాస్కరరెడ్డిగారు తీసుకున్నారు మరి క్రొత్త షాపులు ఎక్కువగా పెట్టవలసిన అవసరం వున్నది వాటిని కూడా పెట్టి మహిళలకు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది ఫారెస్ట్ విషయానికి వచ్చినప్పుడు ఈ రోజున స్మగ్లింగ్ వల్ల స్మగ్లర్స్ అడవులు కొట్టి వేస్తున్నందున ఈ రోజున రాష్ట్రంలో వున్న పర్యావరణానికి ముప్పు ఏర్పడే పరిస్థితి ఉన్నది ఈ ఫారెస్ట్‌లలో జరిగే స్మగ్లింగ్‌ను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ట్రీ పట్టాస్ పేరుమీద సోషల్ ఫారెస్ట్ పేరుమీద పర్యావరణం రక్షించడానికి వేప కానీ, గానుగ కానీ ఏ చెట్లు అయితే కాలుష్యాన్ని నిర్మూలించడానికి దోహదం చేస్తాయో ఆ చెట్లను పెంచాలి ఖాళీగా వున్న కొన్ని లక్షల హెక్టార్ల భూములు ఫారెస్ట్ రిజర్వ్ భూమి క్రింద పెండింగ్ వున్నది వాటినన్నిటిని కూడా చెట్టుపట్టాలద్వారా గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఇచ్చి వాళ్లకు వృత్తి కల్పించవలసిన అవసరం ప్రభుత్వంమీద ఉన్నది దానిని కూడా ఒకసారి దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సపోర్ట్ చేయవలసిన పరిస్థితి ఉన్నది కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనేక రకాలైన నిధులు దీనికి వస్తూ వుంటాయి వాటిని కూడా ఉపయోగించుకుని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నదని చెబుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.– అధ్యక్షా, మన రాష్ట్రంలో, యావత్ భారత 12-30
దేశంలో, అత్యధిక జనాభా తమ మనుగడ సాగించుకోడానికి, జీవితాన్ని కొనసాగించు ఉ
కోడానికోకాకుండా, జీవిత సమస్యల పరిష్కారం చేసుకోవడానికి, జీవనప్రమాణాన్ని పెంచు కోడానికి, అత్యంత ఆశక్తితో, ఆందోళనతో, వ్యవసాయరంగాన్ని తమ ప్రధాన కార్యరంగంగా ఎంచుకుని పనిచేస్తున్న విషయం మీ అందరికి తెలియనిది కాదు అత్యంత ప్రధానమైన ఆర్థికరంగం, జీవనరంగం – వ్యవసాయం ఈ వ్యవసాయ రంగంపట్ల స్వాతంత్ర్యనంతరం 45 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం తరువాత, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక పూర్తి చేసుకునే సందర్భంలో కూడా ఈనాడు మనం ఒకసారి తిరిగి చూస్తే, వ్యవసాయ రంగానికి జాతీయ ఆర్థిక విధానంలో ఇవ్వవలసిన పాత్ర ఇవ్వలేదని, ఇది కేవలం పారిశ్రామిక

రంగానికి ఉపకరణాలను తయారు చేసేటటువంటి అనుబంధమైన వ్యవస్థగా తప్ప, ప్రధానమైన వ్యవస్థ కాదనే విషయాన్ని స్పష్టంగా ఇప్పటికి మనం చూస్తూనే ఉన్నాము దీని కారణంగానే వ్యవసాయాభివృద్ధి లేదు గ్రామీణ ప్రజల జీవిత సమస్యలలో పరిష్కారం లేదు పేదరికం నిర్మూలన కావడం లేదు పేదరికం రోజురోజుకూ పెరిగిపోతోంది పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు ఎన్ని పెట్టినప్పటికీ, పేదరికం మరీ పెరిగిపోతుండడానికి ప్రబల కారణం వ్యవసాయరంగంపట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బాధ్యతా రాహిత్యమైన ధోరణే వ్యవసాయ రంగం యొక్క ప్రాశస్థ్యత, ప్రాధాన్యత గురించి అవగాహన లేనటువంటి, అర్థరహితమైనటువంటి విధానాలవల్లనే ఈనాడు ఈ దేశంయొక్క ఆర్థిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతున్నదని మనవిచేయక తప్పదు

కేంద్ర బడ్జెటు చూస్తే, రు 2,855 కోట్లు గత సంవత్సరం కేటాయిస్తే, రు 3,220 కోట్లు ప్రస్తుత సంవత్సరం కేటాయించారు లక్షన్నర కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్‌లో 2 శాతం వ్యవసాయంమీద కేటాయించారు మరి వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రరాష్ట్రంలో మనం దీని గురించి ఏమైనా చెప్పుకోదగిన మార్పులు చేశామా అంటే, మన బడ్జెట్‌లో కూడా సుమారు 130 కోట్లు పెడుతున్నాము అది కూడా 2 శాతమే ఈ మొత్తం రాష్ట్ర, దేశ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించబడింది చెరి 2 శాతమా? ఈ ప్రశ్న మనం వేసుకుంటే, సమాధానం మనంచెప్పుకోగలమా? ఇప్పుడిప్పుడే, ఈనాడు ఈ బడ్జెట్‌లో చెప్పుకోవడం సాధ్యం కాదని నాకు కూడా తెలుసు ఈ అంకెలలో మనం చూసేది, 45 సంవత్సరాల వ్యవసాయరంగం గురించి బాధ్యతా రహితమైన పారిశ్రామిక రంగానికి అనుబంధమైన బలహీనమైన రంగంగా చూడడంవల్లనే ఈ సాచివేత కాని, నిర్లక్ష్యం కాని జరిగింది దీనిని ఇప్పుడిప్పుడే సంస్కరించడం సాధ్యపడుతుందని నేను నమ్మడం లేదు మౌలికమైన మార్పురావాలి ఆలోచనా విధానంలో మార్పు రావాలి ఈ దేశం యొక్క ప్రత్యేకత ఏమిటి, వ్యవసాయం యొక్క ప్రాధాన్యత ఏమిటిఅనే దానిమీద చాలా సమగ్రమైన చర్చ జరిగి, ప్రణాళికా రూపకంగా, పాలసీగా తీసుకుని మౌలికమైన మార్పు తెస్తే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదు మన భారతదేశంలో వ్యవసాయ భూమి 33 కోట్ల ఎకరాలు ఉంది సాగు చేయవలసిన 33 కోట్ల ఎకరాల భూమిలో సుమారు 15, 16 కోట్ల ఎకరాల భూమి బీడుగా ఉంది కల్టివేట్ చేయడంలేదు వ్యవసాయం చేయడానికి అనుగుణ్యమైన భూమి అనేకానేక కారణాలవల్ల, నిర్లక్ష్యంవల్ల వ్యవసాయంలోకి తేబడలేదు 15, 16 కోట్ల ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు

మన రాష్ట్రంలో 2 75 కోట్ల ఎకరాల భూమిలో ఒక కోటి ఎకరాల భూమి ఈనాడు 'వేస్ట్ ల్యాండ్'గా ఉంది నిష్ప్రయోజనంగా ఉంది అభివృద్ధి చేయబడడానికి నోచుకోలేదు భూమి పరిస్థితి ఇలా ఉంటే, మరి వ్యవసాయం చేసేవారు లేరా? భారతదేశంలో ఈనాడు 3 కోట్లమంది నిరుద్యోగులున్నారు 3 కోట్ల మంది నిరుద్యోగులలో 2 70 కోట్ల మంది గ్రామీణ నిరుద్యోగులే వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపైన బ్రతక గలిగే యువతీయువకులు ఈనాడు తమ శ్రమ శక్తిని ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు వారికి భూమి లేదు వ్యవసాయాన్ని సంస్కరించే నాధుడు లేడు ఆంధ్రదేశంలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉంటే, 20, 22 లక్షల మంది గ్రామీణ నిరుద్యోగులే

కోటి ఎకరాల భూమి ఉంది దానిని పదును వేయవచ్చు సాగులోకి తేవచ్చు భూ సంస్కరణల ద్వారా వారికి భూమిపై హక్కు తేవచ్చు మన దగ్గర ఉన్న లోపం ఏమిటంటే, "అన్నీ ఉన్నాయి కాని అల్లుడి నోట్లో శని" అన్నట్లు – పాలక వర్గాలు ఈవాళ ఒక పాలక వర్గం కావచ్చు నిన్న ఒక పాలక వర్గం కావచ్చు కాని మౌలిక సమస్యల పరిష్కారంలో, ఈ దేశంలో ఉన్న పేదరిక నిర్మూలన విషయంలో నూతన మార్గాన్ని నిర్దేశించుకోవడం లేదు ఈ భారతదేశం యొక్క సంపాదన ప్రధానంగా వ్యవసాయం ద్వారానే సమకూరుతున్నది నిరుద్యోగ సమస్య వ్యవసాయం ద్వారానే ప్రధానంగా పరిష్కారం అవుతుంది అనే అవగాహన లేదు దాని ఫలితంగా ఈనాడు మనం ఎంత చర్చించినప్పటికీ నిష్ప్రయోజనం 2 శాతం వ్యవసాయానికి బడ్జెట్‌లో కేటాయించి సమస్యలు పరిష్కారం కావడం లేదు అంటే దానికి సమాధానం చెప్పే సమస్య లేదు అందుకే ఈ సమస్య పైన చాలా బాధ్యతగా, చాలా లోతుపాతులతో కూడిన వ్యూహాన్ని, వ్యూహ రచన కొరకు క్రొత్త పద్ధతులలో ఆలోచించాలని కోరుతున్నాను

వ్యవసాయంలో ప్రధానమైన సమస్య నీటివనరుల సమస్య ఈ నీటివనరుల కొరకు మేజర్ ప్రాజెక్టులు మీడియం ప్రాజెక్టులు, మైనర్ ప్రాజెక్టులు కడుతూనే ఉన్నాము ఇప్పుడు చర్చ దాని గురించి కాదు కాబట్టి నేను ఆ వివరాలలోకి పోను భూగర్భ జల వనరులద్వారా చేయబడే వ్యవసాయం చూస్తే 33, 35 శాతం ఆంధ్రదేశంలో అన్ని పద్ధతులలోనూ వ్యవసాయం చేయబడే శాతం చూస్తే, 25 శాతం భూమిని ఆంధ్రదేశంలో నీటి సాగు క్రిందికి తేగలం మిగిలిన 60 శాతం భూమి మెట్టసేద్యంలో – మరింత వెనుకబడిన ప్రాంతాలు అయిన రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలో ఉన్న మెట్ట ప్రాంతాలవల్ల వ్యవసాయంలో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి దానికి అవసరమైన శాస్త్రీయమైన మెట్ట వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెడితేనేగాని వ్యవసాయోత్పత్తి పెరగదు ఆంధ్ర రాష్ట్రంలో ఉత్పాదకత చూసుకుంటే, ఎన్ని సంవత్సరాలు చూసుకున్నా ఇలాగే ఉంటుంది యావరేజ్‌గా ప్రతి సంవత్సరం ఉత్పాదకత రెండున్నర లేక 3 శాతం పెరుగుతున్నది భారత దేశంలో కూడా ఇది అంతే ఉన్నది 2 7, 2 8 లేక 3 శాతం ఈ పెరుగుదలను జనాభా పెరుగుదలతో కంపేర్ చేస్తే, జనాభా పెరుగుదల కూడా ఒకసారి ఎక్కువగా ఉంటుంది ఇటీవలి కాలంలో, గత 5 సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తుల పెరుగుదల 3 శాతానికి వచ్చేసిందని చాలా సంతోషంగా చెప్పుకుంటున్నాము వ్యవసాయ శాస్త్రవేత్తలు అర్థ శాస్త్రవేత్తలు చెప్పేది ఈ ఉత్పత్తి పెరుగుదల 4 శాతానికి చేరుకుంటే, మన దేశంలో సంపాదన పెరుగుతుంది, పేదరికం తగ్గుతుంది చేతినిండా పని దొరుకుతుంది అని అందుచేత వ్యవసాయంలో ఉత్పత్తి రేటు పెంచవలసిన బాధ్యత మనమీద ఉంది వ్యవసాయం యొక్క ఉత్పత్తి రేటు పెంపుదల గురించి మనం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ భారత దేశంలో వ్యవసాయం – అందులో ప్రత్యేకించి మన ఆంధ్రదేశంలో కొంచెం ముందడుగులో ఉన్నప్పటికీ చెప్పుకోదగ్గ సంతృప్తికరంగా లేదు ప్రపంచ వ్యాప్తంగా ఈ ఉత్పత్తిలో మన ర్యాంకు ఎంత అంటే, వరి పంటలో మన భారతదేశం రెండవ ర్యాంకులో ఉంది సాగు భూమి ఉంది శ్రమ చేసే కార్మికులు ఉన్నారు కాబట్టి ప్రపంచ పంటలతో పోలిస్తే, పంట యొక్క పరిమాణంలో రెండవ ర్యాంకు కాని ఉత్పాదకతలో 54వ ర్యాంకు

12.40 మ. గోధుమల విషయంలో ప్రపంచవ్యాప్తంగా చూసినట్లయితే మన భారతదేశం రెండవ శ్రేణిలో ఉంది కానీ ఉత్పాదకతలో 38వ స్థానంలో ఉన్నాము ఇక వేరుశనగ ఇది మనకు రోజూ ఉపయోగపడుతుంది. దీనివిషయంలో మనం ప్రపంచంలో మొదటి శ్రేణిలో ఉన్నాము కానీ ఉత్పాదకతలో 72వ స్థానంలో ఉన్నాము బాగా ఉత్పత్తి చేస్తున్నాము రాయలసీమలో కర్నూలు, కడప ఎక్కడ చూసినా ఈ పంటే ఉంది అని సంతోషిస్తే అది అర్థ రహితం కానీ ఇంకా శాస్త్రీయంగా పండించినట్లయితే 72వ స్థానం మాత్రమే కాదు రెండవ స్థానానికి కూడా రావడం వాస్తవం ఈ విధంగా అయితే ఎన్నో వేల కోట్ల రూపాయలు మనం పొందవచ్చు మన జాతీయ సంపద ఎంత పెరుగుతుందో ఆలోచించు కోవాలి జ్యూట్ విషయంలో మొదటి శ్రేణిలో ఉన్నాము ప్రపంచవ్యాప్తంగా 10వ స్థానం ఆక్రమించాము టొబాకోలో 3వ శ్రేణిలో ఉన్నాము, ప్రపంచ ఉత్పాదకతలో 42వ స్థానం ఆక్రమించాము భారతదేశంయొక్క జాతీయ సంపదను పెంచుకోడానికి పారిశ్రామిక రంగంలో పోటీలేదు ప్రపంచవ్యాప్తంగా పోటీపడి అభివృద్ధి చేయాల్సినది పారిశ్రామిక రంగానికి సంబంధించిన పెట్టుబడి, అవసరమయిన సాంకేతిక నైపుణ్యం దానితో పోల్చినప్పుడు అందులో 10వ శాతం పెట్టుబడి పెడితే, పారిశ్రామికరంగాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమయిన పెట్టుబడిలో 10 శాతం వ్యవసాయానికి మళ్లిస్తే ఈ భారత జాతీయ సంపదలో ఎన్నో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చు 5 సంవత్సరాలలోనే ఈ భారతదేశంయొక్క జాతీయ సంపదలో 50 శాతం ఆదాయాన్ని పెంచవచ్చునని ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు వ్యవసాయరంగం అంత ప్రాధాన్యమయినది కూరగాయలు, పూలు, ధాన్యాలు, నూనెగింజల్లో ఏవయినా కూడా పెంపొందించుకోవచ్చు ఎంతో విస్తృతమయిన ప్రకృతి సంపద, భూమి, మానవ వనరులు ఉన్నప్పుడు నేను ఇంతకుముందు మనవిచేసినట్లు మన ఆలోచనా లోపం, ప్రయత్నలోపం తప్ప బడ్జెట్ కేటాయించే బాధ్యత విస్మరించడం తప్ప వేరేది లేదు రు 1000/- కోట్లు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా తీసుకోవడం జరిగింది ఇప్పటికి కేవలం 40 నుండి 45 శాతం వ్యవస్థాపూర్వకమయిన సహకార సంస్థలద్వారా లేదా నేషనలైజ్డ్ బ్యాంకులద్వారా రైతులకు అప్పులు దొరుకుతున్నాయి మిగతాది యితర ప్రైవేట్ వ్యాపారస్థులు వడ్డీ వ్యాపారస్థులు ద్వారా సంపాదించుకోవాలి వ్యవసాయదారులు సన్న, చిన్నకారు రైతులు ఏ విధంగా డబ్బు సంపాదించుకుంటారు ఏ విధంగా వడ్డీలు చెల్లించుకుంటారనేది అందరికీ తెలిసిన విషయం నేను చెప్పవలసిన అవసరం లేదు సైన్స్ ఎండ్ టెక్నాలజీ విషయంలో మన దేశంలోనూ, మన రాష్ట్రంలోనూ వ్యవసాయ పరిశోధనపైన ఖర్చు పెడుతున్నాము అనేక అగ్రికల్చరల్ యూనివర్సిటీలు ఉన్నాయి అవి చాలా బాగా పని చేస్తున్నాయి అందులో వారంతా చాలా కష్టపడుతున్నారు వారికి ఇచ్చే డబ్బు ఎంత? పరిశోధన మీద కొనసాగించే డబ్బు ఎంత? ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయ పరిశోధనపైన రెండునుంచి 3 శాతం ఖర్చు పెడుతూఉంటే అభివృద్ధి చెందుతున్న దేశాలలో 0 6 శాతం ఖర్చు పెడుతూ ఉంటే భారతదేశంలో అందులో సగం అంటే 0 3 శాతం ఖర్చుపెడుతున్నారు వ్యవసాయ పరిశోధన, శాస్త్ర సాంకేతికాభివృద్ధిపైన అవసరమయిన పెట్టుబడి పెట్టకుండా నూతన విధానాలు తయారుచేయకుండా, క్రిమిసంహారక మందులు ఎరువులు మొదలయిన వాటిగురించి పరిశోధనలు చేయకపోతే ఎలా? మొదలు చెప్పినట్లు

వ్యవసాయ రంగంప్పై సవతి తల్లి ప్రేమ తప్ప ప్రధానమయిన జీవనరంగంగా అభివృద్ధి చేయకపోవడం, ప్రభుత్వం గుర్తించకపోవడం ప్రధాన కారణం. ఇది స్టేట్ సబ్జెక్టే కావచ్చు కానీ రాష్ట్ర, కేంద్రాల మధ్య సంబంధాలు రాజ్యాంగబద్ధంగా కానివ్వండి అనేక కారణాలవద్ద కానివ్వండి పూర్తిగా పెనవేసుకొనిపోయి వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడానికి ఏ రాష్ట్రానికి తగిన డబ్బు దొరకడం లేదు దేశవ్యాప్తంగా కేంద్రం రు 2,000 కోట్లు పెట్టారు అందులో మన వాటా తీసుకొని మిగతాది అప్పు తీసుకొని నిపుణులప్పైన, మిగతా కార్యక్రమాల మీద ఖర్చుపెట్టుకోవాలి కానీ దీనిమీద వనరులు ప్రత్యేకంగా సంపాదించుకునే అవకాశం లేదు కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో మౌలిక మార్పులు వచ్చి రాష్ట్రాలకు జాతీయాదాయంలో తగిన వాటా ఇస్తే తప్ప వ్యవసాయ రంగంప్పైన మనం కేటాయించే అవకాశం లేదు కాబట్టి ఈ మౌలిక విషయాలు తమ దృష్టికి తెస్తున్నాను దీనికి ఒక మౌలికమయిన నూతన వ్యవసాయ విధానం అవసరం. జనతాదళ్ ప్రభుత్వం ఉన్నప్పుడు పారిశ్రామిక విధానంతోబాటు, వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెడతామని వ్యవసాయ విధానంలో భూమి, నీటివనరులు, పరపతి, సాంకేతిక నైపుణ్యత, ఉత్పాదకత వీటి అన్నింటినీ బాగా కేంద్రీకరించి భారతదేశంలో వ్యవసాయ విప్లవాన్ని తీసుకువస్తామని చెప్పడం జరిగింది వారు చేస్తారో లేదో చూద్దామని అనుకున్నాము కానీ వారు ఒక పని చేశారు అప్పులు రద్దు చేశారు రైతులమీద భారం కొంత తగ్గింది అనేక వాటిలో కుంభకోణాలు జరిగాయి ఏమయినప్పటికి అంతటిలో ఆగి పోయింది. కానీ వ్యవసాయం గురించి ఇప్పటికి కూడా ఆలోచన ప్రారంభం కాలేదు. ప్రధానమంత్రి శ్రీ పి వి నరసింహారావుగారు వచ్చికూడా దాదాపు 4 సంవత్సరాలు అయ్యింది నూతన పారిశ్రామిక విధానం అన్నారు నూతన ఆర్థిక విధానం అన్నారు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – అనలేదు

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:– అనలేదు, నూతన వ్యవసాయ విధానం మాట ఎత్తలేదు తమకు తెలియనిది కాదు ప్రభుత్వ ఉద్యోగస్థులు కాని, పరిశ్రమలలో పనిచేసే కార్మికులుకానీ, గనులలో పనిచేసే ఉద్యోగులుకానీ అందరినీ పోలిస్తే 10 శాతం జనాభా లేరు కానీ ఈ 10శాతం జనాభా దేశసంపదలో 60 శాతం పెట్టుబడిని సంపాదిస్తున్నారు. కానీ 30 నుండి 32 శాతం దేశసంపదలో పెట్టుబడి వాటా ఉన్న వ్యవసాయరంగానికి 70శాతం జనాభా ఉన్నారు వీరంతా గ్రామీణ ప్రాంతంవారే వారిని కాపాడుకోవాలంటే, వారి జీవనప్రమాణాలు కాపాడుకోవాలంటే ఉత్పత్తిలో వారి భాగస్వామ్యం పెరగాలంటే వ్యవసాయరంగాన్ని రాష్ట్రవిధానాన్ని రూపొందించే బాధ్యత తీసుకోకతప్పదు దీనిని పూర్తిగా కేంద్రప్రభుత్వం విస్మరించింది దానికి కారణం పారిశ్రామిక రంగం అని చెప్పడం, ఆర్థిక విషయాలప్పైన మాట్లాడడంతప్ప వ్యవసాయరంగం గురించి ఎంత వనరులు కేటాయించాలి ఏ విధంగా ఆదాయాలు పెంచాలనే సమస్య పరిష్కారం కాలేదు అందుకు ఈనాడు వ్యవసాయరంగం ఈ విధంగా దెబ్బతిన్నది భారతదేశంలో స్వయంపోషకత్వం పెరిగింది బెంగాల్‌లో మాదిరి కరువుకాటకాలు రాలేదు అయితే ఈనాడు గ్రామసీమలలో

ఉన్న ప్రజలు దాదాపు 20 నుండి 35 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉండి పౌష్టికాహారం లేక రెండు పూటలా భోజనంలేక, కూరగాయలు, పాలు లేక అవసరమయిన ప్రమాణంలో నూనె దొరకక ఉంటున్నారన్న సంగతి అందరూ అర్థం చేసుకోవలసిన విషయం స్వయం పోషకత్వం వచ్చిందని, ఎగుమతి చేయగలుగుతామని చెప్పుకోవడం అవాస్తవం, సత్యదూరం, ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం కాదు ప్రజలకు సరయిన ఆహారం దొరకడం లేదు ఉపవాసాలుండేవారు ఉపవాసాలు లేకపోవచ్చు, రెండు రోజులకోసారి భోజనం చేసేవారు ఒక రోజు తినవచ్చు, మొక్కజొన్న, ఇతర ధాన్యాలతో బ్రతికేవారు ఈనాడు అన్నం తినవచ్చు మార్పు వచ్చింది అంతే తప్ప ఆహార సమస్య పరిష్కారం అయ్యిందని పౌష్టికాహారం లభిస్తోందని వారి భార్యాబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని, వైద్యసౌకర్యాలు బాగున్నాయని చెప్పుకోడానికి వీలులేదు పెట్టుబడులు తగ్గిపోతున్నాయి ఈనాడు 18 కోట్ల టన్నులు పండిస్తున్నారు దాదాపు ఒక కోటి డెబ్బై ఎక్కువ టన్నులు మనం పండిస్తున్నాము రెండు మూడు సంవత్సరాలు చూసినట్లయితే పెరుగుదల ఏమీ లేదు రెండు నుండి 3 శాతం మించి పెరగడం లేదు

12 50 మ అధ్యక్షా, ఈ సందర్భంగా మనవిచేస్తూ మన భారతదేశంలో 35 కోట్ల హెక్టార్ల సేద్యపు భూమివుంటే మనకంటే దాదాపు 8, 10 కోట్ల హెక్టార్లు తక్కువ సేద్యపు భూమి వున్నటువంటి చైనాదేశం విషయం చెప్పుకోవలసివస్తే మనదేశంలో 18, 20 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తుంటే చైనాలో 40 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు పండిస్తున్నారు అంటే మనకంటే రెట్టింపు పండిస్తున్నారు అక్కడి సేద్యపు భూమేమో మనకంటే తక్కువ, ఉత్పత్తేమో మనకంటే రెట్టింపు ఉంది 40 కోట్ల టన్నులు పండి మేము అక్కడికి వెళ్ళి వచ్చాం కూడా ఇది ఎట్లా సాధ్యమైంది? వాళ్ళేమీ మాయలుకాదు నీటివనరులు కల్పించారు ఎరువుల సౌకర్యం కల్పించారు. ఉత్పత్తికి సంబంధించిన అనేక శాస్త్రీయమైన మార్పులు తీసుకువచ్చారు అందులో రైతుల ప్రత్యక్ష పాత్ర ఉంది. ప్రభుత్వానికి ప్రజలమీద విశ్వాసం ఉంది, ప్రజలకు ప్రభుత్వంమీద విశ్వాసం ఉంది అందరూ కలిసి మనదేశం, మన భూమి, మన ఊరు, మన గ్రామం అని ఐక్యమత్యంతో పనిచేస్తున్నారు అలాంటి మంచి మార్గాన ప్రపంచంలోని ఇతరులు పోవడంలేదా. అది మనకు గుణపాఠం కాకూడదా? ఇంకా ఎన్నాళ్ళు ఈ విధంగా నిర్లక్ష్యంగా బాధ్యతారహితంగా కేంద్రం రాష్ట్రాలను వేలుపెట్టి చూపిస్తే, రాష్ట్రాలు కేంద్రాన్ని వేలుపెట్టి చూపిస్తే ఇక దానికి బ్రేక్ ఎక్కడ అని ప్రశ్నిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు చాలా ఉత్సాహంగా ఉన్నారు అవును, రాష్ట్రం కేంద్రంయొక్క సహాయంలేనిదే అడుగు ముందుకు వెళ్ళలేదు ఇబ్బందులు చాలా ఉన్నాయి మన రాష్ట్రానికి నూతన వ్యవసాయ విధానం ప్రకటించండి. కర్నాటక రాష్ట్రంలో కొద్దికాలంలోనే నూతన వ్యవసాయ విధానాన్ని ప్రకటిస్తామని అక్కడి వ్యవసాయ మంత్రి బెంగుళూరులో చెప్పారు భూమితో సహా, నీటి వనరులతో సహా, ఎరువులతో సహా, క్రెడిట్‌తో సహా అన్ని రంగాల్లోనూ నూతనత్వం ఎట్లా వస్తుంది? ఏ విధంగా వనరులు కేటాయిస్తాం, ఏ విధంగా అభివృద్ధి చేస్తాం ఉత్పత్తిని పెంచుదాం అనేది ఆలోచించి, నాలుగుశాతం ఉత్పత్తిని పెంచాలనే సంకల్పం కట్టుకొని ఒక నూతన వ్యవసాయ విధానానికి రూపకల్పన చేయండి దానికొరకు ప్రత్యేకమైన శాస్త్రవేత్తలను పెట్టండి, 2, 3 మాసాలలో

పరిశోధనలు చేయించండి ఒక డ్రాఫ్ట్ తయారుచేయండి చర్చకోసం ప్రజలందరికీ పంపించండి చర్చల తరువాత ఆంధ్రప్రదేశ్‌యొక్క నూతన వ్యవసాయ విధానం ఇంత బ్రహ్మాండంగా ఉంది వచ్చే ఐదేళ్లలో ఉత్పత్తిని రెట్టింపు చేయబోతున్నాం అనే పద్ధతిలో సాహసోపేతమైన నిర్ణయం చేయండి దానికొరకు వనరులను సమీకరించుకోండి ప్రజల యొక్క సహకారం తీసుకోండి అలాంటి పనులు చేయకుండా కేవలం గత సంవత్సరం బడ్జెట్ తీసుకొని ఏవో కొన్ని మార్పులు చేస్తున్నారు కేంద్రం వారు ఏవో కొన్ని మార్పులు చేశారు ఇన్‌ఫ్లేషన్ రేటు 10, 11 పర్సెంట్ ఉంటే, అదే 10, 11 పర్సెంట్‌కాకుండా మనరాష్ట్రంలో 180 కోట్లు ఉంటే 214 కోట్లు చేశారు అంటే ఇన్‌ఫ్లేషన్‌ను దృష్టిలో పెట్టుకొంటే ఇంకో 3, 4 కోట్లు తక్కువే అయింది తప్ప కనీసం 300 కోట్లు అయినా చేయలేదు మొన్న ఆర్థిక శాఖామంత్రిగారికి మనవిచేశాను వ్యవసాయం వంటి ప్రధాన మైన రంగానికి కనీసం 300 కోట్లు పెట్టమన్నాం కానీ అలా చేయకుండా ఈ పద్ధతిలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఈ దేశం మనను నిర్లక్ష్యం చేస్తుంది ఎన్నుకోబడిన మేము, ఎన్నుకోబడిన మీరూ బాధ్యతల్ని విస్మరిస్తే ప్రజలు ఉత్సాహం పొందరు, నిరుత్సాహం మరింత పెరిగిపోయాక, సమస్యలకు పరిష్కారం లేకపోయాక వారు నిరాశ నిస్పృహలతో ఉంటారు తప్ప వేరే మార్గం లేదు నూతన వ్యవసాయ విధానంలో ప్రధానమైంది సీడ్, ఫెర్టిలైజర్ టెక్నాలజీని మనం ఉపయోగిస్తున్నాం ఇప్పటికి 20, 25 ఏళ్లు అయింది నిజమే సీడ్ చాలా ప్రధానమైంది, కేంద్ర బిందువు అది, అయితే ఎంత శాతం భూమికి సీడ్‌ను సప్లయిచేశారండీ? ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొంటే డెల్టా ప్రాంతంలో కేవలం వరి ధాన్యం పండించడం తప్ప మొత్తం రాష్ట్రవ్యాపితంగా ఉన్న మెట్ట ప్రాంతాలను, మాగాణి ప్రాంతాలను తీసుకొంటే ఇప్పటికి 25 శాతం భూమి అధునిక విత్తనాలు, అధునిక వంగడాలు, హైబ్రీడ్, హై ఈల్డింగ్ వెరైటీస్ అనే వాటి క్రిందికి వచ్చింది తప్పిస్తే ఇంకా 70, 75 శాతం ప్రాంతాలలో ఆనవాయితీగా వున్న వంగడాలే తప్ప శాస్త్రీయంగా అధిక-ఉత్పత్తిని ఇచ్చే వంగడాలు రాలేదు ఎరువుల వాడకం మాత్రం పిచ్చి పిచ్చిగా జరుగుతోంది ఏ పని అయితే నష్టదాయకమో అదే బాగా జరుగుతోంది ఈ కెమికల్ ఫెర్టిలైజర్స్ వాడకంమూలంగా రాష్ట్రానికి జరిగే ప్రయోజనంకంటే అప్రయోజనమే ఎక్కువ జరుగుతోంది కెమికల్ ఫెర్టిలైజర్ వాడకం వల్ల వ్యతిరేక ఫలితాలు రోజురోజుకూ ఎక్కువ కావడంవల్ల డెల్టా ప్రాంతంలో వున్న జీవకణాలు చచ్చిపోతున్నాయి, రోజురోజుకూ సముద్రంలోకి ప్రవహించిపోయి ఇసుక మాత్రం తేలుతోంది మనకు మిగిలేది వట్టి గోదావరి తప్పితే మట్టి మాత్రం ఉండదు, ఇసుక గోదావరి అయిపోతోంది కృష్ణా, గోదావరి జిల్లాలలో ఇసుక తప్ప మట్టి దొరకదు ఒక ప్రక్రియ దశాబ్దాల తరబడి సాగి పోతోంది- ఈ కెమికల్ ఫెర్టిలైజర్‌ను హద్దూ అదుపూ లేకుండా ఉపయోగిస్తే కాస్త కంకి పెరగడం, అప్పటికప్పుడే పచ్చగా అయి పడిపోవడం, ఈ విధంగా నాలుగు ఏళ్లు, ఐదేళ్లు, పదేళ్లు కాగానే ఉత్పత్తి బాగా ఉందని చంకలు కొట్టుకోవడం, బాగా సంపాదించామని అనుకోవడం తప్ప నిజమైన జీవకణాలు, ప్రాణప్రదమైన భూమి, సారవంతమైన భూమి కొట్టుకొనిపోయి ఈనాడు భారతదేశంలో అనేక వేల సంవత్సరాలుగా మనం సంపాదించుకొన్న బలవంతమైన, పవిత్రమైన, ఫలవంతమైన భూమి నిస్సారమైపోతున్నది అంతటా

సాయిల్, ఎరోజన్ అందువల్ల ఈనాడు నూతన వ్యవసాయ విధానం ఉండాలి నూతన వ్యవసాయ విధానంలో సాయిల్ కన్జర్వేటివ్, వాటర్ కన్జర్వేషన్ - ఈ రెండూ మన నినాధాలు, ఈ రెండూ రెండు చక్రాలు అయితే ఈ సాయిల్ కన్జర్వేషన్ గురించి చేస్తున్నదేమిటి? ఏమీ లేదు ఇదంతా చెపితే అవునండీ, మీరు చెప్పేది నిజమే అంటారు మెట్ట ప్రాంతాలలో వరదలు వచ్చినప్పుడు మన తండ్రులు, తాతల కాలంనుంచి చేస్తున్న భూములు అలాగే ఏటవాలుగా ఉంటే వాటిని డెవలప్ చేయడానికి, కాంటూరి బండింగ్ చేయడానికి కనీసం 5 శాతమైనా ప్రయత్నం జరగలేదు ప్రభుత్వానికి ఒక విధానం ఉంటే కదా, బాధ్యత ఉంటే కదా అది జరిగేది ఏదో కాలం జరిగేది జరిగిపోతోంది, తాతలూ, తండ్రులూ దున్నారు కొడుకులు దున్నుతున్నారు నేలంతా కొట్టుకుపోతోంది గట్లు లేవు, చెట్లు లేవు, ప్రకృతి రక్షణా లేదు, గాలికి వదలిపెట్టాం, గాలికి కూడా కొట్టుకు పోతోంది నేల, నీటికి కొట్టుకుపోతోంది నేల, ఇంకా ఏమైనా మిగిలితే అడ్డం, పొడుగూ దున్ని మంచి నేలనుకూడా మనం పైకి లేపి పాడుచేస్తున్నాం అసలు మీకు సలహా ఇచ్చేవారు ఉండకూడదా? ఎక్కడ పోయారు మీ వ్యవసాయ శాస్త్రవేత్తలు? నేను మండల మీటింగ్‌కు వెడితే అక్కడ అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎవరైనా ఉన్నారా అంటే అసలు ఆయన ఇక్కడికి రానే రారు ఆయనను మేము ఎన్నడూ చూడలేదు అంటున్నారు అందువల్ల ప్రధాన జీవిత రంగమైన వ్యవసాయంలో కనీసం 5 శాతమో, ఒక్క శాతమో టెక్నికల్ నాలెడ్జి లేకుండాపోయి కేవలం ఎరువులు వాడండి, ఎరువులు వాడండి అని చెప్పినందువల్ల ఇప్పుడేమైపోయింది? భూమిలో భూ మిని కాపాడే క్రిములు ఉంటాయి అవి భూమిని రక్షిస్తూ ఉంటాయి భూమిని సారవంతం చేస్తుంటాయి వాటిని ఎర్రలు అంటారు అలాగే అనేకరకాలైన సూక్ష్మ జీవులుంటాయి ఈ సూక్ష్మజీవులన్నీ మనం ఉపయోగించే నత్రజని, ఎరువుల వల్ల సర్వనాశనం అయిపోతున్నాయి ఎరువులు ఏ మేరకు వాడాలో చెపితే, ఆ మేరకు వాడితే అసలు సాయిల్‌టెస్టింగ్ అక్కరలేదు ఇది ఎట్లా ఉందంటే పల్లెటూళ్లలో నాటు వైద్యులు మిడిమిడి జ్ఞానంతో టి బి పేషెంట్‌కు కేన్సర్ వుందని ఇంజక్షన్ ఇస్తే, లేక కేన్సర్ పేషెంట్‌కు టి బి పేషెంట్‌కు ఇవ్వాల్సిన మందు ఇస్తే ఎట్లా వుంటుందో, అతను బ్రతుకుతాడో, ఏమైపోతాడో తెలియని పరిస్థితి అదేవిధంగా అంతా దైవాధీనం అన్నట్టుగా వుంది మన వ్యవసాయ పరిస్థితి సాయిల్ టెస్టింగ్ లేదు ఈనాడు రాష్ట్రంలో 70 శాతం భూములు జింక్ లోపం వల్ల పాడైపోతున్నాయి. దీనిని అరికట్టడానికి వేల కోట్ల రూపాయలు అక్కరలేదు కాని ఎక్కడ జింక్ లోపం ఉందో, నత్రజని లోపం ఉందో, ఎక్కడ భాస్వరం అవసరమో చెప్పవలసిన సాయిల్ టెస్టింగ్ కేంద్రాలు ఎక్కడో ఒక జిల్లాలో మారుమూల ఉంటే ఎట్లా? అసలు రైతుకు ఆ దృష్టే లేదు వారిలో ఆ చైతన్యమే లేదు రైతులో ఆ చైతన్యాన్ని ప్రభుత్వాలుగానీ, అధికారులుగానీ, ప్రజా ప్రతినిధులుగాని కల్పించడం లేదు నాతో సహా కాబట్టి పరిస్థితి ఏమవుతోంది? ఇలా కాలక్షేపం జరుగుతోంది అసలు భూముల గుణగణాలు తెలియకపోవడంవల్ల, భూసార సంరక్షణకు ఎక్కడెక్కడ ఎలాంటి ఎరువులు ఏ మోతాదులో వాడాలో చెప్పేవాడు లేకపోవడం వల్ల, ఏ విత్తనాలు వాడాలో, పంటల మార్పిడి ఎట్లా చేయాలో రైతులకు తెలియకపోవడంవల్ల వ్యవసాయం దెబ్బతింటున్నది ముఖ్యంగా ఇటీవలి కాలంలో ప్రత్తి పంట గురించి మీకు తెలియనిది కాదు రెండు మూడు సంవత్సరాలకు మించి ప్రత్తి పండించకూడదు.

మన తాతముత్తాతలు చెప్పారు రెండేళ్ళకంటే ఎక్కువ ప్రత్తిపంట వేసినట్లయితే భూమిలోని బలం అంతా ఆ పంటలాగేయడంలో భూమినిస్సారం అయిపోతుందని ఈ విధంగా భూమిమీద దెబ్బ పడుతున్నా, ఈనాడు మనవారు 3, 4, 5, 10, సంవత్సరాలు అదే పంటను ఆ భూమిలో వేయడం జరుగుతున్నది ఒకవేళ దెబ్బతింటే, మళ్ళీ ఎరువులు వేసి ఆ పంటద్వారానే లాభాలు రాబట్టాలని చూస్తున్నారు ఈ విధంగా తెల్లబంగారం అంటూ, ఈ ప్రత్తి పంటను ప్రకాశం, గుంటూరు, తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా పండించడం జరుగుతోంది దీంతో భూసారం నశించి పోతోంది. కనుక భూసార పరిరక్షణ మన ప్రథమ కర్తవ్యం. అందుకోసం సాయిల్ టెస్టింగ్ చేయ వలసి వుంటుంది అందుకోసం మీరు కోట్లాది రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం లేదు మండలానికి ఒక భూసార పరీక్షా కేంద్రాన్ని పెట్టండి ఆ విధంగా చేసి పేదల సమస్యలను పరిష్కరించండి ఈ మండల కేంద్రానికి 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది మీరు యిందుకు ఖర్చు చేయలేక పోయేటట్లయితే, దానిని ప్రైవేటు వారికి అవకాశం కల్పించండి రైతులు ఈ భూసారపరీక్ష చేసుకుని వస్తారు దానికోసం యిచ్చినట్లయితే ఉదయం యిస్తే, సాయంత్రానికో మరు రోజు తెల్లవారాకో ఫలితాలను యిస్తారు ఆ రిపోర్ట్లను తీసుకుని ఏ ఏ ఎరువులు వాడాలో తెలుసుకుని రైతులు బాగు పడతారు. ఈనాడు నూతన వ్యవసాయ విధానం వల్ల, ఎరువులను, క్రిమిసంహారక మందులను ఎక్కువగా వాడడం వల్ల వ్యవసాయ భూములు నిస్సారం అవుతున్నాయి కనుక సాయిల్ టెస్టింగ్ వల్ల వ్యవసాయ భూములు కాపాడబడి, ఏ ఏ ఎరువులు, ఏ భూమికి ఎంత మోతాదు అవసరం అన్నది తెలుస్తుంది. ఈ విషయాలను ప్రతిసారీ శాసన సభలలో దశాబ్దాలుగా చర్చిస్తున్నాము ఈ దేశ దౌర్భాగ్యం ఎలాంటిదంటే, చెలామణిలో వుండే వస్తువులను కల్తీ చేయడంద్వారా మార్కెట్లను దోపిడీ చేసే ప్రముఖులున్నారు వారన్నింటిలోనూ కల్తీలు చేస్తున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలతో కూడా కల్తీ చేస్తున్నారు అందుకు కారణం ఆయా వస్తువులను అమ్మేవారు తత్సంబంధిత శాఖల అధికారులతో కుమ్మక్కై వందల, కోట్లాది రూపాయలను లాభంగా పొందడమే ఈ ఎరువుల కల్తీవల్ల రైతాంగం తీవ్రంగా దెబ్బతింటున్నది వ్యాపారులు విత్తనాలను అమ్ముతుంటే రైతులు ఒకరితో ఒకరు పోటీపడి, 20, 30 ఎకరాలు భూమికి సరిపడా ఒక్కొక్కరూ విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు ఇలా ఒకరిని చూసి ఒకరు కొనడమూ, అవి కల్తీ విత్తనాలవడంతో మొలకెత్తక వారి పెట్టుబడి వృధాపోగా, విత్తనాలు అమ్మిన దుకాణానికి వెళితే అతడు తప్పించుకు పోవడంతో, అధికారులకు ఫిర్యాదు చేసినా, పట్టించు కునే నాథుడు లేక అలోలక్షణా అంటూ రైతులు అల్లాడిపోతున్నారు ఈ విధంగా దళారులు, అధికారులు అందరూ పేద రైతులను దోపిడీ చేస్తున్నారు ఈ విధమైన దోపిడీలనుండి రైతులను రక్షించండి ఇందుకోసం కోట్లాది రూపాయలు అవసరం లేదు ఉన్న యంత్రాంగాన్ని స్ట్రీమ్లైన్ చేయండి రైతులకు సక్రమంగా కల్తీలేని, క్రిమి సంహారకమందులను, విత్తనాలను యిప్పించడం ద్వారా నష్టము కలుగకుండా చేయండి ఈ ప్రభుత్వం రైతులకు అండగా వున్నామని నిరూపించుకోండి వారికి జరిగే నష్టాలను, కష్టాలను గూర్చి ప్రశ్నించే నాథుడే లేడని వారు బాధ పడుతున్నారు వాడి వద్దకు భూసార పరీక్షకులను పంపి, గ్రామ గ్రామాలలో భూసార పరీక్షలను జరిపించి, అందుకు వార్తు

1 00 మ.

తీసుకోవలసిన చర్యలను రైతులకు చెప్పించాల్సి వుంది అందుకోసం రైతు సంఘాలను ఏర్పాటు చేసి, సమావేశాలు ఏర్పాటుచేసి వారికి తగు సూచనలు ఇచ్చి ఉత్పత్తులను పెంచడంలో మీరు సహాయపడడంలో, చిత్తశుద్ధిని చూపాల్సివుంది మీకు వారికి మంచి చేయాలనే సంకల్పం వుందా? అసలా ప్రయత్నం చేస్తున్నారా? మీ సంకల్పాన్ని నేను శంకించడం లేదు రైతు సమస్యల పరిష్కారానికి మీరు తోడ్పడండి

మరో విషయం, మీరు ఈ రోజు కిలో రెండు రూపాయలు బియ్యం అంటున్నారు చాలా సంతోషం కానీ మన సోదరులు రూపాయిన్నరకు యివ్వడంటున్నారు ఈ కార్యక్రమం గూర్చి చెప్పారు మంచిదే అయితే ఈ సబ్సిడీ యివ్వడం చెడు కాదు అసలు సబ్సిడీ అన్నది పేదల కొరకు కదా! ఈ పేదలకు యిది చెందుతున్నదా లేదాన్నది మీరు చూడ వలసి ఉంది ఈ సబ్సిడిలన్నది వెన్నీళ్లకు, చన్నీళ్లు, చన్నీళ్లకు వేణ్ణీళ్లు లాంటిది అయితే ఇది శాశ్వత పరిష్కార మార్గం కాదు ఈ వేళ కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీలపైననే ఆధారపడి నడుస్తున్నది మీరు ఈ సబ్సిడీ యివ్వడంద్వారా మంచి వారమనుకుంటున్నారు అసలు మీరు సత్యాన్ని గ్రహించడం లేదు నీటితీరువలో కల్పించే సబ్సిడీ, విద్యుచ్ఛక్తిలో యిచ్చే సబ్సిడీ, ఇతర పురుగుల మందులలో యిచ్చే సబ్సిడీ, విత్తనాలలో యిచ్చే సబ్సిడి యివన్నీ అసలు పేదలకు చేరుతున్నాయా? నేనిందాక యివన్నీ 1/3 శాతానికి పేదలకు చేరుతున్నాయని అన్నాను కానీ శాస్త్రవేత్తల పరిశీలన ప్రకారం మొత్తంలో ఒకటి పై ఐదు శాతానికి మాత్రమే నిజంగా అవసరమైన వారికి చేరుతున్నాయి మిగిలినదంతా ప్రక్కదారి పట్టి పోటీ మార్కెటుకు పోతున్నది మీరు కిలో రెండు రూపాయలకు బియ్యం సబ్సిడి యివ్వడం కాదు అది పకడ్బందీగా అమలు జరిగేట్లు చూడడంలో అనర్హులైన వారినుండి కార్డులను తీసివేసి అర్హులకు మాత్రమే వుండేట్లు చూడాలి మనదేశంలో పేదరైతులు 30 నుండి 40 శాతం దాకా వున్నారు ఒక్కన 50 నుండి 60 శాతం దాకా రైతులు ధనవంతులు, పెద్దవారే వున్నారు పేర్లు వారివి కావచ్చు యింకొకరివి కావచ్చు భూములు మాత్రం ధనికులకే చెందినవై యున్నాయి మరి ఈ నీటితీరువ, ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులలో ఇచ్చే సబ్సిడీలు అందరికీ కాకుండా, పేద రైతులకు మాత్రమే చెందేట్లుగా మీరు చర్యలు తీసుకోవలసి ఉంది అంతేగానీ వారికి ఒక్క బియ్యం మాత్రమే సబ్సిడీగా యిచ్చి అది అందేలా చేస్తే లాభంలేదు అన్ని వర్గాలవారికీ ఈ సబ్సిడి బియ్యం దొరకాలంటే చాలా కష్టం ప్రపంచ బ్యాంకు వారి లెక్క ప్రకారం మన భారత దేశ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టేది ఒక రూపాయి అయితే, సబ్సిడీల క్రింద ఖర్చుపెట్టేది 1 25 రూపాయలు అవుతుంది. మనం కన్స్ట్రక్టివ్, ప్రొడక్టివ్, రీజనరేటివ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకుగాను, ఒక రూపాయిని మాత్రమే ఖర్చు పెట్టడం జరుగుతోందని ప్రపంచ బ్యాంకువారి లెక్కలు, ఈ అభివృద్ధి కార్యక్రమం లకన్నా సబ్సిడీలకే ఎక్కువ భాగం వెచ్చిస్తున్నామని ఆ లెక్కలు తెలుపుతున్నాయి ఈ డబ్బంతా మనం కష్టపడి సంపాదించిందేమీ కాదు ఇదీ మన సంసారం పరిస్థితి అప్పుచేసి పప్పుకూడు సామెతలో మనం వున్నాం వడ్డీ కట్టి తెస్తున్న యింత విలువైన ధనాన్ని అర్హులకు యిచ్చినట్లయితే పేదవారికి సహాయం చేస్తే బాగుంటుంది అంతేగాని అనర్హులకు యివ్వడం ద్వారా దేశం ప్రగతి ఏమీ సాధించదు ఈ విషయాన్ని నేను గట్టి గట్టిగా ఖండితంగా చెప్పగలుగుతాను మీరు ఈ డబ్బును వృధాగా కాకుండా మంచి పనులకు కేటాయించి మంచి పేరును సంపాదించుకోండి దానితో పేదవాడు సంతోషిస్తాడు

ఉత్పత్తి పెరుగుతుంది నూతన ప్రభుత్వం నూతన లక్ష్యాలు అంటూ అనడం కాదు మీ ఆకాంక్షలను నూతన విధానాల అమలుద్వారా, సమాజ శ్రేయస్సుకొరకు పాటుపడండి సమయం మించి పోకముందే, సమస్యలు మీ చేయి దాటకముందే, 3, 6 నెలలలోపల ఇటువంటి మార్పులను మీరు తీసుకురండి వ్యవసాయ విధానంలో కొత్తదానికి అంకురార్పణ చేయండి. అందుకు కేంద్ర సహాయం కోరండి ప్రపంచ బ్యాంకు వారి నుండి, వ్యాపారానికి అప్పులు యివ్వదలచుకున్న వారినుండి సహాయం అడుగుదాము. ఆంధ్రదేశంలో 5 సంవత్సరాలలో 5 వేల కోట్ల రూపాయలు వ్యవసాయాభివృద్ధికి అవసర మౌతాయి. దానికి ప్రయత్నం చేయండి. పట్టాలను మార్చండి మీటర్‌గేజ్ నుంచి బ్రాడ్‌గేజ్‌కు రండి మీ ఆలోచనా విధానాలు మార్చండి అప్పుడే ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి సాగుతుంది ఏదో గానుగెద్దులాగా తిరుగుతూ వుంటే ఎప్పటికీ ఈ వ్యవసాయ సమస్యలు పరిష్కారం కావు ఆంధ్రదేశంలో సమస్యలు పరిష్కారం కానప్పుడు భారతదేశంయొక్క సమస్యలు పరిష్కారం కానట్లే

అధ్యక్షా, మీ సమయాన్ని ఎక్కువ తీసుకోను సహకారం శాఖ కాని, మత్స్య 1·10 మ·
పరిశ్రమ కాని, అడవులు కాని, ఆ సబ్జెక్టులమీద మాట్లాడవలసిన మిత్రులు మా పార్టీలో చాలామంది ఉన్నారు. వ్యవసాయం పునరోత్పత్తిని పెంచడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి (జనగామ).- అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయం, పశు సంవర్థకశాఖ, మత్స్యపరిశ్రమ ఫారెస్టు సివిల్ సప్లైస్ పద్దుల మీద మీ అభిప్రాయం చెప్పమని బడ్జెటు ప్రవేశపెట్టారు. మొత్తం వ్యవసాయం రంగం మీద మనం చూసుకొంటే ఇప్పటివరకు రొటీన్ పద్ధతి ప్రకారం గత సంవత్సరం పద్దులు ఈ సంవత్సరం పద్దులు పెంచామా లేదా అని గుర్తించి దానిమీద కేంద్రీకరణ చేసి ఇంతవరకు వచ్చారే తప్ప వేరే రకంగా కాదు వాస్తవం కాదా? ఏ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, దేశం అభివృద్ధి కావాలన్నా, వ్యవసాయం అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందనే సంగతి పరిగణనలోకి తీసుకోలేదని అనిపిస్తుంది ప్రపంచంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్రప్రభుత్వం కాని నూతన ఆర్థిక విధానాలు ఏవైతే కేంద్రీకరణ చేశారో దానికి అనుగుణంగా వ్యవసాయాభివృద్ధి జరగలేదని చాలా స్పష్టంగా కనిపిస్తుంది వ్యవసాయక దేశమైన మనదేశంలో కాని ఆంధ్రప్రదేశ్‌లో కాని 100కి 80 శాతం వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నవారి యొక్క బాగోగుల గురించి ప్రధానంగా రైతాంగం గురించి ఆలోచన చేయలేదనేటటువంటి పరిస్థితి అంకెలద్వారా చాలా స్పష్టంగా కనిపిస్తున్నది ఇప్పుడు మన వాళ్లు ఇచ్చినటువంటి లెక్కలు చూస్తే ప్రతి సంవత్సరం ఉత్పత్తిని పెంచివేస్తున్నామని చెబుతూ దానికి సంబంధించిన నిధుల కోటా చాలా తగ్గించే పరిస్థితి గత 4 సంవత్సరాల లెక్కలు చూస్తే కనిపిస్తుంది ఉత్పత్తి విషయంలో చూసినట్లైతే చాలా స్పష్టంగా బోధపడుతుంది 1990-91లో 123 లక్షల టన్నుల ఆహారోత్పత్తి పెరిగితే, 1991-92లో 116 లక్షల టన్నులకు పడిపోయింది 1993-94లో

80 లక్షల టన్నులు ఉంటే 1994-95 ఖరీఫ్ సీజన్‌లో 72 లక్షల టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయింది ఈ విధంగా లెక్కలు చూసుకొంటే అభివృద్ధి చేయాలని బయట చెబుతూ నిధులు కేటాయింపు విషయంలో తిరోగమనంలో ఉన్నామని చాలా స్పష్టంగా మనం అర్థం చేసుకోవాలి దీనికి కారణం వర్షాలు పడక అనావృష్టి ఏర్పడిందని చెప్పారు అనావృష్టి ఏర్పడితే దానికోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్నటువంటి చర్యలు ఏమిటో తెలియదు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయరంగాన్ని మరచిపోయినారు కాబట్టే ప్రజలు ఆ పార్టీకి దూరం అయ్యే పరిస్థితి ఏర్పడింది దానిని అర్థం చేసుకొని తెలుగుదేశం ప్రభుత్వం కూడా దానికి అనుకూలమైన పద్ధతులలో నిధులు కేటాయింపు చేసే దానిలో ఏమాత్రం తేడా లేదు ఎందుకంటే వాళ్ల వ్యవసాయ పద్దుల గురించి లెక్కలు ఇచ్చారు 1993-94లో నిర్వహణ ఖర్చుల క్రింద 132 కోట్ల రూపాయలు, 1994-95లో 161 కోట్ల రూపాయిలు ఇస్తే 1995-96లో మాత్రం తెలుగుదేశం ప్రభుత్వం 129కోట్ల రూపాయలు కేటాయించింది· దీంట్లో సగం ఉద్యోగుల జీతభత్యాలకు పోతుంది పిండి కొద్దీ రొట్టె పిండి ఎంత ఉంటే రొట్టె అంత వస్తుంది· ఈ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది మన రాష్ట్రంలో పశ్చిమ బెంగాల్‌ను పోల్చుకొంటే గత 1989-93 సంవత్సరాల మధ్యకాలంలో చిన్న రైతులను ఏకీకరణ చేసి భూమి సాగులోకి తీసుకొచ్చేటటువంటి కార్యక్రమం చేపట్టడంవలన ప్రతి సంవత్సరం 6శాతం ఉత్పత్తి పెరిగింది ఆ రాష్ట్రం యొక్క ఆహారధాన్యాల ఉప్పత్తి 132 లక్షల టన్నులకు చేరింది· మన రాష్ట్రంలో ఉత్పత్తి అంచనా 140 లక్షలు టన్నులు అని నివేదికలో ప్రవేశపెట్టారు· తీరా టైము వచ్చేసరికల్లా పూర్తిగా దిగజారిపోయే కార్యక్రమంగా మీ లెక్కలు చెబుతున్నాయి దీనికి కారణం ఏమిటంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులను కూడా పద్ధతి ప్రకారం వ్యవసాయభూమిని సాగులోకి తీసుకురాకపోవడమే 70 శాతం భూమి వర్షాధారంపై ఆధారపడి ఉన్నది అని చెప్పి వర్షానికి విడిచిపెట్టారు మొత్తం భూమిని సాగులోకి తీసుకొని రావాలి· దానికి ప్రాజెక్టులను అభివృద్ధి చేసి చిన్న నీటివనరులను అభివృద్ధి చేయాలి ఆ విధంగా ప్రత్యేకమైన శ్రద్ధ చూపించే పద్ధతులు కనిపించడం లేదు· గత కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న నీటి వనరుల సంవత్సరంగా ప్రకటించి అక్కడక్కడ శంకుస్థాపనలు చేశారు ఎన్ని పూర్తి అయినాయో నాకు తెలియదు మా ప్రాంతంలో ఒకటి అయినా పూర్తి అయినట్లు కనిపించడం లేదు· దానిని కంటిన్యూ చేసి తెలుగుదేశం ప్రభుత్వం చిన్న నీటివనరులు సంవత్సరంగా పాటించుకొని నిధులు ఇస్తే ప్రోగ్రెస్ ఉంటుందని అర్థం చేసుకోవచ్చు అని మనవిచేస్తున్నాను ఎక్కడైతే మెట్టప్రాంతాలు ఉన్నాయో వాటిని గాలికి వదలివేశారు ఎక్కడైతే కాలువ వుందో కాలువ కోసం ఎక్స్‌టెన్షన్ కోసం ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు· దీంట్లో వివక్షత ఉంది నేను ఎవరి మీద చెప్పడం లేదు ప్రాజెక్టులు తీసుకొచ్చే విషయంలో అందరిని కలుపుకుపోయి రాష్ట్రఅభివృద్ధి కోసం తపన ఉన్నా అక్కడ మాత్రం అభివృద్ధి కనబడడం లేదు గత ప్రభుత్వం ప్రాజెక్టులకు డబ్బులు కేటాయిస్తూ ప్రజలను బాగు చేస్తున్నామని చెబుతూ ఒక్కప్రైనా కూడా ఛార్జి వేయలేదు శ్రీరామ్‌సాగర్ రెండవ దశ చూసుకోవచ్చు ఈ ప్రభుత్వం కేటాయిస్తూ 150 కోట్లు 175 కోట్ల రూపాయలు నిర్వహణ ఖర్చు ఇచ్చింది వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం విషయంలో మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ,

ఆలోచనా విధానం కనబడడం లేదు ప్రభుత్వంవారు ఇచ్చిన లెక్కలు చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది రైతులను ప్రోత్సహించాలి రైతులకు ఎరువులు సబ్సిడీలు ఇవ్వాలి. ఎరువుల సబ్సిడీ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా తగ్గించి వేసింది 1994-95 సంవత్సరంలో 57 కోట్ల రూపాయల ఎరువులు సబ్సిడీ క్రింద ఖర్చు పెడితే 1995-96లో ఈ ప్రభుత్వం 6.6 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది అంటే ఇవాళ సబ్సిడీలు ఇచ్చే విషయంలో ఏ విధంగా ఉన్నదో మనం ఇక్కడ అర్థం చేసుకోవచ్చు ఈ విధంగా మనం చూస్తూ ఉంటే విపరీతమైన ఎరువులు, మందుల ధరలు పెరిగి రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు రైతు ఎంత మొత్తంలో ఎరువులు వాడుతున్నాడో మనం అర్థం చేసుకోవచ్చు గత సంవత్సరం లక్ష టన్నుల ఎరువుల వాడకం తగ్గిపోయింది ఈ విధంగా తగ్గించడం వలన ఎన్నో రకాలైన ఎరువుల వాడకాలు తగ్గిపోయి రైతుకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను వ్యవసాయ అధికారుల బాధ్యత, ప్రభుత్వం యొక్క బాధ్యత చూస్తే బాగా వాడుతున్నటువంటి శింకు సల్ఫేటు, మన వాళ్ళు ఇచ్చిన లెక్కల ప్రకారం చూస్తే పెద్ద ఎత్తున కల్తీ జరగడానికి అవకాశం వున్నట్లు కనిపిస్తున్నది రాష్ట్రవ్యాప్తంగా 13వేల ఎరువుల దుకాణాలు ఉంటే ఒక్కొక్క శాంపుల్ పరిశీలనకొరకు తీసుకొన్నామని లెక్కలు చూపారు తీరా ఒడపోసి చెప్పింది ఏమిటంటే 54 కల్తీమందులు ఉన్నాయని తేల్చివేసినారు వాళ్ళకు శిక్షవేశారా 1·20
అని అంటే, ఆ పని ఇంకా విచారణలో వుందని అన్నారు గత ప్రభుత్వములో మ·
రైతాంగానికి ఏవిధమైన మేలుజరగలేదు అందువల్ల గత ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి లేదనేది తెలిసిపోయింది ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఏమిచర్యలు తీసుకోబోతున్నదో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను రైతులు అప్పులుచేసి కోట్లాది రూపాయలు పంటల కోసం మట్టిలో పోసినా, ఫలితం లేక ఆత్మహత్యలు చేసుకొంటూ ఉంటే, ప్రభుత్వాధికారులు ఏమి చేస్తున్నారు? ఇక్కడ అర్థముచేసుకోవలసిన అవసరముంది

విపరీతంగా కల్తీమందులు అమ్ముతున్నారు అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను, దీనిపై దృష్టిని కేంద్రీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సీజన్ స్టార్ట్ అయిందంటే వాటు అన్నిటికీ మించి, ఎక్కడబడితే అక్కడ నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారు ఈ మందుల విషయంలో రైతులు కోట్లాది రూపాయలు నష్ట పోతున్నారు అనేకమంది రైతులు ఈ మందులను తీసుకొనివెళ్ళి వ్యవసాయాధికారులకు అప్పజెప్పితే, దానికి కూడా గౌరవ మంత్రిగారు ఒక లెక్క చెప్పారు రాష్ట్రములో 12 1/2 వేల షాపులు వుంటే, 6800 షాపుల నుండి శాంపిల్స్ తీసినాము దానిమీద 152 రకాలైన తప్పుడు బ్రాండ్‌లతో మందులు అమ్మారని అన్నారు అయితే, ఈ 152 రకాల మందులకు తప్పుడు బ్రాండ్లు పెట్టి అమ్మిన వ్యక్తులపై ఏమి చర్యలు తీసుకున్నారని అంటే, అవి విచారణలో వున్నాయి పది మందికి శిక్ష వేసామని అన్నారు. అంటే ఇట్లా లెక్కలు తీస్తూ పోతే, రాష్ట్రము మొత్తము మీద దొంగతనము జరుగుతున్న మాట వాస్తవము నకిలీ మందులు అమ్ముతున్న మాట వాస్తవము, రైతులు దివాలా తీస్తున్న మాట వాస్తవమనేది స్పష్టంగా కనబడుతున్నది కాని దొంగతనాలను పట్టుకోవడంలో

మాత్రము విఫలమవుతున్నాము దొంగతనాన్ని సాగనీయండి అనే రీతి కనిపిస్తున్నది ఈ విధంగా మందులు విచ్చలవిడిగా అమ్మబడుతూ వుంటే, వ్యవసాయోత్పత్తి ఏవిధంగా పెరుగుతుంది? రైతు ఏ విధంగా బాగుపడతాడని అడుగుతున్నాను

ఆహారధాన్యాల ఉత్పత్తికోసము బాగా పని చేస్తున్నామని అన్నారు ఆహారధాన్యాల ఉత్పత్తికి, లేదా విత్తనాల ఉత్పత్తికి కేటాయించిన డబ్బులు చూస్తే, స్పష్టంగా కనిపిస్తుంది 1994-95లో 10కోట్ల రూపాయలు ఆహారోత్పత్తి కోసము ఖర్చు చేస్తామని చెప్పి, దాన్ని రివైజ్ చేసి 5 1/2 కోట్లకు తెచ్చారు 1995-96లో 6 1/2 కోట్లు కేటాయించారు దీన్నిబట్టి ప్రభుత్వము ఏ విధంగా శ్రద్ధ వహిస్తున్నదో తెలుస్తున్నది ఈ మధ్య కాలములో ప్రతి కేటాయింపు మీద ఒక రూపాయి అటు, ఒక రూపాయి ఇటు, పది రూపాయలు అటు, పది రూపాయలు ఇటు అనే విధానము చూస్తే, నిత్యావసర వస్తువుల ధరలు, అన్ని వస్తువుల ధరలు గత 4-5 సంవత్సరాలుగా చూస్తే, 45 శాతం రేట్లు పెరిగాయి బడ్జెటు కేటాయింపులు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవు. 1992 నాటి దానికి అనుగుణంగా వున్నాయని చెప్పవచ్చు ఇప్పటివరకు చూస్తే వ్యవసాయ రంగానికి బడ్జెటులో చాలా తగ్గించినట్లుగా వారే స్పష్టంగా అంగీకరిస్తున్నారు మాకు చిన్న చూపు వుందని ప్రభుత్వము అంగీకరిస్తున్న విధానము కనబడుతున్నది కేటాయింపులు పెరిగిన ధరలకు అనుగుణంగా వున్నాయా? అదనంగా ఏమైనా కేటాయించినట్లుందా అంటే లేదు 5 1/2 కోట్లు వాళ్లు కేటాయించి, 6 1/2 కోట్లు మేము కేటాయించామంటే ఇది అదనమైన కేటాయింపుగా లేదు విత్తనాల ఉత్పత్తి మీద చాలా తగ్గించారు 1993-94లో 7 కోట్లు కేటాయిస్తే, 1994-95లో 6 1/2 కోట్లు కేటాయిస్తే, 1995-96లో 6 1/2 కోట్లు కేటాయించారు. ఈ విధంగా క్రమ క్రమేణా తగ్గుతున్నవి. ఒక్కొక్కటి చూస్తూ పోతే టోటల్‌గా కేటాయింపులు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవు

నూనె ఉత్పత్తి అదేవిధంగా ఉంది వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయం చూస్తే, ఉద్యోగస్తుల జీతభత్యాల నిర్వహణ విషయంలో పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచారు అంతవరకు సంతోషము ఎందుకంటే, పని చేస్తారనే ఆశ వుంది కదా. మిగతా అన్ని విషయాలలో చాలా తగ్గించారు కేటాయింపులు ఈ విధంగా వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యము చేసినట్లుగా కనబడుతున్నది తెలుగుదేశం ప్రభుత్వము కూడా పేదలకు మేము పనిచేస్తాము అని హామీ ఇచ్చి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీనుండి దూరం అయిపోయింది కాబట్టి కాంగ్రెసు పార్టీ ప్రజలకు దూరమయింది మీరు కూడా అదే విధంగా చేయవద్దు అని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను

రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం విషయంలో మేము బాగా ప్రయత్నము చేస్తున్నామని అన్నారు నేను ప్రాక్టికల్‌గా వరంగల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా, అనేకమంది జిల్లా అధికారులను కోరాను మా దగ్గర రైతు సదస్సులు పెట్టండి నేను అన్ని ఏర్పాట్లు చేస్తానని అంటే, ఒక అధికారి కూడా రాలేదు మండల స్థాయిలో, అటెండర్‌ను పెట్టారు ఒక క్లార్క్‌ని పెట్టారు మేము మొత్తం మండలం అంతా తిరగాలి

మాతో సాధ్యము కాదని అంటున్నారు రైతులకు అధునాతన పద్ధతులలో సరియైన శిక్షణా కార్యక్రమాలు ఇవ్వలేనప్పుడు వ్యవసాయోత్పత్తి ఏవిధంగా పెరుగుతుందని అడుగుతున్నాను? అభివృద్ధి కావాలి, వ్రాతల్లో చెబితే సరిపోదు ప్రాక్టికల్‌గా చేసి చూపించాలి. అనేక రకాలుగా రైతులు ఇబ్బందులు పడుతూ ఉంటే, సనాతన పద్ధతుల్లో సాగు తెలియక వుంటే, మెట్ట ప్రాంతాలలో ఏ పంటలు వేసినా అభివృద్ధి చెందలేని పరిస్థితి వుంటే, ఈ ప్రభుత్వము ఇలాంటి విషయాలలో శ్రద్ధ చూపకుండా, రొటీన్ కార్యక్రమాల్లో నిమగ్నమైందేతప్ప, కొత్తదనం ఏమీ చూపలేదు ప్రభుత్వము ఎక్కడయితే డబ్బులు ఖర్చు చేస్తుందో, అక్కడ దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరము ఎంతయినా వుంది ఏదైనా, అక్కడ కూర్చొని మనిషికి రు 10లు ఇచ్చి శిక్షణా కార్యక్రమాల లెక్కలు వ్రాసుకొని వచ్చి, మీకు అప్పజెప్పుతారో ఏమో తెలియదు కానీ ఏ ప్రాంతములోనైనా రైతులకు శిక్షణ ఇచ్చారని రిపోర్టు వచ్చినప్పుడు అది ఎంతవరకు నిజమో చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఉంది

తోటల పెంపకానికి డబ్బులు కేటాయించామని అన్నారు పండ్లతోటల అభివృద్ధి కోసము బాగా పనిచేస్తున్నామని అన్నారు ఎక్కడయితే పండ్ల తోటలను పెంచె పరిస్థితి ఉందో, అక్కడ పండ్లను నిల్వచేసుకొనుటకు కోల్డు స్టోరేజి ఏర్పాటు చేయడం ఎంతయినా అవసరము కారణము ఏమిటంటే, పండ్లు కోసిన మరుసటి రోజుకే కలర్ వచ్చి చెడిపోయే పరిస్థితి ఉంది కాజీపేటలో కోల్డు స్టోరేజి పెట్టమని చెప్పాము కానీ పట్టించుకోలేదు కోల్డు స్టోరేజి లేనందువల్ల ఏ టైంలో తెంపిన పండ్లను అప్పుడే అమ్మవలసిన పరిస్థితి వస్తున్నందున, మధ్యదళారీలచేతికి అందించవలసిన పరిస్థితి వచ్చింది మధ్యదళారీలు లాభపడుతున్నారు ఏ రైతునైతే ప్రోత్సహిస్తున్నామో, వారికి ఒక శాతం కూడా ఉపయోగము జరగలేదు బడ్జెటులో కోల్డు స్టోరేజి గురించి ఏమీ చెప్పలేదు దీన్ని గురించి ప్రభుత్వము పట్టించుకోవలసిన అవసరమెంతయినా ఉంది

హార్టీకల్చర్ గురించి కొన్నిచోట్ల కేటాయింపులు తగ్గించారు వ్యవసాయరంగంలో మొత్తముమీద ప్రత్యేకంగా చూస్తే కాంగ్రెసు పార్టీ చేపట్టిన దానికి, మీ కేటాయింపులకు తేడా ఏమీ కనిపించలేదు రైతాంగాన్ని ఏ విధంగా దోపిడీ చేస్తున్నారో, నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం అవుతుంది ఈ విధమైన పద్దుల కేటాయింపులలోనేకాకుండా, రైతును మరొకవిధంగా దగా చేస్తున్నారు రైతు సంక్షేమం కోసము పంటల భీమా పథకాన్ని 1985లో ప్రవేశపెట్టామని అన్నారు ఈ పథకము క్రింద మొత్తం మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొన్నారు ప్రతి రైతుకు అప్పు ఇచ్చేచోట పర్సంటేజి ప్రకారం కొన్ని డబ్బులు కట్‌చేశారు ఈ భీమా పథకము క్రింద 1993-94లో 6·74 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లుగా, తిరిగి 4 82 కోట్లు సహాయము చేసినట్లుగా చెప్పారు అయితే, ఎక్కడ ఏ సహాయము ఏ విధంగా చేశారో లోతుగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. తిరిగి 1994-95లో 7 కోట్లు వసూలు చేశామని అన్నారు ఒక నయాపైసా రైతులకు ఇవ్వలేదు అంటే రైతులకు పంటల భీమా పథకాన్ని పెట్టి, వారికి సహాయము అందిస్తున్నామనే పేరుతో డబ్బులు కాజేశారుతప్ప, రైతుకు ఇచ్చినట్లు ఎక్కడుంది?

తొమ్మిది జిల్లాలలో పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. రైతులకు ఏ మాత్రం సహాయం అందజేయలేదు ఉదాహరణ – దీనికి సంబంధించి ప్రత్యేకంగా 4 కోట్లు ఇచ్చిన విషయం గురించి చెప్పాలి కరువుకాటకాలకు సంబంధించిన విషయం మీద ఈ ప్రభుత్వం మొత్తం మీద, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలు రాష్ట్రవ్యాప్తంగా వారు చెప్పిన కరువు జిల్లాలుగా నెంబర్ వన్ లిస్టులోకి వస్తాయి కానీ, ఆ జిల్లాల్లో కరువు వున్న విషయం గురించి చెప్పకుండా వుండడంతో, ప్రజలు ఆందోళన చేసిన తరువాత, 50 లక్షలు మహబూబ్‌నగర్‌కు 30 లక్షలు, నల్గొండకు కేటాయించినట్లు ప్రకటించారు కానీ ఒక నయాపైసా ఖర్చు పెట్టలేదు ఇక్కడ ఒక వివక్షత జరిగింది గత హౌస్‌లో ముఖ్యమంత్రిగా వున్న విజయభాస్కరరెడ్డిగారు కర్నూలు నుండి గెలిచారు కాబట్టి మిగతా జిల్లాలకు ఇవ్వలేదనే ఉద్దేశముతో చెప్పేది కాదు అక్కడ 2 1/2 కోట్లు కేటాయించి, 1 50 కోట్లు
1.30 మ. ఖర్చుచేసినట్లుగా లెక్కలు చూశారు అంటే తీవ్రమైన పద్ధతిలో 9 జిల్లాలలో కరువు వచ్చింది ఒక ప్రక్క లెక్కలు చెపుతూనే దాదాపు కోటిన్నర రూపాయలు ముఖ్యమంత్రిగారి జిల్లాకు ఖర్చుపెట్టడం జరిగింది ఇలాంటి పద్ధతులె వివక్షతకు, ఆందోళనాతత్వాలకు దారితీస్తాయి ఈ పద్ధతిలో ప్రోత్సహించడం తప్పకాక మరొకటి కాదు ఈ పద్ధతులు చూస్తే బయటకు ఒక రకంగానూ, లోపల మరొక రకంగానూ ఉన్నాయి ఈ రకంగా ఈ బడ్జెటుని చూసినట్లయితే చిన్న, సన్నకారు రైతాంగం గురించి పెద్దగా పట్టించుకోలేదని మనవిచేస్తున్నాను వ్యవసాయ విద్యాలయాల గురించి చెప్పారు అవిచాలా అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి కానీ ఆ విశ్వవిద్యాలయాలు కనిపెట్టినటువంటి విషయాలను రేడియోద్వారా, టీ వి ద్వారా ప్రసారం చేసి రైతాంగానికి తెలియజేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను ఈ బడ్జెటులో ఈ విషయాల గురించి చెప్పలేదు మెరిట్‌ని పరిగణనలోకి తీసుకొని విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఇతర విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకుల మాదిరిగానే తీసుకొని, ప్రమోషన్స్ కల్పించాలి ఈ విషయంపై గతంలో ఒక హౌస్‌కమిటీ వేయడం జరిగింది ఆ హౌస్ కమిటీ రిపోర్ట్ ఏమైనదో తెలియదు ఏమైనా మెరిట్ పద్ధతిన ప్రమోషన్స్ కల్పించాలి పశు సంవర్థక శాఖకు కేంద్రీకరించవలసిన సదుపాయల విషయాన్ని ప్రభుత్వం మర్చిపోయింది పశువులకు ఇచ్చే వ్యాక్సిన్ కోటాను గత ప్రభుత్వం తగ్గించింది పశువులకు రోగాలు వచ్చినా సూది ఇచ్చే పరిస్థితి లేదు మీరు కూడా ఇదే పద్ధతిలో కొనసాగిస్తున్నారు పశువుల అభివృద్ధికి కేటాయించిన బడ్జెటు సరిపోవడం లేదు పశువైద్యశాలల్లో డాక్టర్ల కొరత ఉంది కొన్నిచోట్ల కాంపౌండర్లు చూసే పరిస్థితి ఉందని కూడా మనవిచేస్తున్నాను అక్కడక్కడ ఉన్న డాక్టర్లకు మండల అభివృద్ధి అధికారులుగా బాధ్యతలు అప్పజెపుతున్నారు వారు ఆ పనులే చూస్తున్నారు పశువులకు రోగాలు వచ్చి చనిపోతున్నాయి మా వరంగల్ జిల్లాలో నా జనగామ నియోజకవర్గంలో దాదాపు 80 వరకు పశువులు చనిపోయినాయి వందలాది గొర్రెలు చనిపోయినాయి డాక్టర్లు కానీ, కాంపౌండర్లు కానీ పట్టించుకొనే స్థితిలో లేరు ఈ విషయమై కలెక్టర్‌గారికి, ఇతర అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోతోంది వైరస్ రోగానికి మందు కనుగొలేని పరిస్థితి ఉందంటే ఎంత వెనుకబడి ఉన్నామో అర్థమౌతోంది పశువుల అభివృద్ధి గురించి పెద్ద ఎత్తున పట్టించుకోవడం లేదు పశువైద్యశాలలు చాలా తక్కువగా ఉన్నాయి సిబ్బంది కొరత ఉంది

గొర్రెల పెంపకం గురించి చెప్పాలి గొర్రెల కాపర్ల సొసైటీలు పెట్టుకొంటే విదేశాల నుంచి దాదాపు 200 కోట్ల రూపాయలు వస్తాయని చెప్పి గ్రామస్థాయిలో ఈ సొసైటీలను ఏర్పాటు చేసుకోమన్నారు ఒక్క వరంగల్ జిల్లాలోనే దాదాపు 385 సొసైటీలు ఏర్పడ్డాయి లక్షలాది రూపాయలు వాటాధనం జమ చేసి పెట్టించి రెండు సంవత్సరాలు అయ్యింది ఇప్పటికి అసలు ఆ సొసైటీలు ఉన్నాయా? రాష్ట్ర కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పడు తుంది ఈ విషయంలో ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదు రైతుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి పెట్టుకొన్నారు ఆ డబ్బుని ఏమి చేస్తారు దీనికి సంబంధించి ఒక కార్పొరేషన్ ఉందా? గొర్రెల కాపర్లను ఆదుకొంటారా? చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను

కోళ్ల పరిశ్రమ దివాళా తీసే పరిస్థితి వస్తోంది ఈ పరిశ్రమ గురించి ప్రభుత్వం బడ్జెటు కేటాయించలేదు పశువులకు సంబంధించి, కోళ్లకు సంబంధించి గొర్రెలకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి కుటీర పరిశ్రమగా అభివృద్ధి చేస్తే చిన్న రైతులు అభివృద్ధి చెందుతారు

మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం చాలా ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను ఇదివరకు మన రాష్ట్రం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చేపలను ఎగుమతి చేసేది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాగా కృషిచేసి సంవత్సరానికి 5 లక్షల టన్నుల చేపలను తయారుచేసే పద్ధతిలో వారి ప్రభుత్వం ప్రోత్సహించడం వల్ల మన రాష్ట్రం నుండి ఎగుమతి చేయడం తగ్గింది వేరే రాష్ట్రాలకు, దేశాలకు, చేపలను పంపే ఏర్పాట్ల విషయాలు, సరైన పద్ధతులు, అవకాశాలు, ప్రోత్సాహాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపైన ఉంది లేకపోతే మత్స్యకార్మికులు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని తెలియ జేస్తున్నాను

రొయ్యలకు సంబంధించి అనేక తీవ్రమైన వ్యాధులు వస్తున్నాయి. ఇవి ఇతర దేశాల నుంచి సీడ్స్ దిగుమతి చేసుకోవడంవల్లనే ఈ వైరస్ వ్యాధి సోకి రొయ్యలు దెబ్బ తింటున్నాయని తెలియజేస్తున్నాను మన విశ్వవిద్యాలయాలలో ఈ వ్యాధులు ఎందుకు వస్తున్నాయో రీసెర్చ్ చేసి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది లేకపోతే యింకా నష్టం జరిగే పరిస్థితులు ఉన్నాయి. ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్న సీడ్స్‌లో 60 రకాల బ్రాండ్ కెమికల్స్ ఉన్నాయని తెలుస్తోంది దాని వల్లనే వాతావరణ కాలుష్యం, జల కాలుష్యం ఏర్పడుతోందని అంటున్నారు కాబట్టి ఈ విషయాలలో తప్పక ఆలోచించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సహకార రంగం అన్నది అత్యంత ప్రధానమైనది కానీ నేడు నేను పర్సనల్‌గా అనుకొంటున్నాను దీనిని 'స్వాహాకార' రంగంగా మారిపోయే పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయని అనుకొంటున్నాను సహకార రంగం అంటే ఒక రకమైన భయం రైతులకు ఏర్పడింది. వరంగల్ జిల్లాలో 6 కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది మంత్రిగారు ఇప్పుడు సమాధానం చెప్పాలి రైతుల సొమ్ము కోట్లాది

రూపాయలు వసూలు చేస్తే వారిపై ఏమి చర్యలు తీసుకోబోతున్నారు ఒకసారి దోపిడీ చేసిన వ్యక్తికి మెంబర్‌షిప్ లేకుండా చేయవలసిన పనిచేయరు ప్రాసెస్ జరుగుతోందని చెపుతూ ఉంటారు గతంలో 10 వేల రూపాయలు ఫ్రాడ్ జరిగితే, అవి ఎన్ని రకాలుగా జరుగుతున్నాయి ఎలా జరుగుతున్నాయని తెలుసుకోవడానికి శ్రీ ఆనందరావు కమిటీని వేశారు ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వం దగ్గర ఉందా? ఏమైనా చేశారా? చెప్పాలి ఈ విధంగా పట్టించుకోకపోతే సహకారం రంగం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది సహకార రంగంపై ప్రభుత్వానికి పట్టు ఉంది కానీ, రైతులకు లేదు రైతు నామినల్ అయిపోయాడు పెత్తనం అంతా రిజిస్ట్రార్ల చేతుల్లో ఉంది అది అలా వారి చేతుల్లో ఉండడం వల్ల దివాళా తీసింది రైతు కానీ ఇంకొకరు కాదు కొంతమంది ధనిక, భూస్వాములు సహకార రంగంలో పట్టుకోసం బోగస్ సభ్యులను చేర్చి ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అనర్హులైన వారిని చేర్చుకొంటున్నారు వారికి కావలసినది ఓట్లు ఆ విధంగా పట్టు సంపాదించుకొని, ఈ రోజు సొసైటీల గురించి అసలు పట్టించుకోవడం లేదు తమ జేబు సంస్థలుగా మారుస్తున్నారు

1·40 మ దీనిని మొత్తం ప్రక్షాళనచేసి మార్పులు తీసుకురావడానికి ఇంతకుముందు కేంద్రంలో శ్రీ బ్రహ్మప్రకాష్ నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పడింది వారు ఒక మోడల్ యాక్టు తయారుచేశారు కేరళలో ఇంకా ఇతర చోట్ల ఉన్న సహకార సంఘాలను అధ్యయనం చేసి ప్రజాస్వామ్యం పద్ధతిలో పూర్తిగా ఆ కమిటీలో ఉన్న రైతులకే పూర్తిగా సర్వాధికారం ఉండాలని ప్రభుత్వం సహకారం మాత్రమే ఉండాలని అప్పుడే సహకార సంఘాలు సరిగా పనిచేస్తాయని అన్నారు కాని మనరాష్ట్రంలో రాజకీయ జోక్యం పెరిగి కాంగ్రెసు ప్రభుత్వంవారు దొడ్డిదారిని ఇద్దరిని నామినేట్ చేశారు ఈ ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ చేసింది సంతోషం సొసైటీలో రిజిస్ట్రార్ జోక్యం తగ్గించాలని కోరుతున్నాను

సొసైటీల విషయానికి వచ్చినప్పుడు మార్కెటింగ్ సొసైటీ, మార్క్‌ఫెడ్ సొసైటీలుఇంకా ఎన్నో సొసైటీలున్నాయి మార్కెటింగ్ సంస్థలో ఏర్పడిన సంఘాలు రైతులకు ఉపయోగం లేని కమిటీలుగా ఉన్నాయి మార్కెటింగ్ సొసైటీలలో రైతులు మార్కెటింగ్‌కు తెచ్చుకోలేక దొడ్డిదారిన గ్రామాలలో అమ్ముకుంటున్నారు రైతులు పూర్తిగా దోపిడీకి గురవుతున్నారు కమీషన్ ప్రభుత్వం రు 175 లుగా నిర్ణయిస్తే వీరు రు 4,000లు వరకు తీసుకుంటున్నారు ఫైనాన్స్ చిట్‌ఫండ్ కమీషన్ అనే పేరుతో ఆ రోజు ఇస్తే రు 5 లు వరకు కట్ చేస్తున్నారు అంతా ఒక రింగ్‌లాగా ఏర్పడి రైతులను ఇబ్బంది పెడుతున్నారు తూకంలో దగా చేస్తున్నారు యజమానులు దోపిడీ మరియు రకరకాలుగా రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు గత ప్రభుత్వానికి ఈ విషయంలో ఎన్నో ఫిర్యాదులు చేశాము కాని వారేమీ పట్టించుకోలేదు ఈ ప్రభుత్వం కొత్తగా ఆలోచన చేసి రైతులకు నమ్మకం ఏర్పరచాలి మార్కెటింగ్ విషయంలో ప్రభుత్వం మార్పులు తేవాలి

సహకార రంగాలకు సంబంధించి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 1983లో ఇచ్చిన జి ఓ నెం 7 ప్రకారం 5 50 శాతం ఇచ్చింది కాంగ్రెసువారు దానిని కొంతకాలం ఉంచి

తరువాత తీసివేసింది తరువాత రైతుకు నయాపైసా ఇవ్వలేదు ఈ ప్రభుత్వం పాత పద్ధతిని కొనసాగిస్తుందో లేదో తెలియని పరిస్థితి దానికి సంబంధించిన చర్యలు ఎక్కడా ప్రస్తావించలేదు సహకార సంఘాల విషయంలో మార్పులు తీసుకురావాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను రైతులకు అప్పులు ఇచ్చే దగ్గర కూడా దగా చేస్తున్నారు ఉదా ఒక సొసైటీలో రు 10 లక్షలు ఉంటే అవి 10 మంది చేతులలో 8 లక్షల రూపాయలు ఉంటున్నాయి రు 2 లక్షలు ఉంటే అవి 100 మంది చేతులలో ఉంటున్నది పెత్తందార్లు తమ చేతులలో పెట్టుకుని చేస్తున్నారు. ఉన్న వారి చేతులలోనే డబ్బు ఉంటోంది వారి బకాయిలే ఎక్కువగా ఉంటున్నాయి ఆ విధంగా కోటానుకోట్లు ఉంటున్నాయి రు.100 కోట్లకు పైగా బకాయిలున్నాయని ప్రభుత్వ లెక్కలలో చూపించారు అవి పేద వారి చేతులలో లేవు పెత్తందార్ల చేతుల్లో ఉంది సహకార రంగాలు బాగుపడాలంటే పూర్తిగా ప్రక్షాళన చేయాలి రైతులకు తిరిగి అప్పు ఇచ్చే విషయం ప్రభుత్వం చెప్పలేదు చెప్పాలి

సివిల్ సప్లయిస్ విషయం తెలుగుదేశం ప్రభుత్వం పకడ్బందీగా పేదవారికి కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తున్నారు సంతోషం ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అయితే బియ్యం ఇస్తే సరిపోదు. నిత్యం ప్రజలు కొనుక్కుంటున్న నిత్యావసర వస్తువులు కూడా ప్రజలకు అందించాలి ప్రభుత్వం దానిని ఆలోచించి చేయాలి మీకు కొంచెం జీతం పెంచితే దానికి పదింతలు బజారులో ధరలు పెరుగుతున్నాయి రెండు రూపాయల కిలో బియ్యంతో బాటు నిత్యావసర వస్తువులు కూడా పేదలకు అందించే పద్ధతిలో ఉండాలి పేదవారికి ఈ బియ్యం ఇచ్చేదానిలో కూడా అధికారులు మరియు ట్రేడర్స్ దగా చేస్తున్నారు తవుడు నూకలు, ముక్కిపోయిన బియ్యం అమ్ముతున్నారు ఎలా ఇచ్చిన జనాభా తీసుకుంటారని వారి ఉద్దేశ్యం ఒక ప్రణాళిక లేకుండా పోయింది అవకతవకలు జరుగుతున్నాయి వాటిని సరిచేయాలి గ్రామస్థాయిలో ప్రజలకు అందించే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చి ఉండాలి. గ్రేడింగ్ సరిగా జరగడం లేదు నేను నా నియోజకవర్గంలో వీటి విషయమై ఘర్షణ కూడా పడడం జరిగింది ఎన్నో కంప్లయింట్స్ ఉన్నాయి మీరు అక్కడకు రండి ప్రత్యక్షంగా చూడవచ్చు చూపిస్తాను రొటీన్‌గా చేస్తున్నారు తప్ప అంకితభావంతో చేయడం లేదు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జి లేదంటున్నారు. పకడ్బందీగా పేద వారికి అందడం లేదు. నా నియోజకవర్గంలో ఆర్ డి ఓ కి కంప్లయింట్ చేశారు 25 కిలోలు ప్రభుత్వం ఇస్తుంటే వారు 18 కిలోలు మాత్రమే ఇస్తున్నారు డీలర్స్ కంప్లయింట్ యిచ్చినా కూడా యాక్షన్ తీసుకోవడం లేదు లేని వాళ్ళకు కూడా బియ్యం అడ్జెస్టు చేస్తున్నామంటున్నారు. దీనిమీద అధికారులు, గ్రామాలలో ఎన్నికయిన ప్రతినిధులు చర్యలు తీసుకుని పేదప్రజలకు అందేలా చూడడంలేదు.

అర్హులైన వారికి రెండు రూపాయల బియ్యం ఇస్తున్నట్లే కార్డులు కూడా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. 1983లో రు 6 వేలుగా ఆదాయం నిర్ణయించడం జరిగింది నాటికినేటికి ధరలు పెరిగాయి. రు 6 వేలు తెచ్చుకుంటున్న వారి పరిధి రు 12 వేలుగా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా పార్టీపరంగా కోరుతున్నాను మీరు

కార్డులు తీసివేసే పద్ధతిలో చెప్పినప్పుడు రు 6 వేలు పరిగణనలోకి తీసుకోమన్నారు ఆ ప్రకారంగా గైడ్‌లైన్సు ఉంటే మీరు పెట్టిన పథకం నెరవేరదు· ఆ మధ్య రు 9 వేలు ఆదాయంగా ఉన్నవారి గురించి ఆలోచన చేస్తామని మంత్రిగారు ఇచ్చిన ప్రకటనలు పేపర్లలో చూశాము పత్రికలలో రు 9 వేలు అంటున్నారు అక్కడేమో రు 6 వేలంటున్నారు అలా కాకుండా ఈనాడు పెరిగిన ధరలకు అనుగుణంగా 12 వేల రూపాయలకు ఆదాయ పరిమితిని పెంచాలనిన కోరుతున్నాము వాస్తవంగా బోగస్ కార్డులను తీసివేయడంలో మా పార్టీపరంగా కూడా సహకరిస్తాము ప్రభుత్వ విధానంలో చాలా మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది ఎందుకంటే ఇంకా 5 సంవత్సరాలకాలం పాటు ప్రభుత్వాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉంది గత ప్రభుత్వం చాలా తప్పుడు పద్ధతులు అవలంబించింది ఏవయితే పద్దులు కేటాయించిందో ఒక శాఖకు కేటాయించిన పద్దులు దానికి ఖర్చు చేయకుండా మరో శాఖకు మళ్లించింది కనుక ఏ పద్దుల కొరకైతే డబ్బు కేటాయిస్తారో దానికే ఖర్చు చేయాలని ఇంకో దానికి మళ్లించవద్దని కోరుతున్నాను మా సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House was adjourned at 1.47 p.m. to meet again at 8.30 a.m. on 11th April, 1995).

పేజి నెం

7· రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: జహీరాబాద్‌లోని నిజాం చక్కెర కర్మాగారంలో రు· 13 కోట్ల దురుపయోగమైన విషయాన్ని గూర్చి· 224

8· 1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన· 231

| | |
|---|---|
| అభ్యర్థన నెం· XLVIII | పౌరసరఫరాల పరిపాలన |
| అభ్యర్థన నెం· XXXV | సహకారం |
| అభ్యర్థన నెం· XXXI | వ్యవసాయం |
| అభ్యర్థన నెం· XXXII | పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం· XXXIII | మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం· XXXIV | అడవులు· |


(చర్చ కొనసాగుతున్నది)